4.165

ప్రబుద్ధాంధ్ర

సచిత్రమాసపత్రిక



గద్వాల పెదసోమభూపాలుడు

ఈ మహారాజా చరిత్ర

ఏప్రిల్ సంచికలో సమగ్రంగా వుంది

ఈ సంచిక రెండు అణాలు ౬ ౮ సంపాదకుడు

సంవత్సర చందా రూపాయి ఆగష్టు ౧౯౩౫ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

రాజమండ్రి

వసంతకుసుమాకరము

మధుమేహము, అతిమూత్రము, రాచపుండ్లు, శుక్రక్షయము, శుక్రనష్టము, బలహీనత, చిరకాలపు తెల్లకుసుమ, సుఖవ్యాధులు శిథిలించుటచే కలుగు సకలమూత్రసారవ్యాధులకు ప్రసిద్ధకెక్కిన రాజౌషధము. తులము రు 20—0—0.

సిద్ధమకరధ్వజము

ఇందు బంగారు కలదు. పూచీ యివ్వబడును.

జగత్ప్రసిద్ధమగు బలవర్ధకౌషధము. రక్తక్షీణము, వీర్యదోషము, నపుంసకత్వము, క్షయ, శ్వాసకాసలు, నరముల బలహీనత, కుసుమ రోగములు, మొదలగువానికి దివ్యౌషధము.

తులము 24—0—0. 60 మాత్రలు రు 10—0—0

ఏకోత్తరవృద్ధి మహాలక్ష్మీ విలాసరసము

చ్యవనప్రాశము

క్షయరోగులకు అమృతోపమానములగు దివ్యౌషధములు

చిరకాలము క్షయవ్యాధిచే పీడింపబడుచు శల్యావశిష్టముగ నుండువారలకు నూతనయౌవనమును ఆరోగ్యమును కలిగించును. క్షయ శ్వాసకాసలు ఉబ్బసము కఫముతో కలసి రక్తముపడుట, రక్తహీనత, శరీరకృశత్వము, హృదయదౌర్బల్యము దీర్ఘకాలము నుండి బాధించు మొండిదగ్గులు మొదలగునవి జయించును. బలము, కాంతి శుక్రమును వృద్ధిచేయును.

రెండుఔషధములు కలిపిసేవించవలెను.

నెలకు రు 13—12—0.

స్వర్ణక్షేత్రవ్యాదరసము

చిరకాలాజీర్ణములకు మంచిది. కడుపుబ్బరము, శూల, గుల్మము, యకృత్ ప్లీహ వృద్ధులు మొదలగునవి జయించును. బలవర్ధకము తులం రు 4—0—0.

చిరునామా:— వేంకటేశ్వర ఆయుర్వేదనిలయము

హెడ్డాఫీసు:—చింతలూరు, ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా

బ్రాంచీలు:—1. కాకినాడ, 2. రాజమండ్రి, 3. పెద్దాపురం, 4. అనకాపల్లి, 5. విశాఖపట్టణం, 6. ఏలూరు, 7. అమలాపురం, 8. తుని, 9. రామచంద్రపురం.

☞ ఏలూరు బ్రాంచిలో చికిత్సకులు

వైద్యవిద్వాన్ కూచిభొట్ల వెంకటేశ్వర్లుగారు.

లక్ష్మీ కవచము

సకలయుకోరిక లొసంగు టలో అమోఘము!



వలసిన కార్యసాఫల్య మొనగూర్చుటలో అద్భుతము!!

పరీక్షయందు తీర్ణులు కాదలంచిన విద్యార్థులకు ప్రత్యక్ష సరస్వతి. ఉద్యోగము లేక వల్లాడువారికిం బనికల్పించుటయందును. కోర్టువ్యాజ్యములలో దబ్బల్గాని బాధపడువారిని గెల్పొందించుటయందును, దారిద్ర్యసాగరమునబ్రుంగి దరిగానక దుఃఖించు వారిని లక్ష్మీప్రసన్నులంగా జేయుటయందును, గొప్పకల్పవృక్షము. సంతానములేక చింతించు దంపతులకు సంతానమొసంగి సంతోషవార్ధి నోలలాడించు చింతామణి. వేయేల? ఏ కోరికతో నీకవచమును ధరింతురో ఆకోరిక సమకూర్చుటకు నిలవేల్పు. ఈకవచము దైవోపాసకులచే బీజాక్షర సంయుక్తమై లక్ష్మీప్రతిమ నలరారునట్లుగా గల్పింపబడినది. దీనిని ధరించి, వలసిన సాఫల్యములు పొందినవార లొసగిన యోగ్యతా పత్రములను దీనిని ధరించవలసి వచ్చినప్పుడు మీరు చేయవలసిన పూజావిధానము లక్ష్మీ స్తోత్రము గల పత్రము మీ అడ్రసు కవచముతో బంపబడును.

నోటు:—లక్ష్మీ ప్రతిమతోగూడి బీజాక్షర సంయుక్తమైన యీ కవచము పంచలోహ నిర్మితమై మైలగాలిసోకిన బలము చెడకుండా యుండునటుల తావీజాగామట్టి ధరించుటకు వీలుగానుండుటకు కొండీలతోను చక్కని పట్టుత్రాడుతోను సమర్పబడియున్నది. వెల రు ౧—౪—౦ మాత్రమే. డిటో వెండిది రు ౧—౧౨—౦

లక్ష్మీ కవచ నిలయం, రాజమండ్రి.

గర్భచింతామృతము

ఆవునేతితోగాని చన్నీటితోగాని ఉదయము సాయంత్రము భోజనముచేసిన వెంటనే తు ½ లము చొ॥న వంధ్యలగు స్త్రీలు సేవించిన సంతానము కలిగి జీవించును. సంతానము మృతిపొందు స్త్రీలు సేవించిన దీర్ఘాయుష్మంతుడగు సంతానము గలుగును. గర్భిణీస్త్రీలుగాని గర్భము ధరించని స్త్రీలుగాని సేవించిన సమస్త మేహములు, జ్వరములు, పాండురోగములు, ఉన్మాదము, గుండెదడ, నరముల నిస్సత్తువ, మొదలైన సమస్తరోగములు తగ్గి మిక్కిలి బలము కలిగి ఆయుర్వృద్ధి నిచ్చు.

వెల పౌను రు. 8—0—0.

వైద్యశాస్త్రి, డా॥ చిట్టి సూర్యనారాయణమూర్తిగారు, భీమవరం, ప. గోదావరిజిల్లా


ఆధునికాంధ్రవాఙ్మయం—తరవాయి

నాళం కృష్ణారావుగారివి	రు.	అ.
...చినుకులు	౦	౮
...లతిరగలు	౦	౮
...గీతము	౦	౨
...డిశెడి	౦	౨
...ద్దు	౦	౪
పూజాపుష్పమాలవారివి		
...కిరవు	౦	౮
...ష్పబిందువు	౦	౮
...రావుసాహేబు గిడుగు రామమూర్తి పంతులుగారివి		
...వ్యాససంగ్రహం	౩	౮
...వ్యచింతామణి	౧	౮
...లిక విశరణ్యము	౧	౮
...వ్యాసావళి	౧	౦
...ంధ్రక విభిషక్కుల భాషాభేషజము	౧	౦
వ్యాసకుటీరంవారివి		
...న్మభూమి నాటిక	౦	౪
...మాజంలి—పంచమదంపతుల చరిత్ర	౦	౫
...భోదయము	౦	౩
శ్రీ వివేకానంద సందేశము	౦	౨
...కాకరము	౦	౧౪
...రిక	౦	౧౦
...త్మజ్యోతి	౦	౮
...ంధ్య	౦	౬
...న్నవ లక్ష్మీనారాయణగారివి		
...యకురాలు	౧	౦
...గీతనాపసాని	౦	౧
...	౦	౧
...తరంగాలు	౦	౧
...జన నాటకము	౦	౧
...విఝ్ఝల వేంకటేశ్వరకవిగారివి		
...ంగము	౦	౧౨
గోల్కొండ పత్రికవారివి		
...ండకవుల సంచిక	౨	౦
...విషాదము	౦	౧౨
...నిర్ణయచంద్రిక	౧	౪
...దరణము	౦	౬
...లు రాజవంశావళి	౦	౨
...ఫ్	౦	౧౬
...రేమండ రామారావుగారివి		
...య విద్యాచరిత్రము	౦	౧౨
శ్రీ ...వ్యాచార్యులవారి చరిత్ర	౧	౦

భావరాజు వేంకటకృష్ణారావుగారివి		
విదేశయాత్రికులు—ప్రాచీనాంధ్రదేశము	౧	౪
కవితాసమితివారివి		
వైశాఖ—వారి కసంచిక	౧	౦
ఉత్కలపతనము నాటకం	౦	౧౨
ప్రభవ—ఖండకావ్యాలు	౦	౮
మాతృపూజ పద్యఖండాలు	౦	౪
స్థానాపతి రుక్మిణమ్మగారివి		
పూలమాల—ఖండకావ్యాలు	౦	౪
ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రిగారివి		
వ్యాసావళి	౦	౪
తెనుగు వీణ, పాటలు—పద్యాలు	౦	౨
కూచి నరసింహంగారివి		
ఆత్మసంయమము—అమితవిషయాసక్తి	౦	౬
అనుబంధము	౦	౩
నడింపల్లి వేంకటహనుమంతరావుగారివి		
సాహసిక—నవల	౦	౧
సహదేవ సూర్యప్రకాశరావుగారివి		
మునిమాపు	౦	౧౨
వకుళమాల	౦	౧౨
కొ. స్వర్ణవల్లిగారివి		
వినోదశిల్పము	౧	౪
ఆంధ్రరత్నగ్రంథమాలవారివి		
సుందరి	౧	౦
మద్దులపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రిగారివి		
చతుర్దశమనుచరిత్ర	౦	౮
సుభాషితములు	౦	౧
పార్నంది రామశాస్త్రిగారివి		
శ్రీ మహాభారత విమర్శ	౦	౮
రాయసం శేషగిరిరావుగారివి		
కొత్తిమయూహా (నాటకం)	౦	౧౨
రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారివి		
నాటకోపన్యాసములు	౦	౧౨
సాహితీ సమితివారివి		
సఖి. మొదటిసంపుటం. నాలుగు సంచికలు. కాలికోబయిండు.	౩	౧౨
కొ. శఠకోపాచార్యులుగారివి		
జగత్కథ (వెల్సు వరల్డు హిస్టరీ)	౩	౦

మొసలికంటి సంజీవరావుగారివి		
బక్సారు యుద్ధము చరిత్ర	౦	౧౨
ఔరంగజేబు పాదుషా	౦	౧౨
సింధుబాదు కథలు	౦	౫
మునిమాణిక్యం నరసింహారావుగారివి		
కాంతం కథలు	౧	౦
నేనూ మా కాంతం	౦	౪
వక్రరేఖ	౧	౦
ఉపాధ్యాయుడు	౦	౮
రం. లక్ష్మీనరసింహంగారివి		
హృదయవిహంగము	౦	౪
నడింపల్లి జగన్నాథరావుగారివి		
ఆంధ్రమహాసామ్రాజ్యము (సాదా)	౧	౪
క్యాలికో ఉత్తమప్రతి	౨	౮
Age of Mahabharata	1	0
చెలికాని సత్యనారాయణగారివి		
జడగంటలు	౦	౮
రహస్యరేఖ	౦	౮
చక్రపాణి	౦	౮
గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారివి		
వోటు	౦	౧౦
మూగరాజు	౦	౪
నీతిధర్మము	౦	౪
సంపూర్ణస్వరాజ్యము	౦	౪
శ్రీరామచరిత్ర	౦	౮
ప్రపంచచరిత్ర (గ్రీసు)		
౧ మొదలు ౩ భాగాలు భాగం ౧కి	౦	౮
నాలుగవ భాగము	తాజుపేరు	
Neglected Emperorpoet	0	8
Spiritual Swadesi	1	0
Age of Vemana	0	6
మార్కండేయభవనం వారివి		
సచ్చిదానందం (యునివర్సిటీ పోటీకి వెళ్లిన నవల)	౧	౦
కథాకావ్యము (పద్యాలు)	౦	౧౨
కథాకావ్యము (వచనం)	౦	౧౨
వెంపటి సత్యనారాయణగారివి		
అక్బరు సార్వభౌముడు	౦	౮

...యువారు. కలాభివర్ధనీ పరిషత్తు. కలబరగి వారి యింట్లో, ఇన్నీసుపేట రాజమండ్రి అని రాసికోవాలి.



పోలీసు

సుబ్రహ్మణ్యశాస్త్రి—సంపాదకుడు

[illegible] లక్ష్మీనారాయణకు అయిదుగురు కూతుళ్ల వెనక [illegible] డే కొడుకు పుట్టాడు. ఇక కొడుకులు కలగరని [illegible]గా నిరాశ చేసుకొని వున్న సమయంలో పుట్ట[illegible] [illegible] వతగాడు. అందుచేత తండ్రికి [illegible] [illegible]. కడసారి పుట్టిన కొడుకు కావడంవల్ల [illegible] [illegible] లేదు. [illegible] [illegible] అతగాణ్ణి చూసి అక్క[illegible] [illegible] మురిసి పోతున్నారు.

[illegible] మంచిది కావడంవల్ల శాంతి లేకపో[illegible] [illegible]లో నాడే బారసాల మహోత్సవం [illegible] లక్ష్మీనారాయణ "పుల్లయ్య" అని తన తండ్రి [illegible]న్నాడు కొడుకి[illegible].

[illegible] పెద్ద అక్కయ్యగారి పేరు సుశీరాము [illegible] [illegible] [illegible] బట్టమాలు [illegible]; [illegible] మంకుపట్టు పట్టుకూర్చోడాని [illegible] లేకపోయింది. ఏమంటే ఆమె తన తండ్రిపేరు [illegible]తునికీ, తల్లిపేరు మూడో కూతునికీ పో[illegible] [illegible]. ఇక మామగారి పేరు పనికిరా [illegible] [illegible]చి పెడుతుంది?

లక్ష్మీనారాయణ "ఎప్పటి [illegible] [illegible] పిల్లవాడు పుట్టకేపోతాడా! నాయన పేరు [illegible] [illegible]పోతుందా!" అని తపస్సు చేస్తూ [illegible], కూతుళ్లకింతటికీ పేర్లు పెట్టడంలో [illegible] [illegible] సాగించాడు. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] అయింది. [illegible] పిల్ల [illegible]. (మా [illegible] [illegible]) మూడో పిల్ల [illegible]. (అ[illegible]పేరు) నాలుగో పిల్ల [illegible]. [illegible] పేరు. అయిదో పిల్ల వెంకటలక్ష్మి, [illegible] పేరు.

కూతుళ్లకి [illegible] [illegible] [illegible] పేర్లు పెట్టి [illegible] అలాంటి యోగ్యాసి [illegible] ఇరుగు పొరుగు [illegible] [illegible] లక్ష్మీనారాయణుని [illegible] [illegible] [illegible] నాలుగుమాటలూ అన్నారు.

ఈ [illegible] [illegible] [illegible] మార్చ [illegible] [illegible], కూతుళ్లూ [illegible] పడ్డారు. "నాన్న [illegible] [illegible], తమ్ముణ్ణి మేమిక [illegible] పిలవం. రాచకొమారుడిలా వున్న [illegible] తండ్రికి పుల్లయ్యపే రేమిటి! "పుల్లయ్య [illegible]!" అంటూ రేప ట్నుంచి వూళ్లోవాళ్లంతా యెక్కిరిస్తారు తమ్ముణ్ణి.

పెద్ద అయాక వాడికి తెలుస్తుంది. అప్పు డేమనుకుంటే యేం లాభం? "నువ్వేనా అడ్డు పెట్టక పోయావా?" అంటాడు నిన్ను. "చూస్తూ, వింటూ వూరుకున్నారా?" అంటాడు మమ్మల్ని. లోకంలో అందరూ ముద్దినును పేర్లూ పెట్టుకుంటూ వుండగా యీ ముష్టిపేరే దొరకాలా నాన్నకి?" అంది కనకమ్మ.

"తన కిష్టం లేకపోతే నాన్న వొక్కడూ అలా పిలుచుకుంటాడు. అసలు [illegible] బాగుంది కాదు. పెళ్ళిలో ఆపేరు చెప్పడానికి పెళ్ళాం సిగ్గుపడుతుంది. అత్తగారు [illegible] ముసలి [illegible]. బావమరదులూ వదినగార్లూ మరదళ్ళూ అస్తమానూ వేపుకొని తింటారు. చనువుకునే [illegible] ఒక్లోపిల్ల మాట యిక చెప్పనే అక్కర్లేదు. తమ్ముడు లేత లేత ఘాట్టూడు కనక — మన కందరికీ ముద్దు ముద్దుగా వున్నాడు కనక మనం "ముద్దుకృష్ణారావు" అని పిలుద్దా" మంది పద్మాక్షి.

వర్ధనమ్మ కేసు మూర్ఛాలనే అంది; కాని ముద్దు కృష్ణారావు అనడాని కంగీకరించలేదు. "లోకంలో బాల కృష్ణమ్మ అని పేరున్నవాళ్ళని తుంచేసి బాలయ్య అని పిలుస్తున్నారు. అలాగే తమ్ముణ్ణి "ముద్దన్న" అనీ, "ముద్దయ్య" అనీ పిలుస్తారు. అది మరీ మరీ అసహ్యంగా వుంటుంది. కనక ఆ పేరూ పనికిరాదు. "గోపాలకృష్ణ మూర్తి" అని పిలుద్దాం అని ఆమె గట్టిగా చెప్పింది.

మీనాక్షి, "గోపాలకృష్ణమూర్తిని గోపాలం అని పిలవరా యేమిటమ్మా?" అని ఆక్షేపించి "రామచంద్రం! ఏం? ఇంచక్క వుంది. కదూ? ఇలాపిలవండి" అంది.

"వుల్లాకుల్లో దొర్లిస్తే కాని వుల్లయ్య అని పేరు పెట్టరుట. ఇదేం పేరే అమ్మా? బాగుంది కాదే. మీ రెలా పిలిచినా సరే, నేను మాత్రం "రాజా" అని పిలుచుకుంటాను తమ్ముణ్ణి" అంది వెంకటలక్ష్మి.

రుక్కమ్మ అందరు చెప్పిందీ విని, తాను కూడా బాగా ఆలోచించి, చివరికి "రాజగోపాలం" అని సినలు పరిచింది. అందరూ బాగుం దంటే బాగుం దనుకున్నారు. "పేరు తుంచెయ్యకూడదు. ఎవరేనా సగం సగం పేరితో పిలిస్తే మన మంతా వాళ్ళతో దెబ్బలాడాలి" అని కూడా వారు కూడబలుక్కున్నారు.

వెంటనే రుక్కమ్మ "రాజగోపాలం పంతులుగారండీ! దయచెయ్యండి" అంటూ యెత్తుకుని, ముద్దాడి కూతుళ్ళ కిచ్చింది. కూతుళ్ళు కూడా వొక్కొక్కరే మెటికలు [illegible] స్తూ యెత్తుకుని ముద్దుల్లో ముంచేశారు.

ఇదంతా విన్నాడు లక్ష్మీనారాయణ. అతని కేమీ పాలుపోయింది కాదు. రెండు రోజులు బాగా — తీవ్రంగా ఆలోచించాడు. చివరికి మెరుపులాగ వొక [illegible] యం కనపడింది. అది మొదలు ముభావంగా "బుల్లే[illegible]" అని చెప్పడమూ, "బుల్లేశా" అని పిలవడమూ మొ[illegible] పెట్టా డతను.

౨

పేరుకి సంబంధించిన తగువు, ఇలాగ మంచు[illegible] విడిపోవడంవల్ల అందరూ అతనంటే యెంతో [illegible] యంగా చూసుకోసాగారు. పెద్దకూతుళ్ళు ము[illegible] కావరాలు చేసుకుంటున్నారు; కనక మీనాక్షీ, [illegible] టలక్ష్మీ, తల్లీ తండ్రీ వొకళ్ళు విడిచి వొకళ్ళు చ[illegible] వుల్లయ్యని — కాదు — రాజగోపాలాన్ని — అలా[illegible] కాదూ బుల్లేశ్ణి కిందదింపకుండా అల్లారుముద్దుగా [illegible] సుకుంటున్నారు.

"అబ్బాయి వుచ్చపోస్తే పక్కబట్టలు తడవనేతడ[illegible]. తడిసినా వాసనే వుండదూ" అని రుక్కమ్మ.

"తమ్ము డెప్పుడూ యేడవనే యేడవడూ. తా[illegible] రుగారి మనవణ్ణి చూడూ. ప్లీడరుగారి మరదలికొడు[illegible]ని చూడూ. ఛా! దరిద్రం! అస్తమానూ యేడుస్తూనే వుంటారు వాళ్ళు. వొంటినిండా చిడుమూ, మ[illegible] నిండా — యాక్కురాకీ! చూస్తే — తలుచుకుంటే — వొక్క.........తమ్ముణ్ణి చూడూ యెంత శుభ్ర[illegible] వుంటాడోనూ? పనసపండూ" అంటూ మీనాక్షి.

"అమ్మోయ్! తమ్ముడేం? నేను కనపడేట[illegible] ఎత్తుకో మని చేతు లందిస్తాడే. ఎత్తుకుంటే "ఊ, [illegible]" అని యించక్క మూలుగుతూ — తమ్ముణ్ణి చ[illegible]స్తూ కూచుంటే నాకాకలే వుండదు" అని వెంకటలక్ష్మి.

"బుల్లేశు నుదు రెంత విశాలంగా వుందో చూడండి. కాంచి ఆలోచనపరు డవుతాడు. చెవు లెంత పెద్దవో చూడండి. దీర్ఘాయుష్మంతు డవుతాడు. చేతు లిప్పుడు కొంచెం పొట్టిగా వున్నా, పెరిగాక, అబ్బాయి ఆజాను బాహువిగ్రహం అవుతాడు. చదువు పూర్తి కాగానే అబ్బాయి యేజిల్లా జడ్జీ పనిలోనో ప్రవేశిస్తాడు కాని జిల్లాటప్పావ్యవహారం కాదు. ఒక వెలుగు వెలిగిస్తాడు; కాని పంతులుగారి కొడుకులాగ దద్దమ్మ కాడు! అని లక్ష్మీనారాయణ.

ఇలాగ అందరూ అతిగాణ్ణి చూసుకుని పొంగిపోతూ వుండగా, కాలం, బుల్లేశు చర్యలు వొక్కొక్కటే బైట పెట్టుకుంటూ చల్లగా జారుకువస్తోంది.

* * *

బుల్లేశుకి యేటిమీద యేడుచొప్పున వయస్సు పెరుగు తోంది.

ఒకయేడు నెగ్గుతూ, వొక యేడు వోడుతూ—అది కాదని యిదీ, యిది కాదని అదీ స్కూళ్లు మారుస్తూ యిత్తాని కతిగాడు పదిహేడో సంవత్సరంలో థర్డుఫారం పరీక్షలో జయం పొందాడు.

బుల్లేశి పరీక్షలు తరుచు పోతూ వుండడం లక్ష్మీ నారాయణకు చాలా చింతగానే వుంది. ఈవిచారంతో అతను ఒకమాటు "దీని కేమీ వుపాయం లేదుటండీ!" అని అడగ్గా వొక టీచరు యిలా చెప్పి అతని మనస్సు వుపశమింపచేశాడు.

"నేనొక్క సంగతి చెబుతా వినండి. అది మీహృదయంలో వుంచుకోవాలి; గాని పైకి అనేస్తే తత్వం తెల కొందరు "అబ్బే" అనేస్తారు. మీకు మనస్సు చివుక్కుమంటుంది......విన్నారూ? చిన్నతనంలో చురుగ్గా వుండేవాడు పెద్దపెరిగాక దద్దమ్మ అవుతాడు. చిన్నతనంలో మొద్దబ్బాయి—అంటే యేటా పరీక్షలో తేలి పోయేవాడు సమయం వచ్చాటప్పటికి సిసింద్రీ అయిపోతాడు. ఒక సంవత్సరంలో మూలపడెయ్యవలసిన పుస్తకం రెండో సంవత్సరంలో కూడా రాపాడిస్తే వ్యాత్క గాక యేమయిపోతుందో ఆలోచించండి. వెనకటికి బులుసు సుబ్బావధానులుగారి దగ్గిర వొకప్పుడు యెన మండుగురు విద్యార్థు లుండేవారు. అందులో యేడుగురు తారాజువ్వల్లాగ చరచరా పైకి వెళ్లిపోయి—అంటే వేదం యెనభై రెండు పన్నాలూ పూర్తిచేసి, పరీక్షకి యెగిసెగిసిపడుతూ పుర్లాం వెళ్ళారు. కాని వారిలో వొక్కడేనా నెగ్గితే వొట్టు. ఆయెనిమిదో విద్యార్థి—వూళ్ళో ఆడాళ్లుకూడా మొద్దబ్బాయి అని పేరుపెట్టారతనికి. అతను మరి రెండేళ్ళు చదివి, పుర్లాం వెళ్ళి, తొణుకూ బెణుకూ లేకుండా పరీక్ష యిచ్చి వొకటో తరగతి పట్టా, పెద్దపెద్ద బహుమతులూ పుచ్చుకున్నాడు. అంచేత మీరూ డిప్పు డిలాగ ఫెయిలయిపోతున్నా డని బెంగపెట్టుకోకండి. ఇంకా చిన్న వాడూ. పెద్దపరీక్ష లిస్తే మాత్రం మెజారిటీ వెళ్లకుండా యేం వుద్యోగం వస్తుంది! ఇప్పుడు పునాది యెంత గట్టిపడితే తరవాత మీవాడి కది అంత వుపయోగిస్తుంది."

అప్పట్లో, ఆటీచరు, ఈమాటలు, కొంచెం హేళన భావంతోనే చెప్పినా అవి లక్ష్మీనారాయణ హృదయం మీద అంటుకుపోయాయి. అంచేత, అతను, తన కొడుకు, ముందుముందు పెద్ద పండితు డయిపోతా డనే నమ్మకంతూ కులుకుతున్నాడు. పెద్ద వుద్యోగస్తుడై లక్షలు గడిస్తా డని కూడా పొంగిపోతున్నాడు.

దీంతో అతను భవిష్యత్తును గురించిన ఆలోచన ప్రారంభించాడు. "లోకంలో, తెలివితక్కువ తల్లిదండ్రులు, కొడుకులు బి. ఏ. పరీక్షలో నెగ్గేదాకా ముందు సంగతి యోచించరు. తీరా అబ్బాయి తయారయ్యాక, అప్పుడిదా అదా అని చర్చ మొదలుపెడితే అది తునాలమీద తేలేది కాదు అనక అబ్బాయికి భర్తిస్తుందా లేదా అని చూడకుండా యేది దొరికితే అందులో ప్రవేశపెడతారు. ఆ ప్రవేశించినదాల్లో అభిరుచి కలక్క, మరోటి దొరక్క పిల్లలు బుద్ధి అంతా పాడుచేసుకుని తమకి తామే బరువయిపోయి నిద్రమొగాలతో కాలం గడుపుతారు. అది యేమంత మంచిదీ? కనక మనం ముందే యెత్తులు వేద్దాం" అని అతను నిశ్చయించుకున్నాడు.

ఈ సందర్భంలో అతను లక్ష్మమ్మ సలహా పుచ్చుకో దలిచి అడ్గా, ఆమె, [illegible] "మాచిన్న [illegible] వున్నా [illegible] ప్లీడరుగా [illegible] వుద్యోగం [illegible] [illegible] గడించాడు. అయితే బాగుంటుంది" అంది. [illegible] [illegible] [illegible] [illegible] బుల్లేశు భవిష్యత్తు [illegible] [illegible] [illegible] [illegible] దతను. [illegible] [illegible] అతను [illegible] సెక్రటరీ [illegible] పోయాడు. అయినా మాట కొంచెం చురుగ్గానే వచ్చింది. "ఛా! చెప్పావు మాట. ఎంత మూర్ఖురాలవూ! అబ్బాయి వాళ్ళదగ్గిర సమాప్తావనా చెయ్యడం! మీవాళ్ల తాహతు తెలిసిపోయింది. ఇక నోరెత్తకు, ఎవళ్లైనా వింటే నవ్వపోతా"రంటూ అతను చరచరలాడాడు. దానిమీద ఆమె "డబ్బురాని వుద్యోగంలో ప్రవేశపెడతారు కామోసు. నే నొప్పుకోను. మీలాగ వుప్పు తెస్తే పప్పు తేలేక, పప్పు తెస్తే కూర తేలేక అయ్యవార్లంగారి సట్టిలులా వుండా లనుకుంటున్నారు కామోసు అబ్బాయి బతుకు. వాడు నామాట వింటాడు. కాదంటే యేపల్లెటూళ్లోనో ప్రవేశించి దస్తావేజులు రాసి వేలు గడించుకుంటాడు వాడు" అంటూ రుసరుసలాడింది.

"ప్లీడరు వుద్యోగం అయితే బాగుంటుంది నాన్నా!" అంది మీనాక్షి. ఈసలహాకి అతను పొంగిపోయాడు; కాని తృప్తికాలేదు. వేలు గడిస్తూ గుర్రబ్బళ్లమీదా, మోటార్లలోనూ తిరిగే ప్లీడర్లని చూస్తూనే వున్నాడతను. కాని సిద్దాంసంచగా బుల్లేశు భవిష్యత్తులో అలాంటి చిన్నె లేమీ తోచలే దతనికి. అంచేత మీనాక్షిమాట కూడా అంగీకరించలేక అతను "మొత్తానికి నీకంటే అమ్మాయి నయం, నిజానికి ప్లీడరీ మంచిదే. అయితే నోరుంటే గాని—బుకాయించగలిగితే గాని డబ్బు రాదు. బల్లలు బద్దలకొట్టాలి. ఎలాంటి చచ్చువెధవలికీ సాక్ష్యం పాఠాలు నేర్పాలి. కనక అదీ బాగాలేదు. మరేమిటంటే! అట్టె మాట్లాడవలసిన పని వుండకూడదు. పెద్దజీతం ముట్టాలి. కావలసినంత దర్జా వుండాలి. ప్రజ లంతా గడగడ లాడిపోతూ వుండాలి. జీతం కాక పైగా పదిరాళ్లు చేతిలో పడుతూ వుండాలి. నవుకులు బాగా రావాలి. ఇలాంటి వుద్యోగ[illegible] యేమిటి!" అని అడుగుతూ అతను తనకి తానే ఆలోచనలో పడ్డాడు.

3

సరిగా, [illegible] బుల్లేశు వచ్చాడు. "[illegible] [illegible] ఒక తమాషా జరిగింది నాన్నా. ఒక కుర్రాడు మొన్న నాగడియారం యెత్తుకుపోయాడు. మొదట యెవరో తెలిసింది కాదు. అప్పుడు నేను "నాగడియారం యెక్కడో పడిపోయింది. దొరికినవాళ్లు తెచ్చి యిస్తే ఫౌన్‌టెన్‌కలం—సరికొత్తది బహుమతీ చేస్తా"నని పదిమంది కుర్రాళ్లలోనూ అన్నాను. ఇది విని గడియారం కంటే కలం మంచి దనుకున్నాడు వాళ్ల రాజన్న. ఆశపడ్డాడు పాపం. నిన్న సాయంత్రం వాడొక గడియారం తెచ్చి యిచ్చి, "నాకిది గోదావరిగట్టున, దుబ్బుల్లో దొరికింది, నీదేమో చూచుకో" అన్నాడు. చూడగా అది నాదే కాని గొలుసు దాచేశాడు. నేను గడియారం పుచ్చుకుని "గొలుసు కూడా యే యినకతివ్వమీ దేనా దొరుకుతుం దేమో చూసి పట్టుకురా. కలం సిద్ధంగానే వుంది" అన్నాను. ఇదిగో నాగొలుసు. ఇప్పుడే తెచ్చి యిచ్చి పాపం, రాజన్న "మరి కలంతే" అన్నాడు. వెంటనే రెండు తగిలించా లనుకున్నాను; గాని కొంచెం నిదానించి "అరవవారి షాపులో కలాలు కావలసినన్ని సిద్ధంగానే వున్నాయి; కాని వేసంగిసెలవుల దాకా నాచేతిలోకి డబ్బురాదు. అప్పుడు వెనవ బ్లాకుబర్డేమి పార్కర్ కలమే కొని యిస్తాను వోపిక పట్ట మని టో[illegible] వేసి పంపేశాను" అని కిచకిచలాడుతూ చెప్పి ఇదంతా తల్లికీ, అక్కలకీ కూడా చెప్పడానికి యింటోకి చక్కాపోయాడు.

ఇది వినగానే లక్ష్మీనారాయణకు మార్గం కనవడింది. వెంటనే అతను నిటార్గా కూచుని "అబ్బాయి దొంగల్ని సులువుగా పట్టుకునే లా వున్నాడు. పోలీసుడిపా[illegible]

...ంటులో చేరిస్తే చకచకా పైకి వెళ్లిపోగలడు. చివరికి ...నూపరెంటు వుద్యోగం అయినా చాలు. మొదటే ...స్పెక్టరవుతాడు కనక పరీక్షకి చదివేటప్పుడు కూడా ...ప్పయ్యో, నలభయ్యో జీతం యిస్తారు. చేతి సొమ్ము ఖర్చుపెట్టనక్కరలేదు. పరీక్ష కాగానే వుద్యోగంకూడా ...యం చేస్తారు. పైవాళ్ల నాశ్రయించి యే గన్నవరంలోనో, యే నూజివీడ్లోనో వేయించుకుంటే నిత్యవంట" అనుకుంటూ రెండంగల్లో లోపలికి వెళ్లి యీ ఆలోచన రుక్కమ్మకి చెప్పాడు.

లక్ష్మీనారాయణ కల్పనాప్రపంచానికి రూపం యేర్పడింది. "చిన్నపిల్లాడూ. ఉద్యోగంలో వుండే కిటుకులు మొదట తెలవవు. కనక వెనకాల వుండి నేనన్నీ నేర్పుతా వుంటాను. ఏనెల కానెల పదిజీతాలపెట్టయినా కళ్ల జూడకుండా అబ్బాయిని నిద్రపోనీయను" అని అతను నిశ్చయించుకున్నాడు.

ఇదంతా అయాటప్పటికి కొడుకు పేరును గురించి మెరుపులాగ వొక ఆలోచన తోచింది. వెంటనే అతను "ఇక యీ లాకాయి, లూకాయి పేర్లెందుకూ? మనవాడెలాగా పోలీసునూపరెంటయిపోతాడు కనక యిక్కడనుంచి "పోలీసు" అని పిలుస్తూవుందాం" అన్నాడు. ...విని వెంకటలక్ష్మి "కనిస్టీబుని చూస్తే నాకు భయమే ...న్నా" అంటూ కొంచెం బెదురు కనపరచగా లక్ష్మీనారాయణ "మనపోలీసే కాదుటమ్మా. పైవాళ్ల కయితే గుండెలు కొట్టుకుంటాయి గాని మనకేం? పోలీసు సి...తమ్ముడే కనక నిన్ను చూస్తే కూడా పైవాళ్ళు ...డలాడతారింక" అని చెప్పి మహోత్సాహంతో ...పోయాడు.

"పోలీసు ఇనస్పెక్టరీ అయాక—అబ్బాయికి నే ...టు యిష్టమే కదా? అబ్బాయికి వుద్యోగం అయిన ...నే నాకు రెండు బనారసుచీరలూ, రెండు దక్షి...రలూ కొనిపెట్టమంటాను. నేను చెప్పకుండానే ...కి తగిన రైకలు వాడే కొంటాడు. అందులో రెండు చీ... యెవళ్ళకీ తెలవకుండా వెంకటలక్ష్మికిచ్చేస్తాను. మా...వచ్చారా యేమిటి తక్కువాళ్లు? చూస్తే మాత్రం, కడసారపుపిల్లకి నేనిచ్చుకుంటే యెవళ్లేం చేస్తారేమిటి?" అని రుక్కమ్మ వుబలాటపడసాగింది.

పోలీసుకి కూడా ఆలోచనలు పూరసాగాయి. "ఇంటో చెయ్యమంటే ఆడపిడుగులు కక్కూర్తిచేస్తారు, కనక ఫలహారాలు కాఫీహోటలునుంచే తెప్పించుకుంటూ వుండాలి. మాంచి గుర్రం వుండాలి. సూపరెంటు పిలిచి నీకు నచ్చిన గుర్రం పుచ్చుకోమంటాడు. నేను నిలువెత్తు గుర్రం తీసుకుంటాను. తప్పు చేశాడంటే వాడెవడైనా సరే ఖైదులో పెట్టించెయ్యాలి. పుల్లయ్యగారు—కాదు. అది వెధవపేరూ. ఆపేరితో యెవరేనా పిలిస్తే నరికేస్తాను. రాజగోపాలరావుపంతులుగారంటే పట్నం అంతా హడిలిపోతూవుండాలి. ప్రతీ నాటకంకంపెనీవాళ్లూ, ప్రతీ సర్కస్సువాళ్లూ, ప్రతిసినిమావాళ్ళూ వచ్చినట్టు టిక్కట్లు వూరికే పంపుతారుకదా? పిచ్చిరాళ్ళనీ, పిచ్చికుంచాలనీ, కల్తీనెయ్యి అమ్ముతున్నారనీ, పాలల్లో నీళ్ళు మొకుక్కవపోశారనీ బెదిరించి బియ్యమూ, పప్పూ, కూరలూ—సమస్తమూ వర్తకులదగ్గిరనుంచి వూరికే తెప్పించేస్తాను. చాకలికి జీతం యివ్వను. మంగళ్ళకి కూడా దమ్మిడీ యివ్వను. బెదిరిస్తే గుర్రానికి గడ్డి వచ్చిపడుతుంది. పల్లెటూళ్ళు కమాకు వెళ్ళినప్పుడు కళ్ళెర్రచేశానంటే రైతులు లంచాలకింద రూపాయలే కాకుండా కందులు, పెసలు, సెనగలు, గుర్రానికి వులవలు, యిడ్డలకి మినుములు—ఇలాంటివన్నీ బళ్ళమీద పంపేస్తారు. పాలు, పెరుగు, నెయ్యి—నూనె మాత్రం పుచ్చుకోము. రాజు లెక్కువగా వున్న వూళ్ళకేసి బదిలీ అయితే పూచుట్టరేకులు వగైరా ఫలహారాలు కూడా కురిసిపోతూ వుంటాయి"

పోలీసు, ఇంకా యిలాంటి కల్పనలతో మురిసిపోసాగాడు.

బుద్ధి యిలాంటి వూహాల్లో చిక్కుకోవడంవల్ల పోలీసు, నాలుగోఫారం పరీక్షలో వోడిపోయాడు. మార్కులు చాలా తక్కువ వచ్చాయి. "శ్రద్ధగా చదివి, బాగానే రాశాను నాన్నా! మాస్టర్లు కూడా తప్పకుండా నెగ్గుతా వన్నారు. నాలోటు లేదు" అంటూ పోలీసు,

దైవవంచన తెలవగా, లక్ష్మీనారాయణ, "ఇంకా మూడేళ్లు చదవాలి. తరవాత పోలీసు పరీక్ష కోసంవత్సరం. అప్పుడు ఇనస్పెక్టరీ అవుతుంది. అయితీరుతుంది. అందుకోసం నేను చాలా శ్రద్ధగా పునాది వేస్తున్నాను. డిప్టీ సూపరెంటుని—తరువాత చెబుతా కాదూ!" అన్నాడు.

ఇది విని రుక్కమ్మ నిరాశపడిపోయింది. ఇంకా నాలుగేళ్లదాకా వుద్యోగం కాదూ! అప్పటికి నేనింకా ముసలిదాన్నయిపోతా నేమో? అప్పుడు "విలువైన చీర తెందుకమ్మా నీ" కంటా డేమో పోలీసు? పై వాళ్లు వింటే కూడా అలాగే చెబుతారు. వెంకికి రెండు చీరలు ముట్ట చెప్పడానికి వీలుండదు కామోసు" అని ఆమె చాలా విచారించింది.

౪

వేసవి సెలవులు పూర్తి కావడంతోటే స్కూళ్ళు తెరవగా పోలీసు చాలా చురుగ్గా వెళ్ళి కూచున్నాడు. "ఈ మాటు సరిగా చదవాలి. పరీక్షలో నెగ్గితీరాలి. వెధవలు నాకంటే చిన్నాళ్లూ, దద్దమ్మలూ కూడా ముందుకి పోతున్నారు" అని అతను చాలా దీక్షపట్టాడు; కాని దానికి లక్ష్మీనారాయణ అంగీకరించలేదు. "ఈ మాత్రం భాగ్యానికి రాత్రీపగలూ కష్టపడే దేమిటి నాయనా? నీ ప్రతిభ నాకు తెలుసు. పరీక్షలు రెండుమూ సాల్లో జరుగుతా యనగా కాస్త శ్రద్ధపట్టా వంటే నువ్వు నెగ్గితీరతావు. ఆరోగ్యం పాడుచేసుకోకు. పోలీసువాళ్ళకి బలం ప్రధానం కాని చదువు కాదు. ఒడ్డూ, పొడుగూ, తీవీ వుంటే గాని సూపరెంటు అసలు చేర్చుకోనే చేర్చుకోడు. అందరు పిల్లల్లాగా వొంగి తిరగకు. వెన్నువిరిచి నడవడం!యిప్పట్నుంచీ నేర్చుకో" అని అతను కొడుకిక్కీన్నీ "పోలీసు నొక కంటితో చూస్తూవుండు. మరికాస్త నెయ్యి తగలసియ్యి వాడికి. ఇప్పట్నుంచీ అప్పుడప్పుడు కాఫీ చేసి యిస్తూ వుండు. అది అలవాటు కాకపోతే తరవాత చాలా కష్టం. ఇప్పుడు పల్లెటూళ్లలో కరణాలు కూడా కాఫీ అలవాటు చేసుకున్నారు. మనవాడికి సర్క్యూటు వెళ్లినప్పుడు కాఫీపుచ్చుకోడం చేతగాకపోయినా, పడకపోయినా నవ్వడమే కాకుండా కరణాలోకువచేస్తారు. శుద్ధవైదీకి కింద కట్టేసి వొంటికాభరతం కూడా ఆడతారు. వాణ్ణిప్పుడు మనం జాగ్రత్తగా చూశామంటే, వాడికి వుద్యోగ మయాక మనకి రాజభోగమే. వాడే కాకుండా, అప్పుడు నేనుకూడా రెండుచేతులా సంపాదించగలను" అని రుక్కమ్మకిన్నీ చెప్పాడు.

చదువు సంగతీ, వుద్యోగం సంగతీ యిలా వుండగా లక్ష్మీనారాయణ, పోలీసు పెళ్లిగొడవలు కూడా మొదలు పెట్టుకున్నాడు. కానైతే అతను రాజమహేంద్రవరంలో షావుకారుగుమాస్తా మాత్రమే. ఆర్యాపురంలో స్వార్జితం బావతు చిన్న పూరిల్లు తప్ప మరేవిధమైన ఆస్తీ అతనికి లేకపోవడం నిజమే. కాని అతను కాకినాడ ప్లీడర్లతోగాని, కోనసీమసంపన్నులతోగాని వియ్యమందాలని నిశ్చయించుకున్నాడు. చచ్చునంభావన, పోలీసు చివరికి పోలీసుఇనస్పెక్టరేనా అవుతాడు—అవుతాడేమిటి—అయితీరతాడు కనక అంతకంటే తక్కువ సంబంధం చేస్తే, తరవాత, నలుగురిలోనూ తలవంపులని అతని భయం. "వెయ్యిన్నూటపదహార్లు కట్నమిస్తే గాని కోటీశ్వరుడి పిల్లనేనా వొప్పుకోను. వియ్యపురాలుకి పెద్దపెద్ద లాంఛనాలు ముట్టాలి. అయిదుగురు ఆడబడుచులకీ వొకొక్క నూటపదహార్లేనా తప్పకుండా ముట్టాలి. పోలీసుకి పట్టుతాపితాలూ, వెండిచెంబూ, వెండికంచమూ, వెండికాఫీకప్పులూ యివ్వాలి. వాడు సరదాపడితే అలకమంచం దగ్గిర సైకిలు కూడా యివ్వాలి. ఉభయఖర్చులూ పెట్టుకోవాలి. మండపేటను విరాజితం మేళం తీసుకురావాలి. చాటపర్రు సు[illegible] చచ్చిపోయింది కాని లేకపోతే ఆమేళం పురమాయించకపోదునా? నగలమాట మాయిష్టం. వారడ్డు[illegible]దు. మేము పెట్టకపోయినా—నోరెత్తకూడదు. అంతు వుభయఖర్చులూ వారివే కనక నగలు వారే పెట్టాలి. ఇది కొత్తలా పాయింటు. హైకోర్టుజడ్జీ కూడా యీ పాయింటు తోచలేదు. మా బంధువులందరికీ బట్టలు—నేనిచ్చిన జాబితా ప్రకారం నా[illegible]కే యివ్వాలి. "వాడెవరీ, వీడెవరీ?" అని పరీక్షలు [illegible]

గావు. అసలు, పప్పగింత లయిన వెంటనే మూటకట్టి రజంత్రీలతో విడిదిలోకే పంపెయ్యాలి. ఇలాంటి సమ్మంం అయితేనే వొప్పుకోవడం. లేకపోతే గుమ్మం అవల నుంచోవలసిందే. ఆడపిల్లలికి కట్టుతప్పేదాకా పెళ్లిస్స కావడం కష్టంగా వున్న రోజులు కనక పోలీసుకి యస్సు ముదిరినా యేమీ యిబ్బంది వుండదు. ఒకను యెక్కువయితే—వొక యేడు వెనకపడితే కూడా క్కవంద యెక్కువ అడగవచ్చు"

అత నిలాగ ధృవపరుచుకున్నాడు. అప్పుడే ధృవచుకుని అంగొస్త్రం పరుచుకుని వీధి అరుగుమీద రీరం వాల్చాడు. అంతే. అంతలో వెంకటేశ్వర్లు వాడల్లినుంచి పెళ్ళివారు వచ్చి అతన్ని కూచోపెట్టారు.

అసలు, వెంకటేశ్వర్లు వాడపల్లి అనగానే అతను పెదవి విరిచాడు. పైగా వచ్చినవారు "కట్నం యివ్వలేము. లాంఛనా లనీ, వైవు లనీ, మామూళ్లనీ యేమీ యివ్వము. వచ్చినవారికి పప్పూ వణ్ణమూ పెడతాము. అయిదువందల రూపాయల నగలు—మేము కోరినవి—రికొత్తవి పెట్టాలి. కాసులు మాచేతిలో పోస్తే మేమే చేయిస్తాము. పిల్లతండ్రి వాడపల్లిగ్రామ పురోహితుడు. టాలూ, పోటీలూ యేమీ లేవు. శుభం వచ్చినా శుభం వచ్చినా అంతా వారిదే. ఆవూళ్లో భోగం వాళ్లు చాలామంది వుండడంవల్ల తక్కిన శూద్రులమాట మెలావున్నా వాళ్లవల్ల చాలా ముడుతూ వుంటుంది. సత్యనారాయణవ్రతమో, యే కేదారేశ్వరుడి వ్రతమో వరికి యేతద్దినమో—యేదో పేరుచెప్పి సానులు సరలచేత చాలా ఖర్చుపెట్టిస్తారు. ఆవూరు వచ్చే సరసులు, కులు, తరచు, వారి యింటోనే భోజనాలు చేస్తూ టారు కనక తక్కిన విషయా లెలా వున్నా పురోతుడికి మాత్రం బాగా ముట్టచెబుతూ వుంటారు. కి పదేళ్లు వెళ్లాయి. అందానికీ, వేషానికీ పెళ్లికూతురు భోగంవాళ్లు కూడా చాలరు. ఎదటింటి సానిచేత గతంకూడా చెప్పించుకుంటోంది" అని చెప్పాటప్పటి గాడికి అరికాలిమంటనెత్తికి వచ్చింది. దానిమీద నెంతపనేనా చేసేవాడే; కాని అదే శివా అంటూ వచ్చిన సంబంధం కావడంవల్ల కొంచెం తమాయించి "పోవయ్యా, తెచ్చావు సంబంధం! గ్రామపాచకుడి పిల్లని టయ్యా మాపోలీసుకి చెప్పవచ్చావు! తొరగా దయచెయ్యి. ఇందుకోసం యిక్కడికి వచ్చావని యెవరితోటేనా చెప్పావంటేమాత్రం—మరి అడుగుదిగండి" అంటూ కసిరేశాడు.

గతిలేక, వొక హాస్యగాడికి దౌహిత్రీ, వొక పగటివేషగాడికి మరదలూ అయిన రుక్కమ్మని పెళ్లాడాడు; గాని కులం తక్కువ సంబంధం అంటే లక్ష్మీనారాయణకు వొళ్లు మండిపోతుంది. అతని పూర్వులంతా—తండ్రిదాకా మంచి వేదవేత్తలు. పేరుపడ్డ స్మార్తలు. వారిలో కొందరు సాహిత్యచక్రవర్తులు కూడా వున్నారు. అలాంటి వంశంలో పుట్టి తాను షావుకారు గుమాస్తాగా వున్నందుకే అతను కించపడుతూ వుంటాడు. అలాంటప్పుడు తన కొడుక్కి యిలాంటి సంబంధమా?

౫

పోలీసు యీసంవత్సరం పరీక్షలో నెగ్గాడు.

నెలరోజులదాకా పోలీసు, నిజంగా పోలీసుసబిన్స్పెక్టరయినంత సంతోషంగా తిరిగాడు. అతనికి వెన్నువిరువు హెచ్చింది. ప్రతీవారినీ "ఏయ్! వినపడదూ" అంటూ పిలవడం ముదిరింది. తోటి పిల్లలతో మాటపట్టింపులు వచ్చినప్పుడు "డొక్కలో పొడుస్తా" "పేగులుతీస్తా" "గుండెల్లో నిద్రపోతా" "ముక్కు నేలకొట్టి రాసేస్తా" "తన్నా" "పిలకూడదీసేస్తా" "చెవడా లెక్కదీస్తా" "పూచీవుచ్చుకొడతా" "వళ్లూడగొట్టిస్తా" "బొండ చేయిస్తా" "కోదండం తీయిస్తా" "రాస్కెల్" "స్టుపిడ్" "నాన్సెన్స్" "నూవర్ కా—" ఇలాంటి ప్రసిల్భాలు పెరిగిపోయాయి. గొంతుబిగింపులూ, మడమకొటింపులూ, పరిపాటి అయినాయి. స్కూల్లో పాఠాలమీద కంటే కసరత్తుమీద శ్రద్ధ హెచ్చయిపోయింది. పోలీసు వారినిచూసి, వారిలక్షణాలుతనిఖీ చెయ్యడమూ, వాటినే జ్ఞాపకం చేసుకోవడమూ, వారి ననుసరించడమూ, ముఖ్య

కృత్యా లయిపోయాయి. జట్కావాళ్లని స్నేహంచేసుకుని, వాళ్లు కడగడానికి గోదావరికి తీసుకువెళ్లాటప్పుడు గొర్రె లేని అగ్రహారాలమీది కురికి ఇసకతిప్పమీదా, దుబ్బులలోనూ స్వారిచేయడం ప్రధానమయింది. సర్వకాలసర్వావస్థలలోనూ పోలీసుసబిన్స్పెక్టరు రూపం కళ్లయెదుట నడయాడసాగింది.

పైపెచ్చు—

"ఆవస్తువు లలా సంపాయిద్దాం. ఈవస్తువు లిలా కూడబెడదాం. అదలా జరుగుతుంది. ఇది యిలా జరిగితే అది అలా చేద్దాం. అప్పుడెక్కడెలా మసులుకోవాలో నాన్నకి తెలవదు. అమ్మ వట్టిగోడ. మొదట్నుంచీ లౌక్యం యెరగని కొంపలో పుట్టడం దురదృష్టమే. అయినా వీళ్ల లెక్కేమిటి? గడుసురాకడలు వచ్చినా దగ్గిర యెవ డాగగలడూ?...అక్కల స్తమానూ యేదో అడుగుతూ వుంటారు. వాళ్లకి పెట్టడమూ మానడమూ, పెడితే యేమిటి, యేమాత్రం—యీగొడవ అంతా యింటావిడమీద పెట్టేద్దాం. ఇంటావిడ—అంటే వుద్యోగస్థుల పిల్లనే కాని చేసుకోకూడదు. పోలీసు డిప్టీసూపరెంటు కూతురయితే—కట్నం లేకపోయినా సరే, అమ్మా నాన్నా వొప్పుకోకపోతే మనం గప్‌చిప్‌గా పెళ్లాడేసి వచ్చేస్తాం; కాని యింటావిడకి మాత్రం అధికారం యివ్వకూడదు. మనం అంటే అందరితోపాటు అది కూడా గడగడలాడాలి. గవర్నర్ని చూసినట్టు చూస్తేనే అత్తవారి గడప తొక్కడం. భావమరుదులు మన యింట్లో చాకిరీ చేస్తూ వుండవలసిందే. వాళ్ల మొహం వాళ్లకి వుద్యోగాలు కూడా యెక్కడ దొరుకుతాయీ? అక్కల మొగుళ్లు కూడా మనవిషయంలో యెలా మసులుకోవాలో—తరవాత నిర్ణయిద్దాం; కాని వొక్క సంగతి మాత్రం నిరుకు. వాళ్ల వూళ్లల్లో చోరీలు జరుగుతూ వుంటాయి. ఖూనీలుకూడా జరుగుతూ వుంటాయి. కేసు లవుతాయి. మనకి బకీర్లు వస్తాయి. ద—ర్జా—గా గుర్రంమీద వెడతాం. మునసబు కరణాలు ఎదురుగా వస్తారు. మనం దిగేటప్పటికి మునసబు కళ్లెం పుచ్చుకుని గుర్రాన్ని నిలువుచేస్తాడు. చెమటపట్టిన కోటు తీసి యిస్తే కరణం పట్టుకు నుంచుంటాడు. మంగలాళ్లు కాళ్లు పిసుకుతారు. విసురుతారు వొళ్లు పడతారు. చాకలాళ్లు మూటలు—అంటే తెలిసిందా? బహుమతీలు, ఇనాములు, నజరానాలు, మామూళ్లు, లంచాలు—వల్లకాడూ వశేనపురమూనూ—ఇలాంటివాటి కంతేమిటి? ఇలాంటి వన్నీ మోస్తూవుంటారు. బయటికి వెడితే—కూడా వస్తారు. వూళ్లో వుండే లౌక్యు లంతా మన వెనకాల తిరుగుతూ బేరాలు పైసలుచేస్తూవుంటారు. అలాంటప్పుడు మన బావల పని చాలా వుంటుంది. వాళ్లు తప్పకుండా మనం చెప్పే పనులు చెయ్యాలి. లేకపోతే వాళ్ల మొగం చూడం"

ఇలాంటి స్వప్నాలు ప్రబలిపోతున్నాయి.

అంతా సుఖమయంగా వుంది. "మనం బజారుకి వెడితే దుకాణదార్లు అడుగులికి మడుగు లొగ్గుతూ వుంటా" రని అత ననుకోడమే గాని అదలా జరగడం లేదు. "మనకి ధరలు తగ్గిస్తా" రనుకోడమే గాని అందుకో కూడా అతను బోల్తాపడుతూనే వున్నాడు. మొగం చూసి బేరాలు చెప్పే ఆవర్తకులు పోలీసు దగ్గిర అతను తరుచు కొనే వస్తువులకు—అంటే సిగరెట్లకూ, కాఫీ[illegible]జలకూ, జేబురుమాళ్లకూ, వేసలైనుడబ్బీలకూ, కా[illegible]కిల్లీలకూ, కాలిజోళ్ళకూ—ఇలాంటివాటి కన్నింటికీ చాలా హెచ్చుగానే పుచ్చుకుంటున్నారు. అటువంటప్పుడల్లా అతను "రాస్కెల్సు. వీళ్ళ ఆట లింకెన్నాళ్లు సాగుతాయీ? ఇనస్పెక్టరు నయాక దొండాకుపసరు దగ్గిర్నుంచీ కక్కించనూ!" అని సమాధానం చెప్పుకుంటున్నాడు.

౬

కాలం యిలాగ గడుస్తూ వుండగా నాలుగోఫారం పరీక్షలు సమీపించాయి. "నాయనా! రాత్రిళ్లు అ[illegible] పనిగా చదివి ఆరోగ్యం పాడుచేసుకోకు. దానిముందు వ్రాసిన పరీక్షలే. మీ హెడ్‌మాస్టరు మాపావులుగా దగ్గిరే వాడకం. అప్పుడే కత్తు కలిపేశాను. మరేం

ేదు. నాలుగు రూపాయల సరుకు పట్టుకువెడితే రెండు రూపాయల అయిదణాల మూడు పైసలే ఖర్చురా సుడం. ఇలాగ మేష్టరు పూర్తిగా మనటోపీలో పడిపోయాడు. షావుకారు కాటాదగ్గిర కూచుంటాడు కనక పూకమే గాని పద్దు సరిగా చూసుకోడు. నెలకోమాటు ంఖీ చేసుకుంటే వెనకటి పద్దులన్నీ జ్ఞాపకంవుండి మేకుస్తాయా? అదంతా నీ కెందుకు గానీ, అవేవో, ోలీసువాళ్ళు యుక్తిచేసి దొంగల్ని పట్టుకునే కథల పుస్తకా లుంటాయిటా, అవి కూడా చదువుతూ వుంమా" అని చెప్పగా, పోలీసు "నాన్నని బొత్తిగా ట్టెయ్యడానికి వల్లకాదు. కొంతవరకూ వాంగు గాగానే చేస్తాడు. సెబాస్! ఈమాటు మనం పానయిపోయా మన్నమాటే" అనుకుంటూ చదువుసంగతి మరిచిపోయాడు.

మరి వారంరోజులికి పరీక్షలు వచ్చి వెళ్లిపోయాయి. హెడ్మాష్టరు కనపడ్డప్పుడల్లా పోలీసు, నమస్కారం ట్టేసి, మొఖంపక్కకి తిప్పుకుని నవ్వుకుంటూ చక్కాపోతూ వచ్చాడు.

సెలవ్లు దిద్దే తొందరలోనే హెడ్మాష్టరు ఇంటో క్ష్మీనారాయణవ్రతం తొందరవచ్చింది. అతను స్వయం వచ్చి కొట్టుమీద యిరవైరూపాయల సరుకు పుచ్చు లక్ష్మీనారాయణకేసి చూసి కన్నుగీటి చక్కాపోయాడు.

ఈవిషయం పాబడిపోతే యేమీ యిబ్బంది కలక్కపోను; కాని మూడో నాడే అమావాస్య కావడంవల్ల కట్టేసి, షావుకారు, యింటో కూచుని యథాప్రంగా లెక్కలు తనిఖీచేసుకున్నాడు.

దొంగతనం దొరికిపోయింది.

ానలసిన షావుకార్లు నలుగురూ ఆలోచనలు ు. ఒకాయన ఛార్జీపెట్ట మనగా అసలు షావుకా "ఇలాంటివాళ్ళకి శిక్ష వెయ్యడానికి మనకంటే ాళ్లు లేరు. మన దగ్గిర గుమాస్తావని చెయ్యడం ంతులుకి మరేమీ చేతకాదు. నేను నిమిషాల తిరిమేస్తాను. మీరు చేరనివ్వకండి. పైగా నలుగురితోటీ చెప్పండి. ఇలా కాకుండా కచేరీ యెక్కితే అదో దండుగ" అన్నాడు.

అందరూ బాగుం దనుకుంటూ వెళ్లిపోయారు.

మర్నాడు పొద్దున్న వొంటినిండా వీభూది పూసుకుని వచ్చి, లక్ష్మీనారాయణ డస్కుపెట్టెదగ్గిర కూచోపోగా షావుకారు "దండాలు పంతులుగారూ! మిమ్మల్ని భరించడానికి నాకు తాహతు లేదు. మరో కొట్టు చూసుకోండి" అన్నాడు.

లక్ష్మీనారాయణ తెల్లపోయాడు. ఒక కారణం అతనికి తెలిసిందే. ఇంకా యేం కారణా లున్నాయో అని గుండె గుభేలు మంది. అయినా బెంబేలు పడిపోడం యేమీ అనుకుని అతను "ఏమంటా!" వన్నాడు.

"..................."

"కారణం చెప్పకుండా నుంచున్నపాళంగా వెళ్లి పొమ్మంటే యెలాగా!"

"కడుపు చించుకుంటే కాళ్ళమీద పడుతుంది. మరి దయచెయ్యండి"

"అయితే అయింది, చెప్పకపోతే యెలాగా!"

"ఇలా వొదిలేస్తే యిద్దరికీ సుఖమే. పైగా అమ్మకాలా లేవు—"

"మనకొట్టుమీద వున్నంత అమ్మకం మరెక్కడ వుందోయ్!"

"విడుదలకి లోటులేదు. మీదయవల్ల సరుకూ వస్తోంది. కాని పందికొక్కుకే సరిపోతోంది మిగులూ తగులూనూ. బాబూ! పిల్లలు గలవాణ్ణి. నన్నింతటితో విడిచిపెట్టండి"

లక్ష్మీనారాయణ మరి మాట్లాడలేకపోయాడు.

ఈ సంగతి హెడ్మాష్టరుచెవిని పడింది. అతను బాగా నిదానించాడు. తనకి కూడా అనుర్యాక రాకూడ దనుకున్నా డతను. వెంటనే పోలీసు జవాబులు చూడకుండానే మార్కులు వేసేశాడు.

అందరితోటీపాటు యెగిరెగిరిపడుతూ పోలీసుకూడా వెళ్లి కనుక్కోగా, రైటరు, "ఇది మొదటి సంవత్సరమే కాదూ? రెండేళ్లేనా కాకుండా యే తరగతిలోనూ

నువ్వు నగ్గడం ఆనవాయితీ లేదు కాదూ?" అంటూ వెటకారంగా జవాబుచెప్పాడు.

౭

తన నౌకరీ పోవడం. పోలీసు పరీక్ష కూడా పోవడం. పైగా పదిహేను రోజులు తిరిగినా మరెక్కడా నౌకరీ దొరక్క పోవడం—లక్ష్మీనారాయణకు దిక్కులు తెలవ లేదు.

మరి వారంరోజులికి వొక్కొక్కటే యింటో సామగ్రి అయిపోగా "గోళ్లు గిల్లుకుంటూ అలా కూచుంటే యెలాగండీ?" అంటూ రుక్కమ్మ సణుగులు కూడా మొదలుపెట్టింది.

మొదట అతనికి నిద్రాహారాలు కరువైపోయాయి. దానిమీద అంకాపొంకాలమీద జ్వరం వచ్చింది.

పది లంఘనాలు గడిచాయి. ఈపదిరోజుల్లోనూ వైద్యులు నలుగురైనారు. పదకొండో రోజున తిరగ బెట్టింది. పన్నెండో రోజున మాట పడిపోయింది. పద మూడు లేదు, పధ్నాలుగు—లక్ష్మీనారాయణ రుక్కమ్మకి దక్షిణాదిచీరలూ, బనారసుచీరలూ లేకుండా చేసేశాడు.

* * * * *

తండ్రి పోతే పోయాడు. చదువుకూడా పోతే పోయింది; కాని పోలీసు ఇనస్పెక్టరీ మాట యేమిటి? ఆశ వదులుకోవలసిందేనా? భావలు "వప్లీడరుదగ్గిరో ప్రవేశించవోయ్" అన్నారు; కాని అది అతని చెవికెక్కలేదు. "పోనీ ఏనాశంవారి సత్రంలోనూ గుమాస్తావని దొరకదాట్రా అబ్బాయీ? అదయితే జీతంకాక అన్ని వస్తువులూ దొరుకుతాయిరా! పూటకవుల్లయినా కొనక్కనక్కరలేదు రా" అంది తల్లి. అది కూడా అతని వినవడలేదు.

పోలీసు పని కావాలి. దోసిళ్లకొద్దీ సంపాదించాలి. చాలామంది నేడ్పించాలి. రాజగోపాలరావుపంతులుగారంటే దిక్కులు దుసెల్లిపోవాలి. ఇదొక్కటే అతని కోరిక.

కాని ఫోర్తుఫారం ఫెయిలయినవాడికి సబినస్పెక్టరీ యెలా వస్తుందీ?

నెలరోజులాలోచించగా అతని కుపాయం తోచింది. "ఇనస్పెక్టరీ కాకపోతే హెడ్డు కావచ్చు. ఇది చాలా చులాగ్గా వచ్చేస్తుంది. హెడ్డు అంటే చిన్న యినస్పెక్టరన్నమాట. డబ్బుకి డబ్బు. అధికారానికి అధికారం. గుర్రం లేకపోయినా సైకిలుంటుంది. చివరికి ఇనస్పెక్టరీ కూడా దొరకవచ్చు" అని అతను వూహించాడు.


డిప్టీసూపరెంటునాయుడుగారి యింటో అతను నెలరోజులు పిల్లల నాడించి, బజారునుంచి కూరలు తెచ్చి, అప్పుడప్పుడు గోదావరినీళ్లు (రాత్రిళ్లు) మోసి, ఆఫీసుకి టిఫిన్పట్టుకువెళ్లి, అప్పుడప్పుడు బూటుజోళ్లకి రంగు పూసి—యెలాగయితేం మరోనెలకి సిఫారసు సంపాదించాడు.

మరోవారానికి సూపరెంటు, వుద్యోగం యిచ్చాడు.

ఆవేళ దుస్తులు వుచ్చుకుని వెన్ను విరుచుకుని, వరమలు తాటించుకుంటూ యింటికి వచ్చిన వొక క్షణానికి వెనకాలే వొక కానిస్టేబులు వచ్చి "ఇవాళ మీరు సూపరెంటుగారి యింటిదగ్గిర పడుకోవలసిన వంతు మీదీ" అని చెప్పి వెళ్లిపోయాడు. *

* (ఇది పధ్నాలుగేళ్లకిందట, వొక తెగలోనే, కొంచెం ప్రచారంవున్న రెడ్డిరాణి పత్రికలో ప్రకటించాను. అది చాలా మా కొందరి కోరికమీద యిప్పుడు మళ్లీ ప్రకటించాను.)

శాంతమైన చూపూ, బ్రహ్మతేజస్సు తొణికిసలాడుతున్న వదనమూ కలిగి స్వచ్ఛమైన ముతకగుడ్డలతో, తలమీద గొడుగుగాని, కాళ్లకు చెప్పులుగాని లేకుండా నడివీధిని గంభీరంగా నడిచిపోతూ వుంటే వేలకొలది కండ్లను ఆకర్షిస్తాడాయన—మారేపల్లి రామచంద్రశాస్త్రిగారు.



మహారాజులకు సైతం చూపని భక్తి వినయాలు ప్రదర్శిస్తారు ప్రజలు. చుట్టలు, సిగరెట్లు కాలుస్తూ, తుదకు తమ్ముళ్లం నోటితో వున్నా ఆయన ఎదుట పడడానికి సందేహిస్తారు. అపరిచితులు కూడా ఆ మూర్తిని చూచి చేతులు జోడిస్తారు.

ఇంతటి గౌరవాభిమానాలూ, ఇంతటి విశ్వాసాలూ రామచంద్రశాస్త్రిగారియెడ ప్రజలకు కుదరడానికి కారణమేమిటి? ఒక మాటల్లో చెప్పాలంటే—నిరాడంబరమైన జీవనమూ, మచ్చలేని ప్రవర్తనానూ.

బాల్యమూ ఉన్నతాలయిన ఆదర్శాను ఏర్పరచుకొని, జీవితంలో ఎన్ని ఒడుదుడుకులు వచ్చినా, ఎంతటి విషమపరిస్థితులు తగిలినా అణుమాత్రమూ చలించక తమ ఆశయాలనూ, ఆదర్శాలనూ నిలబెట్టుకోగలిగిన అపూర్వవ్యక్తి రామచంద్రశాస్త్రి.

"నా దేశం సంకెళ్లనుండి విముక్తిపొందే మార్గమేమిటి? నా తెలుగుబాస ఉత్కృష్టస్థానం ఆక్రమించడమేలాగు? నిరుపేదలగు నా ప్రజల జీవనానికి ఆధారమేమిటి?" నిద్రలోనూ, మెళకువలోనూ, పగలూ, రాత్రీ ఒకటేమిటి? సర్వకాలసర్వావస్థలయందూ ఇదే ధ్యాన మా శాస్త్రిగారికి. ఈ ఆవేదనలో ఆయనకు స్వవిషయం గుర్తుకే రాదు. ఈ ఆవేదనతోనే ఆయన అరువదేండ్ల జీవితమూ, దేశానికీ, భాషకీ, సంఘానికీ ధారపోశారు; ధారపోస్తున్నారు. ఇటువంటి ఉత్తమజీవులు మనదేశంలో—ముఖ్యంగా మన తెలుగునేల ఎందరున్నారు?

విద్యార్థిగా వున్నప్పుడే పదునైన కవిత్వం అలవడింది శాస్త్రిగారికి. ఆరోజుల్లో విశాఖపట్నం కలాశాల శ్రీనివాస అయ్యంగారి ఆధిపత్యం క్రిందవున్నది. ఒక కలాశాల వుత్సవంలో శాస్త్రి పద్యాలువ్రాసి చదివారు. సహృదయుడు అయ్యంగారు వీరికవిత్వాన్ని మెచ్చుకొని "కవి" అని నామకరణం చేశాడు. ఆ ముహూర్తబలం ఎలాంటిదో కాని అప్పటినుండీ శాస్త్రిగారి పేరు "కవి" గానే వాడుకలోకి వచ్చింది. విశాఖపట్నంజిల్లాలో వీరిని కవిగారంటేనే నూటికి తొంబదిమందికి తెలుస్తుంది. పూర్తి పేరు తెలియనివారు అనేకులు.

సంఘసేవకు నాటకాలొక ఉపకరణంగా వినియోగించవచ్చునని గ్రహించి శాస్త్రిగారు నాటకాలు వ్రాయడం మొదలుపెట్టారు. కలాభిలాషుక నాటకసమాజం స్థాపించి ఆనాటకాలు ప్రదర్శించారు. వాటిలో స్వయంగా అభినయించారు.

వేశ్యాసంఘోద్ధరణం కోసం సంగీతమానినీ సమాజం స్థాపించి వేశ్యాంగనల చేతనే నాటకాలాడించారు.

సంఘాన్ని బాగుచేసే మంచిగ్రంథాలు ప్రకటించాలనే సంకల్పంతో కలాభిలాషుక కావ్యమాలిక స్థాపించారు. తెనుగుదేశంలో మొదటికావ్యమాలిక అది. మొత్తంమీద వీరు ౫౩ నాటకాలూ, ౧౩ పద్యకావ్యాలూ ౧౦౨ వచనగ్రంథాలూ వ్రాశారు. ధనాభావం వల్ల ఏ ఎనిమిదిగ్రంథాలో ప్రచురితమైనవి. కాని నిజానికి వీరిమంచిగ్రంథాలు వెలుతురు చూడకేపోయేను. అవన్నీ ప్రచురితమైయుంటే ఇప్పటికంటే కూడా ఉన్నతస్థానంలో వుంది చూడగలిగి ఉండేది దేశం. సంఘంలోనూ, మతంలోనూ, భాషలోనూ సంస్కారం అవసరమని వీరియుద్దేశం. వీరి ప్రతిగ్రంథంలోనూ వీరి సహజస్వభావం, సంస్కారప్రియత్వం వ్యక్తమవుతూ ఉంటవి. గ్రంథాలద్వారా ధర్మప్రచారం చేయదలచుకున్న కవుల్లో కవిగారి పేరు మొదటిశ్రేణిలో చేరుతుంది.

శాస్త్రిగారు మిషను హైస్కూలులో ఆంధ్రోపాధ్యాయులుగా ఉన్నపుడు జరిగిన విషయం:—ఒక బ్రాహ్మణవిద్యార్థిని స్కూలు అధికారులు బోధించి క్రయిస్తవమతంలో కలిపివేయడానికి సర్వసన్నాహాలూ చేశారు. ఈవిషయం విన్నారు శాస్త్రిగారు. ఉప్పొంగిపోతూ వుండే హైందవరక్తం కుతకుతఉడికిపోయింది. తన అధికార్లకు వ్యతిరేకంగా, ఉద్యోగం సంగతి కూడా చూచుకోకుండా ఆ విద్యార్థికి బోధించి ఉద్ధరించారు. దీని ఫలితం శాస్త్రిగారికి



పూర్తిగా తెలుసు. ముందుగానే రాజీనామా పంపారు ఉద్యోగానికి. ఆనాటినుండీ ఎన్ని అవకాశాలు వచ్చినా ఉద్యోగం మరి తలపెట్టలేదు. తల అమ్ముకొని షడ్రసోపేతా లారగించడంకంటె స్వేచ్ఛగా వుండి పస్తుపడుకోవడమైనా వుత్తమమే అని గ్రహించారు. దరిద్రదేవత ఇంట కాపురం పెట్టింది. తన సామర్థ్యమంతా పూర్తిగా వినియోగించింది. కాని కవిగారి ధైర్యకవచాన్ని మాత్రం ఛేదించలేకపోయింది. శాస్త్రిగారికి వున్న సంతృప్తి అష్టైశ్వర్యాలకి కూడా వుండదు.

పాతికేండ్లక్రిందట విశాఖపట్నంలో పీర్లపండుగ పాటిలేకుండా సాగుతూ వుండేది. అయితే మహమ్మదీయులు కాదు దీనికి కారణం; హిందువులు. తమ స్వమతాన్ని, తమ పురాణపురుషుల్ని మరచిపోయి పీర్లపండుగలో తన్మయులవుతూ వుండే హిందువుల సంగతి పరికించి శాస్త్రిగారు కన్నీర్లు కార్చారు. ఎలాగు వీరిని ప్రబుద్ధుల చేయుదమన్న వ్యాకులభావంతో ఇతరచింతలు మరచిపోయి కార్యరంగంలో దిగి రామలీలామహోత్సవం స్థాపించారు. దిగ్విజయంగా వుత్సవాలు జరిగాయి; జరుగుతున్నవి. అయితే అంతతో పోలేదు. శాస్త్రిగారిని హతమార్చడానికి ప్రయత్నాలు జరిగాయి. వీరి ఆదిమందిరానికి చిచ్చు ముట్టించారు. ఒంటరిగా శాస్త్రిగారు వస్తూంటే చంపడానికి మార్గంలో దాగున్నారు. కాని ఈ తేజస్విని సమీపించడానికి మాత్రం సాహసం లేకపోయింది వారికి. కాలక్రమంగా శాస్త్రిగారి సహృదయం గుర్తించి ద్రోహచింతకు తెగించినవారు పశ్చాత్తప్తులైనారు. ఇలాంటి ఘట్టాలు శాస్త్రిగారి జీవితంలో మరికొన్ని కూడా వున్నవి.

మెట్రిక్యులేషను పరీక్షకు చదువుతూన్నప్పుడే కాంగ్రెసుకిపోట్టు చదవడం తటస్థించింది శాస్త్రిగారికి. దేశపుస్థితికి ఒళ్ళు జలదరించింది. పట్టభద్రులై, ఉన్నతోద్యోగం సంపాదించవలెనన్న సంకల్పం హృదయంలో నశించిపోయి దేశారాధన చేయవలెనన్న ప్రతిజ్ఞ నెలకొన్నది. నాటినుండీ నేటివరకూ వీరు చేసిన నిరాడంబర దేశసేవ ప్రత్యేకమొక గ్రంథమవుతుంది. గ్రంథాలయోద్యమమూ, స్వదేశీ ఉద్యమమూ, మద్యప్రచారమూ, సంఘసేవా, జాతీయవిద్యాప్రబోధమూ—ఒకటేమిటి? విశాఖపట్నంజిల్లాలో సాగిన దేశహితైక కార్య మేది చెప్పవలసివచ్చినా శాస్త్రిగారిని మొదట చెప్పక తీరదు. సత్యాగ్రహసమరంలో జిల్లానియంతగా రెండుసార్లు కారాగృహవాసం అనుభవించారు శాస్త్రిగారు.

ఎంతటి కష్టాలలోనూ మందహాసం తొలగిపోదాయన పెదవుల నుండి. కష్టాలలో సుఖించడమంటే ఎరుగనే ఎరుగరు శాస్త్రిగారు. కనుకనే జీవితంలో ఏమాత్రం ఒడుదుడుకులు వచ్చినా తపడిపోయే నన్ను చూచి జాలిపడుతుంటారు.

తెనుగుభాషారాధకులలో శాస్త్రిగారిని చెప్పి మరొకరిని చెప్తాను. తెనుగుతనం గురించీ, తెనుగుబాస గురించీ సంభాషించేటప్పుడు ఒక క్రొత్తతేజస్సు ఆయన నేత్రాలనుండి వెలువడిపోతూ వుంటుంది. ఆ వేశంతో గొంతుక గద్గదికపడుతుంది. సంభాషణలో ఇంగ్లీషు పదమొక్కటి కూడా దొరలకపోవడం చూస్తే వారికి ఆంగ్లభాషాపరిచయమే లేదనుకుంటారు. ఇంగ్లీషు ఇంగ్లీషు మిళాయించి మాట్లాడే మన విద్యార్థులను చూచి ఆయన ఖేదపడనిరోజుండదు. ప్రపంచభాషలతో సమానస్థానం ప్రతిష్ఠించలేనా తెనుగుతల్లికి అని ఈనాడాయన కంటూన్న కలలు స్వప్నాలు. అందుకనే ఆయన అనేకభాషల్లో కృషిచేస్తున్నారు. భాషాతత్వశాస్త్రం వ్రాశారు. కవితాసమితికి అధ్యక్షతవహించారు. తెనుగుగుడి స్థాపించారు. జైల్లో సైతం కాలహరణం చేయక భారతభాషాసమితిని నెలకొల్పారు. తెనుగు స్వతంత్రభాష కాదనీ, తెనుగుకు ఉత్పత్తిలేదనీ, సంస్కృతమే తల్లిభాషనీ, వాగేవే మనపండితమ్మన్యులను కవిగారేనాడూ క్షమించలేదు.

సాధనసామగ్రి లేక తెనుగు ఉత్పత్తులు చూపడం విడిచిపెట్టమని మాన్యారణ్య్రాగ్రనిఘంటుకారులు ముచ్చుపదాలపీఠికలో వ్రాశారు. శాస్త్రిగారు ఉత్పత్తి, వ్యుత్పత్తులు చూపుతూ తెనుగు నిఘంటువును వ్రాయడానికి పూనుకున్నారు. ఉత్సాహంతో సాధనసామగ్రి చేర్చుకుంటున్నారు. అన్యభాషల సంపర్కం తెలుసుకుంటున్నారు. పల్లెపల్లెలనుండీ తెనుగుపద సముదాయం ఏరుకుంటున్నారు. పోషించడానికి మహారాజాలు లేరే అన్న అధైర్యమేమాత్రమూ లేదీ కార్యశూరునికి.

డిగ్రీలు లేనంతమాత్రాన తేరిచూడని ఈ తెనుగుదేశమే కాకపోయివుంటే కవిగారు చేస్తూన్న కృషి ఈపాటికే గమనించి శిరస్సుమీద పెట్టుకొని వుండేవారు. కానిండి. కాలమెన్నాళ్లు కళ్లుమూసుకుంటుంది?

ఇతరులను ఆశ్రయించకపోవడమూ, డిగ్రీలకూ, బిరుదులకూ దూరులై వుండడమూ, సత్యమును నిర్భయంగా ప్రకటించడమూ లోపాలని కొందరంటారు. ఒప్పుకుందాం.

స్వేచ్ఛాయిన వీరి మనుగడను గమనించీ ఉపదేశాలను గ్రహించి ఎందరో మంచిప్రవర్తనను అలవరచుకొన్నారు. మైత్రినిహ్యాది మినహాయిస్తే నియంతిలకుండవలసిన ఎన్నో లక్షణాలున్నాయి శాస్త్రిగారిలో.

పురిపండా అప్పలస్వామి

రెవ్యూ నిమిత్తం పుస్తకాలు పంపేవారు ఈసంగతి గుర్తించకోరుతాము

రెండు ప్రతులు వచ్చిన పుస్తకమే రెవ్యూ చెయ్యబడుతుంది. ఇకర్లచేతకూడా రెవ్యూ చేయిస్తాము. ఎలాంటి సందర్భంలోనూ పునర్విమర్శలు ప్రకటించము. ఇందుకు అంగీకరించలేనివారు పుస్తకాలు పంపవద్దు.

సంపాదకుడు

అనుకరణము

కృష్ణకుమారి గారు

లోకంలో సాధారణంగా పెద్దవారిని చూచి చిన్నవారు, గొప్పవారిని చూచి కొద్దివారూ, వారెలాగుచేస్తే తామూలాగు చేయడానికి ప్రయత్నించడం సర్వసామాన్యము. ఒకరు చేసినదాని నింకొకరు చేయుటకే 'అనుకరణ' మంటారు. ఇది సంస్కృతపదం. ఇంగ్లీషులో దీనిని Imitation అంటారని నే వ్రాయ నక్కరలేదు. తెలుగులో నాయెఱిగినంతవఱకు దీనికి సరియైన పదం దొరకక పోవుటచే సంస్కృతపదమునే వాడుతున్నాను. ఇలాగ అనుకరించేవారు 'అనుయాయులు' అనిపించుకుంటారు. ఆంగ్లంలో 'Imitators' అంటారు.



ఇక ఈ 'అనుకృతి' అనేది అంటురోగమని కొందఱితలంపు "ఇది పిచ్చికుక్క కాటువలె సాంక్రామికము" అని వారివాదము. 'కాదు, అనుకృతి చాలా దొడ్డగుణం, దానిలో నేర్పు సంపాదించుట కూడా ఒకకళే' అని ఇంక కొందఱివాదము. పరిశీలిస్తే రెండు వాదాలు సమంజసంగానే తోస్తాయి.

సృష్టి కిది సహజస్వభావం లాగ కన్పడుతుంది. మానవుని అనుకరిస్తూ. ఆమానవునకు మానవుడే పుట్టును. అలాగే జంతుజాలానికి జంతుజాలమే జన్మిస్తుంది. పక్షిగణానికి పక్షిగణమే ప్రభవిస్తుంది. ఇది అనుకరణము కాదూ? ఇంకొకటి చూడండి—కడచిన వర్షాకాలాన్ని రాబోయే వర్షాకాల మనుకరిస్తుంది. చైత్రంలో పూచి గ్రీష్మంలో కాస్తూన్న మామిడి ననుకరిస్తూ రాబోవు చైత్రంలో పూచిన మామిడి పూచి గ్రీష్మంలో కాస్తూంది. ఇలాగు చూస్తే అనుకరణము సృష్టిస్వభావ మనిపిస్తుంది.

ఇంకొకటి చిత్రము:—సృష్టికి ప్రతిసృష్టి! బ్రహ్మసృష్టికి విశ్వామిత్రసృష్టి గొప్ప అనుకరణము. స్వర్గానికే ప్రతిస్వర్గము త్రిశంకు స్వర్గము. మల్లిపూవులకు అడవిమల్లెలు, జాజులకు విరజాజులు, ఆవుకు గేదె, గుఱ్ఱమునకు గాడిద, మేకకు గొఱ్ఱె, లేడికి దుప్పి, మామిడికి జీడిమామిడి, చింతకు సీమచింత, నేతికి నూనె, పులికి చిరుత ... ఇల్లా గన్నో సృష్టికి ప్రతిగ విశ్వామిత్రసృష్టి కలసింది నేటి కాలంలో నోట్లకు దొంగనోట్లు సృష్టింపబడుతూన్నట్లు.

వాఙ్మయస్థితి చూద్దాము. వాఙ్మయమున కనుకృతి తప్పని సరిది. ప్రపంచవాఙ్మయాలన్నీ సామాన్యంగా ఒండొంటి ననుకరిస్తూనే ఉంటాయి. ఇది 'విధి' అని చెప్పలేము. సంస్కృత వాఙ్మయంలో వేదాలు, పురాణాలు, కావ్యాలు, నాటకాలు, ప్రబంధాలు అని ఒకక్రమం ఏర్పడింది. తెలుగులోనూ అంతే కాదూ? మొదట పంచమవేదమైన భారతం, ఆపైన భాస్కరాదులచే రామాయణాది పురాణాలూ ఆంధ్రీకరింపబడినాయి. ఆపిమ్మట కావ్యోత్పత్తి యైంది. అటుపైన గాని నాటకాలు పుట్టలేదు. ఆంగ్లవాఙ్మయంలో కూడా నాటకాలు కడపటికే పుట్టాయి.

అస లేకాలపు వాఙ్మయోత్పత్తి వికాసాలమీదనే ఆపైకాలపు వాఙ్మయోత్పత్తివికాసా లాధారపడి ఉంటాయి. అదొక శృంఖల(?) వంటిది. నిజంగా అగొలుసు తెగిపోతే, పూర్వోత్తర కాలికము లైన వాఙ్మయాలస్థితి తెలుసుకోవడం చాలా కష్టమైనపని. అల్లాటి వాఙ్మయానికి సరియైన ఫలితం దొరకడం కూడా అరుదే. ఏవిషయమైనా సరే—ఎడతెగకుండా జరుగుతూంటే, దానిఫలావసానాలు తెలుస్తాయి. నడుమ అఘాతాలు కల్గితే అంతే ఇక మనిఆగిపోతుంది. చూడండి— నన్నయ కాలంలోనె మంగళహారతి పట్టించుకోవలసినది భారతం. కాని నన్నయకవి చనిపోవడంచేత, అరచనోద్యోగము మళ్లీ రెండువందలయేళ్లకు గాని ముగింపు కాలేదు. ఇది అనుకరణము లేని లోపము. కాబట్టే, వాఙ్మయానికనుకరణము తప్పని సరిద్దినం అన్నాను.

కవులపట్ల మాత్ర మిది మహామారి లాగ కనబడుతూంది. మొదట్లో అది వారిలో 'కళ' లాగ కనబడినా, రానురాను గంగవెఱ్ఱిగా తెత్తి కెత్తికి బరువైంది. కవిలోకానికంతకీ 'బాణోచ్ఛిష్టం జగత్సర్వమ్' అని ఒక బిరుదు ఉండనే ఉంది. ఇదెంతవఱకు నిజమో ఎవరికెఱుక! కాని సూక్ష్మంగా పరిశీలన ముంటేనే కాని, అనుకృతి సాధ్యం కాదు. తా మెవరి ననుకరించవలె నని తెలుస్తారో, వారిలో తాము మున్ముం దైక్యము కావాలి. ఆతర్వాత కొన్నాళ్ళు విషయాన్ని అభ్యసించాలి. అప్పటికి కాని అనుకృతి పూర్తి కాదు. ఎంత అనుకరించినా, విషయం సొంతం కాకపోయినా, శైలీసాహచర్యంచేత విషయం సొంతంలాగ కనుపించడమే అనుకరణంలో కళ అనిపించుకుంటుంది. తిక్కనార్యు డాంధ్రీకరణ కర్తే యైనప్పటికీ 'కవిబ్రహ్మ' అనిపించుకొన్న దీమాత్రా న్ననుసరించే. నిజంగా ఆలోచిస్తే—అనుకరణం ఉంటేనే కాని సూక్ష్మత భాసింపనే భాసింప దేమో? కైత చెప్పవలె నంటే, ఏమాత్రమో పూర్వగ్రంథాలు చూడక తప్పదు. చూచినతర్వాత ఆ పూర్వులభావాలు కవికి తెలియకుండానే మొదట విధిపాటుగాను, పిమ్మట పొరపాటుగాను, వెనుక అలవాటుగానూ, కవిత్వంలో ప్రవేశిస్తాయి. తుట్టతుదకు అది మన గ్రహపాటుగా పరిణమిస్తుంది. కాని అది పరిమితమై వెనుక చెప్పినట్లు సొంత మనిపిస్తే 'కళ' ఔతుంది. అనుకరణము కవులలో కొమ్ములు దిరిగిన మహామహులకే తప్పలేదు. లోతుగా చూస్తే—నిజానికి వాల్మీకి ఒక్కడూను, హోమర్ ఒక్కడూ

నూ ఈయనుకరణంవారికి తప్పించుకుంటూ లేమో! కాళిదాసు వాల్మీకి ననుకరించినపట్లు లెన్నో ఉన్నాయి. కవిబ్రహ్మగారికికూడా వ్యాసుడే మూలమైనాడు. 'గొప్పకవి' అనిపించుకోవా లనే కోరిక కల ప్రతికవీ తిక్కనను శతసహస్రవిధాల అనుకరించాడు; అనుకరిస్తున్నాడు. శ్రీనాథుడు పెతనిలో ఉన్న భావనాపటిమను సాటు పడి పట్టుకున్నాడు. కళాపూర్ణోదయకర్త తిక్కనలోని కాల్పని కకళనే కైవసం చేసికొన్నాడు. పోతనార్యు డాతనిలోని భక్తి ప్రాభవాన్ని పుణికికొని పోతరించాడు. ఇక నాచనసోమనాథుడు నే నతని 'శిష్యుడను' అని చెప్పుకుంటూనే అతని గడుసుపోకడ లన్నిటినీ గడుసుతనంగా చేతికి చిక్కించుకొని, జాతీయతను సంగ్రహించాడు. అనంతామాత్యుడు తిక్కనను అనుకరించవలె నని పడినపాట్లన్నీ అతనిపాత్రంలో ప్రత్యక్షరంలోనూ ప్రత్యక్ష మౌతాయి. శ్రీనాథుడు సంప్రథమ మంటూ ఏడ్పుకి శ్రీకారం చుట్టాడు. ముక్కుతిమ్మన్న అందుకొని ముద్దుగా సాగించాడు. పెద్దన పెద్దపెట్టున అలపించాడు. అందరినీ చూచి ఏమీ తోచక చెయ్యడాని కింకేదీ లేక అఖరికి భట్టుమూర్తి కావురు మన్నాడు. భట్టుమూర్తి ఏడ్పుకి ప్పేరికి తాళంవేస్తూ తిక్కనకవులు, "శివుడుం దాండవమాడ, నాడెడ పిశాచి భూత భేతాళముల్" అన్నట్లు, చాలమంది తైతక్కలాడినారు, ఈ కాలంలో అధికారులమాటలకి మంచీ చెడ్డా ఎంచకుండా అనధికారులు తాళంవేసి తైతక్కలాడినట్లు. కాళిదాసుకాలమున 'కళ'గ పరిగణింపబడిన అనుకృతి భట్టుమూర్తి పాలనలో మాత్రమంతిమై జగ్గైనది. ఏనాడో, ఏతిక్కనకో— భారతం జగద్ధారకం కనుక—హరిహరనాథుడు కలలో కనబడి భారతం చెయ్యమని చెప్పినాడు. అది మొదలు అఖరికి అప్పకవి వరకు కూడా ప్రతికవికీ దేవుడు కలల్లోనూ, కళ్లల్లోనూ కనబడి గ్రంథరచనకి, ప్రోత్సహించడమే. (అప్పకవియం ఎవరినీ ఉద్ధరించే ఒలేదుగా) ఇంతవి చూ... కాబోలు—అంగ్లకవి ఓస్కార్ వైల్డ్ "అనుకరణ మంతరించినవాడే కళ యవతరించును" Where Imitation ends, there Art Bigins) అని నుడివినాడు. అంతేందుకు? కళాపూర్ణోదయం, పల్నాటివీరచరిత్ర, ఇల్లాలి వేపదో తప్పిస్తే ... ప్రబంధవాఙ్మయంలో సంస్కృతాన్ని అనుకరించని పుస్తకాలే?

అనుకరణము మొగమెత్తింది కనుకనే అధునిక యుగంలో నవ్యత కనబడుతూ భావకవిత్వం బయలుదేరిం దన్నారు. ఇదిమాత్రం మిగ్లీషున కనుకృతి కాదా?' అని చిన్న శంక! భావకవిత్వం కూడా అనుకరణదేవతపాలనలో పెరిగిం దేమో నని సందేహం! ఏమంటారా? సాధారణంగా చాలామంది ప్రణయతోరణాలు కట్టి కోకిలా లాలపించినవారే. ఒకరు కన్నిటికెరటాలలో తలమునకలై కొట్టుకపోతూంటే, ఇంకొకరిని కన్నీటిజల్లు ముంచివేస్తుంది. ఈ వేళ ఒకకవి పెంకమీద పద్యం చెపితే, రేపటికి చిల్లపెంకు మీద ఇంకోపద్యం బయలుదేరుతుంది, పాయసవర్తకుడు ఉప్పు ఉందంటే, ఇరుగువర్తకుడు పోటీకి పప్పు కూడా ఉన్న దని అరిచినట్లు. ఇంకా చూడండి 'కృష్ణపక్షము' పుట్టి ప్రచారం సాగిస్తూంది వెంటనే దాన్ని రూపుమాపడానికి 'శుక్లపక్షము' పొడుచుకువచ్చింది. దీనిని అనుకరణపుపోటీ అనక తప్పదు.

అనుకరణంలో కొన్నిగుణాలు విశిష్టంగా కన్పడుతున్నాయి అనుకృతికర్తలు తమకు మూలమైన వారిని మించడం ఒకటి, వారి ననిపింపజేయడం ఒకటి. 'శారద'ను చూచి భారతి బయలుదేరింది. బయలుదేరిన 'భారతి' 'శారద'కు స్వస్తి పలికింది. 'హిందూసుందరి'ని చూచి గృహలక్ష్మి వెలసింది. గృహలక్ష్మిధాటీ కాగలేక హిందూసుందరి గుంటపూలు పూస్తూంది. 'వినోదిని'ని వెక్కిరించి 'చిత్రగుప్త' సింగారించుకొంది. 'చిత్రగుప్త'ను చీదరించి 'నవ్వులతోట' పువ్వులు పూచింది. ఇదంతా పులిని చూచి నక్క వాతపెట్టుకోవడం లాటిది.

భాషావిషయమై చూద్దాము—వాఙ్మయములో లాగే భాషలకు కూడా అనుకరణము సాజముగానే ఉంటుం దేమో నని తోస్తుంది. అన్నిభాషలకీ లేకపోయినా కొన్నిభాషలలో ఉండడం మనం చూస్తూనే ఉన్నాము. 'ఇండోయూరోపియన్, ఇండోజర్మాని ఫినోఉగ్రియన్ మున్నగు భాషాకుటుంబా లీయనుకృతివల్లనే ఏర్పడ్డాయి. జన్యజనకభావానికి వ్యాఖ్య చేస్తే తేలే ఫలితం అనుకరణమే. తెలుగు సంస్కృతజన్య మని కొన్నాళ్ళు వాదించారు అంటే, సంస్కృతాన్ననుకరిస్తుం దని తాత్పర్యార్థము. ద్రావిడజన్య మని మరొక వాదం. కథలో పిట్టకథలాగ దీనిలో ఇంకో చిత్రం. పాశ్చాత్యుల కితరప్రపంచం తెలియనపుడు, భాషలకన్నిటికి 'హిబ్రూ' భాషే తల్లిభాష అన్నారు. జనులందఱు తలలూచారు. కాని హిందూదేశపుగాలి కొట్టినవెనుక హిబ్రూభాషకు తల్లిభాష వేఱే ఉన్న దన్నారు. జనులంతా ఔనంటే ఔనన్నారు. అల్లాగే నన్నయదగ్గఱనుంచి కూడా తెలుగు ప్రాకృత—సంస్కృతజన్య మని వాదు పడింది. జను లలాగే త[illegible]స్తు అన్నారు. నడుమ కాల్డువెల్ పండితుడు "తెలుగు ప్రాకృతజన్యము కాదు ద్రావిడభాషాజన్య" మని ఒకవాదము పెట్టాడు. జను లంతా ఆ వాదాన్ని సైతం మెచ్చుకున్నారు. అనుకరణమాహాత్మ్యము! ... వడా, పాలు తాగుతావా! అంటే 'ఊ' అంటాడు. పప్పువిస్తం తింటావా అంటే 'ఊ' అంటాడు. అల్లాగే ఉంది ఈ వరస!

ఇంకా లోతుకు వెళ్లితే, ఇంకోవిషయం తట్టుతూంది. అధునిక యుగంలో తెలుగు ముందు ఆంగ్లాన్ని బాగా అనుకరించినది. ...లకు పదాలనే చేర్చుకొన్నది. కవిత్వపుపోకడ అనుకరించి 'Lyric Poetry' ని అనుకరించినదే కదా భావకవిత్వము! ఇం... రాజభాష కాబట్టి ఈఅనుకరణదాస్యము తప్పలేదు మనకు. ...టితో అగితే బాగానే ఉండును—కాని నడుమ హిందీయుద్యమ 'సర్వము హిందీ ననుకరించాలి' అని ప్రముఖులే పంతం పట్టిన గృహభాష, వృత్తిభాష, వ్యావహారికభాష కూడా హిం...

కావలెనట! చూడండెంత న్యాయంగా ఉందో? ఇంతకీ మూలం తెలిస్తే చిక్కు విడిపోతుంది. గాంధీగారు "స్వరాజ్యము వచ్చినపుడు హిందీ రాష్ట్రభాష అవడానికవకాశాలున్నాయి, కాబట్టి అందరూ తమ దేశీయభాషలతోబాటు హిందీని కూడా ఆదరించవలెను" అన్నారు. "హిందీ నభ్యసించండి" అనే తోక పట్టుకుని దేశభాష నణచి చంపి హిందీ నభ్యసింపజేసి, నేల విడిచిన సాము చేస్తూ వెఱ్ఱి పనులు చేస్తున్నారు అత్యంత దేశభక్తిపరాయణులూను, అత్యధిక మాలన్యాదయులూను అయిన ప్రజలు! ఇది అనుకరణం తడాఖా కాదూ! 'మూచి రమ్మంటే, కాల్చి వచ్చినాడు' అనే సామెత వల్లాంటి గ్రుడ్డిఅనుకరణాలకే చలామణీ అవుతుంది.

సాంఘికంగా చూచినా, అనుకరణప్రభలే వెలిగిపోతున్నాయి. పూర్వకాలంలో మహమ్మదీయులకు భయపడి ముదితలకు ముసుగులు పెట్టారు. ఇప్పుడు మహమ్మదీయభయం తీరినప్పటికీ, అనుకరణప్రభావమువలన ముసుగులు మూఅపడలేదు. మొదట ఏకైక ఘోషా తర్వాత మేకై బిగిసి ఘోషపెట్టుతూవుంది. బాల్య వివాహ లేపాపకాలంలో బయలుదేరినాయో కాని, ఒకరిని చూచి ఇంకొకరు గ్రుడ్డెద్దు చేలబడ్డట్లందఱు బాల్యవివాహాలు చేసేవారే. రాజా రామమోహనరాయలు మున్నగు సంస్కర్తల ఉపదేశం విని వారి ననుకరించి కొందఱు బాల్యవివాహాలు విసర్జించినారు. ఆ మహాసనాతనంలోనుంచి ఒక్క ఉరుకురికి ఈ మహాసంఘసంస్కరణలోకి దుమికారు ప్రజలు! మాలవాళ్లను చూస్తేనే సచేలస్నానం చేసే రోజులు కొన్ని గడిచాయి. వాళ్లను తాకితే నాలుక తెగగోసుకొని ప్రాయశ్చిత్తాలు చేసుకొనేవారు. ఆ అచార మేమైనదో చెప్పలేము. గాంధీమహాత్ముడు "మాలవాళ్ళూ మనమూ భాయీభాయీలము, మనలో విభేదా లుండరా" దని శంఖం పూరించాడు. అంతే అనుకరణప్రభావంవల్ల అస్పృశ్యులు పట్టిన సనాతనాచారాన్ని పీక నొట్టుకొన్నారు, తిట్టుకొన్నారు. కాని చివరికి గాంధీని విధిగా అనుసరింపవలసివచ్చి హరిజనులతో సాబంతి బూజంబంతు లాడుతున్నారు. ఇట్లే విధవావివాహాల విషయాల్లో కూడా ఒకమాదిరి పరంపరానాన్యాయ్యము కనబడుతూంది.

ఇంక రాజకీయరంగానికి కూడా అనుకరణావస్థ తప్పలేదు. ఇకని లోక మెఱుగనంతవఱకు జనులంతా విదేశవస్త్రాలే ధరించారు. గాంధీజీ ప్రచారకుడై "స్వరాజ్యసాధనకు స్వదేశవస్త్రధారణమే పరమసాధనము" అని ఉద్ఘోషించినాడు. గడ్డకొట్టిన ప్రవాహంగా జనసామాన్యమంతా స్వదేశీ ధరించి దేశోద్ధారకులనిపించుకొన్నారు—కొన్నాళ్లు మాత్రమే—తత్త్వం తెలిసి చేసేవారు తక్కువే ఉంటుంది. జనులకిక వీధినాటకంలో తెరచెట్టుక్రింద నిలిచిమసలిదానివలె. కాబట్టే అది మూణ్ణాళ్లముచ్చటైనది. తత్త్వం తెలిసే స్వదేశీబట్టలు కట్టితే తాటాకుమంటలాగ అమితంగా రాజుకొని, బిగి, ఆ ఆటోపమూ పోయి మళ్ళీ మామూలుగా ఎందుకు విదేశవస్త్రధారులే మిగులుతారు? తత్త్వం గ్రహించి కట్టిన వారెవ్వరు లేకపోలేదు సుమండీ!

ముఖ్యంగా మెచ్చుకొనవలసినది నాగరకతానుకరణం! ఈ రోజుల్లో బెంగాలీవాళ్లు లోలకులు పెట్టినట్లు ఏ ఫోటోలో ఐనా కనబడితే చాలు, రేపటి కవి మనబిడ్డ చెవిని గ్రేళ్లాడవలసినదే. సినిమా విదూషకుని చెవికి వట్టిరింగులు తగిలించుకోవడం చూచి ఈనడుమ కొందరు స్త్రీలూ పురుషులూ కూడా అపదతిననుకరించారు. ఇంక ఏ సినిమా నటిని చూస్తే ఆ సినిమానటివలె ఉండవలెనని ప్రయత్నం! సన్నటి వాళ్లనందఱూ మెచ్చుకుంటున్నారని ముప్పూటా నిరశనవ్రతం పట్టైనా సన్నం కావాలని ప్రజలప్రయత్నం! దైవదత్తమైన శరీరాన్ని కూడా అనుకరణపిశాచి కప్పగిస్తున్నారు. ఇక స్నో, పౌడర్ల మాట చెప్పడం తుపాహాననము. సాటివాడు తొడ కోసుకుంటే, నేను మెడకోసికొంటా ననే రీతిగా అనుకరిస్తున్నారు.

ఈసందర్భంలో ఒక గాథ జ్ఞాపకం వస్తూంది. పూర్వం మెప్పుకో ఒక ఫ్రెంచిదొర తన మెడమీద లేచిన కురుపునకు కట్టుకోవలసి వచ్చి గుడ్డపేలిక చుట్టితే అందానికి కొఱంత అని పట్టుకుమూలొకటి శృంగారంగా ముడివేసుకొన్నాడు. అది చూచి అది పిలాసానికి లాంఛనమనుకొని జనులంతా తమ మెడలకి రంగురంగుల గుడ్డపేలికలను వింతవింతగ ముడులువేసికొని "నెక్ టై" అని పేరు పెట్టారు. అప్పటినుండీ అది నాగరకతాచిహ్నమైపోయి అందఱూ 'అజాగళు' అవుతున్నారు.

వంతునకు గంతు వేయుడు మీ అనుకరణానికి లోబడే. 'మరాళ దుఃఖానికి నేటు' అనే సామెత పుట్టడానికీ అనుకరణ మొకకారణము. ఎవరైనా ఏదైనా ఘనకార్యం చేసి దానికి తగినఫలం పొందితే వాళ్ల ననుకరిస్తూ ఇంకొక రాపనే చేసీ కూడా ఆఫలం పొందలేకపోతారు. అప్పుడందఱూ 'మరాళ దుఃఖానికి మూలం' అంటారు—ఒకప్పుడు పరీక్షలహాలులో ఒకవ్యక్తి తన మస్తులలో జవాబులకాగితం ఒకటి తెచ్చుకొని అదంతా పరీక్షలో వెళ్లి వ్రాసినదట! అది చూచి ఇంకొకవ్యక్తి అనుసనాడు తన అరికాలిలో జవాబులు వ్రాసికొనివచ్చి కాపీ చేసిందట. అవ్యక్తి చేసిన పుణ్యంకొద్ది ఆపని వాచర్ కళ్లబడి అవ్యక్తిని 'డిస్మిస్' చేశారట!

భోజనసమయంలో అనుకరణపద్ధతి బాగా ఉపకరిస్తుంది. వెలమవారిలో పంక్తికి మొదట్లో ఒక వృకోదరుని కూర్చోబెడతారు. అవృకోదరు డేది కావాలంటే, తక్కినవారు కూడా అదే కావాలని సిగ్గు విడిచి పుష్టిగా భోజనం చేస్తారు. లోభియైనవాడు ఒక మందభోజిని బంతికి మొదట కూర్చోపెట్టుతాడు. వాని ననుసరించి మిగిలినవారు కూడా మందభోజులే ఔతారు. యజమానికి ఖర్చు తగ్గుతుంది. ఏమి! అనుకరణమాహాత్మ్యము?

'అక్కన్న మాదన్న లందల మొక్కితే, పాటికి సొప్పచెరువుగ బెట్టిక్కినా' యన్నట్లు, అనుకరించలేక చిక్కబోయేవారూ, ఏదో అనుకరించి కసితీర్చుకొనేవారు కూడా ఉంటారు. వెనుక 'వాసిరెడ్డి వేంకటాద్రినాయుడు కాసులతో తులాభారం తూగితే, కరణ్ణ కామక్క పుచ్చవంకాయలతో తులాభారం తూగినా

డట!" అనుకరించడానికి తులాభారం తూగడమే ప్రధానమైనది కాని. అందులో న్యూనతాధిక్యాలు పరిగణింపబడలేదు. అనుకరణ వ్యామోహ మిల్లాగే ఉంటుంది.

నాటకా లన్నీ అనుకరణాలే కాదూ ? ఎన్నడో కడచిపోయిన దుష్యంతాదుల ననుకరిస్తూ నటకులు సామాజికులకు సత్య మనే భ్రాంతిని కలిగిస్తున్నారు. దుష్యంతపాత్రధారి తనకు చేతనైనంత వఱకూ నిజదుష్యంతుని అనుకరించి తీరాలి. లేకపోతే సామాజికులకు రససిద్ధి లేనే లేదు. కాబట్టే అభినవప్రహ్లాద, అభినవబాలగంధర్వ, కలియుగభీమ మొదలైన అనుకరణపుబిరుదాలు కనపడుతున్నాయి. ఈబిరుదులు నటకులకే కాదు, తక్కినవారిలో కూడా కనపడుతూంది. "ఆంధ్రచక్రవర్తి, ఆంధ్రభీష్మ, కలియుగద్రోణాచార్య, దానకర్ణ" మొదలైనవి.

పెళ్లిళ్లలోకూడా ఈ అనుకరణము కనబడుతూంది. కావుననే పెళ్లికొడుకు ననుకరిస్తూ తోడుపెళ్లికొడుకు, పెళ్లికూతురికి తోడుపెళ్లికూతురు బయలుదేరినారు. తద్దినాలలో కూడా ఈఅనుకరణం తప్పిన దయింది. లేకపోతే, 'తద్దినం పెట్టేవాడి తమ్ముడులాగ 'ఊమా' అంటాడు' అన్న సామెత ఊరికే పుట్టిందా ?

అనుకరణ మనేదే లేకపోతే సృష్టి పరిణామము లేక, సర్వకాలమూ ఒక్కతీరునే ఉండవలసివస్తుంది. శిశువు ఎదుగూబొదుగూ లేక ఎల్లకాలమూ శైశవావస్థలోనే ఉంటుంది. శిశువు తనఅవ్యక్తదశలో తనచుట్టూ ఉన్న ప్రతివస్తువునూ, ప్రతివిషయాన్నీ అత్యంత సునిశితబుద్ధితో గమనించి అనుకరిస్తూ ఒకమహాప్రకృతిశాస్త్ర పరిజ్ఞాతవలె, చారిత్రక పరిశోధకునివలె పరిశీలిస్తూఉంటూ డని పదార్థతత్త్వవేత్తలు (Psychologists) పలుకుతారు. మానవుడు తనశతసంవత్సరాల ఆయుఃపరిమితిలోనూ, తాను భూపతనమైన మొదటి ఒక్కసంవత్సరంలో సముపార్జించిన అనుభవాన్నీ తక్కిన 99 సంవత్సరాలలోనూ సంపాదించిన అనుభవాన్నీ త్రాసులో వేసి తూస్తే, మొదటి సంవత్సరంలోని అనుభవంవైపుకే ముల్లు మొగ్గుతుం దని తత్త్వశాస్త్రజ్ఞులు చెప్పుతారు. దీనివలన తేలిన సారాంశ మేమిటంటే, శిశువులు తమచిన్నతనంలో తమచుట్టూ ఉన్నవారిచేష్టలూ, హావభావాలూ, విలాసవిభ్రమాలూ, జాగరూకతతో అనుకరిస్తారనీ, వారికీఅనుకరణజ్ఞానం లేకపోతే వారికి పురోభివృద్ధి ఉండ దనీ బుజువౌతుంది.

ఇలాగే ప్రభువును ప్రజలు అనుకరించాలి. "యథా రాజా తథా ప్రజా" అన్నారు. ప్రభువు కూడా ప్రజల ననుకరించాలి. సామరస్యాన్ని కలుగజేసే ఈ అనుకరణరహస్యం తెలియకపోతే రాజ్యం సుభిక్షంగా ఉండదు. ఒకఇంట్లో యజమానిని ఇంటివారంతా అనుకరిస్తారు. లేకపోతే గృహచ్ఛిద్రాలు పెరిగిపోతాయి. అల్లాగే భార్య భర్తని, భర్త భార్యని నీడల్లాగ అనుకరించాలి. "అనుకృతి లేని దాంపత్యమూ, అనుశ్రుతి లేని పాటా, అనుపానము లేని వైద్యమూ ఒక్కలాగే ఉంటాయి." అని సామెత కూడా. విదేశాలకి నలుగురితో వెళ్లినప్పుడు వాళ్లందఱూ ఒకరి నొకరు విడువకుండా అనుకరించాలి. లేకపోతే చాల చిక్కులు పడవలసివస్తుంది.

ఈఅనుకరణ మనేది మనుజాలలోనే కాక జంతువులలోనూ కన్పడుతూంది. కోతి ముమ్మూర్తులా మనుష్యుని అనుకరిస్తుంది. పక్షులెప్పుడూ గుంపు విడువకుండా ఒండొంటి ననుకరిస్తాయి. మేతకు వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు కూడా ఈఅనుకరణం వానిలో కనబడుతుంది. చీమలు గుంపుగా ఉండడమే కాకుండా, తమ నడకలో సైతము తనవెంచీమ ననుకరిస్తూ ఆచీమ నడచిన వంకరలలోనే తాను కూడా నడుస్తుంది. పశువులు కూడా మందలు విడువవు. గొఱ్ఱెల అనుకరణము అన్నిభాషల్లోనూ సుప్రసిద్ధమైన న్యాయముగా చెప్పబడి రూఢమై ఉండిపోయినది. 'గొఱ్ఱెదాటు' 'గడ్డరికాప్రవాహన్యాయమ్' నిజంగా పశుపక్ష్యాదులలో ఈఅనుకృతి లాభదాయకమే.

గ్రామాఫోన్ మనుష్యులకంఠాన్ని అనుకరిస్తూంది. దానికే మనుష్యులు మళ్లీ అనుకరిస్తారు. మనుష్యులని, తదితరధ్వనులనీ అనుకరిస్తూ 'ఇమిటేషన్ ఆచార్యులు' బయలుదేరినారు. ఆచార్యులవారి నిజనామము తెలియకపోయినా, వారి మారుపేరుతోనే వ్యవహారం జరిగిపోతూంది. ఈఇమిటేషన్ఆచారిని అనుకరించి మరికొందరు, ఇమిటేషనాచార్యులు కాపీ దిగారు. దానానుదాను అన్నట్లు, సిల్కును చూచి ఇమిటేషన్ సిల్కు పుట్టింది. వజ్రానికి కాపీగా ఇమిటేషన్ డైమండు దిగింది. దీనివలన లాభమా! నష్టమా! అంటే, రెండూ లేవు. రెండూ ఉన్నవి.

ఇలాగ చూస్తే ప్రతివిషయములోనూ అనుకరణము కనబడుతూనే ఉంటుంది. దేవతలకే తప్పలేదు ఈఅనుకరణముపాట్లు. సృష్టికర్త బ్రహ్మ తనకాంతామణిని సరస్వతీదేవిని మాటలో మాటకలిపి ఆమెను వాక్కున ధరించాడు. పాలనాధికారి విష్ణుమూర్తి నేను మాత్రం తక్కువవాడనా అని తన భార్యామణి లక్ష్మీదేవికి వక్షస్స్థలమే కాపురంగా ఇచ్చేశాడు. నీకన్న తక్కువ తిన్నదెవ్వ డెవ డని లయకర్త పరమశివుడు ఒకభార్యకి పార్వతికి సగంశరీరమూ ధారపోసి, ఇంకోసతిని గంగని నెత్తికెక్కించుకున్నాడు. త్రిమూర్తులకే ఈతిప్పలు తప్పనప్పుడు, మానవు లేపాటివారు! ఇంతా చేస్తే 'మెత్తనివారిని చూస్తే మొత్తబుద్ధి' అన్నట్లు, ఆంధ్రులు మాత్రము అనుకృతిలో దిట్ట అని ఒక ప్రతీతి మిగిలింది. ఈఅనుకరణమహాసముద్రంలో ఆంధ్రుల అనుకరణం ఒకగట్టులాంటిది. సృష్టిస్వభావ మేమో అనిపించే ఈఅనుకరణానికి ఆంధ్రుల నొక్కరినీ గురిచేయడం తగవు కాదు.

ఇంకా వ్రాస్తే, ఈవ్యాసం కూడా దేనికో అనుకరణ మంటారేమో! ఇక సెలవు.

౧

J. Ramayya Pantulu

Muktiswaram
East Godavary
6 జూలై 1935

మహారాజశ్రీ ప్రబుద్ధాంధ్ర పత్రికాధిపతిగారికి—

అయ్యా,

తాము పంపిన జూను నెల ప్రబుద్ధాంధ్రపత్రిక సంచిక చేరినది. కృతజ్ఞతాపూర్వకముగా నందుకొన్నాఁడను. ఆపత్రికలో నాపేరు గల శీర్షికతో మీరు ప్రకటించిన వ్యాసమును జదివినాఁడను. అందొకచోట నేను సర్కారుద్యోగములో నున్న కాలమందు అనేకసంపన్నులతోడను జమీందారులతోడను నాకుండిన "సని పరిచయం స్నేహం వారిమీద తిరుగులేని పలుకుబడి" వీని మూలముగా, ఆంధ్రసాహిత్యపరిషత్తునకు ధనమును నేను సంపాదించితినని వ్రాసినారు. ఇది యంతయు నయథార్థము. ఆంధ్రసాహిత్యపరిషత్తునకు ధన మిచ్చినవారు వారికిఁ గల (ఎవరికి గల?) మాతృభాషాభిమానముచే నిచ్చిరి గాని నాకు వారిమీఁదఁ దిరుగులేని పలుకుబడి యుండియుండలేదు దానిమూలమున వారిచ్చియు నుండలేదు. మీరు వ్రాసిన వ్రాఁత ద్రవ్యదాతల మాతృభాషాభిమానమునకును, ఔదార్యమునకును గళంకము గలిగింపఁ దగినదిగా నుండుటచేత నేనిట్లు వ్రాయవలసి వచ్చినది.

నేను రచియించిన శతకము ముక్తీశ్వరశతకము గాని శ్వరశతకము గాదు.

మీ వ్యాసములో నయథార్థములైన విషయములు కొన్ని గలవు. కాని వానిని ఖండించుట ప్రస్తుత మావశ్యకము గావున మానితిని.

నిని మీపత్రికయందుఁ బ్రకటింపవేఁడెదను.

చిత్తగింపవలెను
జ. రామయ్య

(రామయ్యపంతులుగారు, ఈవుత్తరం, కేవలమూ "జవాబిచ్చితీరా" లన్న పట్టుదలతో రాసినట్టు కనబడుతుంది. దీని అవశ్యకం యెంతమాత్రమూ లేదు. అయినా వారు కోరడంవల్ల ఈజాబు ప్రకటిస్తున్నాను.........ఆంధ్రసాహిత్యపరిషత్తుకు భూరివిరాళాలిచ్చిన వారికి మాతృభాషాభిమానం లేదని కాని, వుండినా అది పరిమితం అని కాని నేను చెప్పబూనుకోలేదు. పైగా అది అపారమే కాక అద్వితీయ మని కూడా నేను గుర్తించి వున్నాను. వారియెడల భాషావాఙ్మయసేవకులు చూపవలసిన కృతజ్ఞత కూడా నాలో తక్కువగా లేదు; కాని వున్నదల్లా యేమిటంటే—రామయ్యపంతులుగారికి వున్న పాండిత్యం వంటి పాండిత్యం అనేకమంది కుంది. ఆంధ్రసాహిత్యపరిషన్నిర్మాణం కాకపోయినా అలాంటి సంకల్పాలుండి, తత్సాఫల్యంకోసం పని చేస్తూ వున్నవారనేకు లున్నారు; కాని వారు వెళ్లి అడిగితే అభూరివిరాళదాతలు రామయ్యపంతులుగారి చేతిలో పెట్టినంతటి విరాళా లిస్తారా? రామయ్యపంతులుగారిలో వారికొక శక్తి కనపడింది. దాంతో విశ్వాసం కలిగింది. పంతులుగారు అడిగితే లేదనలేని మొగమాటం కూడా ఏర్పడింది. వీటికి తమ మాతృభాషాభిమానం తోడ్పడింది. ఇన్ని కలిగా యిక్కడ. నేను చూపించదలచిన దిదీ. ఎవరిని న్యూనతపరచా లని నావుద్దేశం కాదు. ఆంధ్రభాషావికాసానికి భూరివిరాళా లిచ్చేవారూ, భాషాసేవ చేసేవారూ మనలో చాలా తక్కువమందే వున్నారు. వారికి కళంకం కలిగించి నేను చెయ్యగల భాషాసేవ యేమీ లేదు. కాని సాహిత్యపరిషత్తు పత్రికలలు చేసివుంది. రామయ్యపంతులుగారిలో నిర్మాణశక్తి గాని నిర్వహణసామర్థ్యం నాకేమీ కనపడ్డం లేదు. తెనుగుభాషకు ఆంధ్రసాహిత్యపరిషత్తు ద్వారా కలగవలసిన వికాసం చాలా నిలిచిపోయివుంది. ఇది నాకు ఆవేదన కలిగించింది. నాకు అవ్యాసం రాయడానికి గల వుద్దేశమూ, కారణమూ యివీ. మరో దుశ్చింతగాని, దురభిప్రాయత్నంగాని లేవు..............రామయ్యపంతులుగారు రాసింది శరశ్చరశతకం అని విన్నాను. అది కాదనీ, ముక్తీశ్వరశతక మని వారు చెబుతున్నారు. ఈవాక్యం నేను దిద్దుకుంటున్నాను..............ఈ స్వల్పవిషయాలు ఎత్తిచూపిన రామయ్యపంతులుగారు నావ్యాసంలో అయథార్థాలయిన విషయాలు మరికొన్ని వుంటే వాటినెందుకు చూపించారు గారో తోచడం లేదు. మరొకప్పుడయినా సరే నావ్యాసంలో తప్పు లున్నాయని చూపిస్తే నేను దిద్దుకుంటాను. ఏమీ తొందర లేదు. సుబ్రహ్మణ్యశాస్త్రి)

౨

ప్రబుద్ధాంధ్ర పత్రికాధిపతులకు—

అయ్యా,

"జయపురాధీశుని ఆవేదన" అన్న శీర్షిక క్రింద ప్రబుద్ధాంధ్ర జూలై సంచికలో మీరు వ్రాసిన వ్యాఖ్యానము

డట!" అనుకరించడానికి తులాభారం తూగడమే ప్రధానమైనది కాని. అందులో న్యూనతాధిక్యాలు పరిగణింపబడలేదు. అనుకరణ వ్యామోహ మిల్లాగే ఉంటుంది.

నాటకాలన్నీ అనుకరణాలే కాదూ? ఎన్నడో కడచిపోయిన దుష్యంతాదుల ననుకరిస్తూ నటకులు సామాజికులకు సత్య మనే భ్రాంతిని కలిగిస్తున్నారు. దుష్యంతపాత్రధారి తనకు చేతనైనంతవఱకూ నిజదుష్యంతుని అనుకరించి తీరాలి. లేకపోతే సామాజికులకు రససిద్ధి లేనే లేదు. కాబట్టే అభినవప్రహ్లాద, అభినవబాలగంధర్వ, కలియుగభీమ మొదలైన అనుకరణపుబిరుదాలు కనపడుతున్నాయి. ఈబిరుదులు నటకులకే కాదు, తక్కినవారిలో కూడా కనపడుతూంది. "ఆంధ్రచక్రవర్తి, ఆంధ్రభీష్మ, కలియుగద్రోణాచార్య, దానకర్ణ" మొదలైనవి.

పెళ్ళిళ్లలోకూడా ఈ అనుకరణము కనబడుతూంది. కావుననే పెళ్లికొడుకు ననుకరిస్తూ తోడుపెళ్లికొడుకు, పెళ్లికూతురికి తోడు పెళ్లికూతురు బయలుదేరినారు. తద్దినాలలో కూడా ఈఅనుకరణం తప్పిన దయింది. లేకపోతే, 'తద్దినం పెట్టేవాడి తమ్ముడులాగ 'ఏమా' అంటాడు' అన్నసామెత ఊరికే పుట్టిందా?

అనుకరణ మనేదే లేకపోతే సృష్టి పరిణామము లేక, సర్వకాలమూ ఒక్కతీరునే ఉండవలసివస్తుంది. శిశువు ఎదుగూబొదుగూ లేక ఎల్లకాలమూ శైశవావస్థలోనే ఉంటుంది. శిశువు తనఅవ్యక్తదశలో తనచుట్టూ ఉన్న ప్రతివస్తువునూ, ప్రతివిషయాన్నీ అత్యంత సునిశితబుద్ధితో గమనించి అనుకరిస్తూ ఒకమహాప్రకృతిశాస్త్ర పరిజ్ఞాతవలె, చారిత్రక పరిశోధకునివలె పరిశీలిస్తూఉంటాడని పదార్థతత్త్వవేత్తలు (Psychologists) పలుకుతారు. మానవుడు తనశతసంవత్సరాల ఆయుఃపరిమితిలోనూ, తాను భూపతనమైన మొదటి ఒక్కసంవత్సరంలో సముపార్జించిన అనుభవాన్నీ తక్కిన 99 సంవత్సరాలలోనూ సంపాదించిన అనుభవాన్నీ త్రాసులో వేసి తూస్తే, మొదటి సంవత్సరంలోని అనుభవంవైపుకే ముల్లు మొగ్గుతుం దని తత్త్వశాస్త్రజ్ఞులు చెప్పుతారు. దీనివలన తేలిన సారాంశ మేమిటంటే, శిశువులు తమచిన్నతనంలో తమచుట్టూ ఉన్నవారిచేష్టలూ, హావభావాలూ, విలాసవిభ్రమాలూ, జాగరూకతతో అనుకరిస్తారనీ, వారికీఅనుకరణజ్ఞానం లేకపోతే వారికి పురోభివృద్ధి ఉండ దనీ బుజువౌతుంది.

ఇలాగే ప్రభువును ప్రజలు అనుకరించాలి. "యథా రాజా తథా ప్రజా" అన్నారు. ప్రభువు కూడా ప్రజల ననుకరించాలి. సామరస్యాన్ని కలుగజేసే ఈ అనుకరణరహస్యం తెలియకపోతే రాజ్యం సుభిక్షంగా ఉండదు. ఒకఇంట్లో యజమానిని ఇంటివారంతా అనుకరిస్తారు. లేకపోతే గృహచ్ఛిద్రాలు పెరిగిపోతాయి. అల్లాగే భార్య భర్తని, భర్త భార్యని నీడల్లాగ అనుకరించాలి. "అనుకృతి లేని దాంపత్యమూ, అనుశ్రుతి లేని పాటా, అనుపానము లేని వైద్యమూ ఒక్కలాగే ఉంటాయి." అని సామెత కూడా. విదేశాలకి నలుగురితో వెళ్లినపుడు వాళ్లందఱూ ఒకరి నొకరు … కుండా అనుకరించాలి. లేకపోతే చాల చిక్కులు పడవలసివస్తుంది.

ఈఅనుకరణ మనేది మనుజులతోనే కాక జంతువులతో … కన్పడుతూంది. కోతి ముమ్మూర్తులా మనుష్యుని అనుకరిస్తుంది. ప… లెప్పుడూ గుంపు విడువకుండా ఒండొంటి ననుకరిస్తాయి. మే… వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు కూడా ఈఅనుకరణం వానిలో … బడుతుంది. చీమలు గుంపుగా ఉండడమే కాకుండా, తమ నడకలో సైతము తనపెచీమ ననుకరిస్తూ ఆచీమ నడచిన వంకరలలోనే తాను కూడా నడుస్తుంది. పశువులు కూడా మందలు విడువవు. గొఱ్ఱెల అనుకరణము అన్నిభాషల్లోనూ సుప్రసిద్ధమైన న్యాయముగా … బడి రూఢమై ఉండిపోయినది. 'గొఱ్ఱెదాటు' 'గడ్డరికాప్రవాహన్యాయమ్' నిజంగా పశుపక్ష్యాదులలో ఈఅనుకృతి లాభదాయకమే.

గ్రామఫోను మనుష్యులకంఠాన్ని అనుకరిస్తూంది. దానినే మనుష్యులు మళ్లీ అనుకరిస్తారు. మనుష్యులని, తదితరధ్వనులనీ అనుకరిస్తూ 'ఇమిటేషన్ ఆచార్యులు' బయలుదేరినారు. ఆచార్యులవారి నిజనామము తెలియకపోయినా, వారి మారుపేరుతోనే వ్యవహారం జరిగిపోతూంది. ఈఇమిటేషన్ఆచారిని అనుకరించి మరికొందరు, ఇమిటేషనాచార్యులు కాపీ దిగారు. దానానుదాను అన్నట్లు, సిల్కును చూచి ఇమిటేషన్ సిల్కు పుట్టింది. వజ్రానికి కాపీగా ఇమిటేషన్ డైమండు దిగింది. దీనివలన లాభమా! నష్టమా! అంటే, రెండూ లేవు. రెండూ ఉన్నవి.

ఇలాగ చూస్తే ప్రతివిషయములోనూ అనుకరణము కనబడుతూనే ఉంటుంది. దేవతలకే తప్పలేదు ఈఅనుకరణముపాట్లు. సృష్టికర్త బ్రహ్మ తనకాంతామణిని సరస్వతీదేవిని మాటలో మాట కలిపి అమెను వాక్కున ధరించాడు. పాలనాధికారి విష్ణుమూర్తి నేను మాత్రం తక్కువవాడనా అని తన భార్యామణి లక్ష్మీదేవిగారికి వక్షస్థలమే కాపురంగా ఇచ్చేశాడు. నీకన్న తక్కువ తిన్న దుర్భాగ్యుడెవ డని లయకర్త పరమశివుడు ఒకభార్యకి పార్వతీదేవికి సగంశరీరమూ ధారపోసి, ఇంకోసతిని గంగని నెత్తికెక్కించుకున్నాడు. త్రిమూర్తులకే ఈతిప్పలు తప్పనప్పుడు, మానవు … వారు! ఇంతా చేస్తే 'మెత్తనివారిని చూస్తే మొత్తబుద్ధి' అన్నట్లు, ఆంధ్రులు మాత్రము అనుకృతిలో దిట్ట అని ఒక ప్రతీతి … ంది. ఈఅనుకరణమహాసముద్రంలో ఆంధ్రుల అనుకరణం ఒక … రెట్ట లాంటిది. సృష్టిస్వభావమేమో అనిపించే ఈఅనుకరణా … ధ్రుల నొక్కరనీ గురిచేయడం తగవు కాదు.

ఇంకా వ్రాస్తే, ఈవ్యాసం కూడా దేనికో అనుకరణ … నుకుంటారేమో? ఇక సెలవు.

౧

J. Ramayya Pantulu

Muktiswaram
East Godavary
6 జూలై 1935

మహారాజశ్రీ ప్రబుద్ధాంధ్ర పత్రికాధిపతిగారికి—

అయ్యా,

తాము పంపిన జూను నెల ప్రబుద్ధాంధ్రపత్రిక సంచిక చేరినది. కృతజ్ఞతాపూర్వకముగా నందుకొన్నాఁడను. ఆపత్రికలో నాపేరు గల శీర్షికతో మీరు ప్రకటించిన వ్యాసమును జదివినాఁడను. అందొకచోట నేను సర్కారుద్యోగములో నున్న కాలమందు అనేకసంపన్నులతోడను జమీందారులతోడను నాకుండిన "పని పరిచయం స్నేహం వారిమీద తిరుగులేని పలుకుబడి" వీని మూలముగా, ఆంధ్రసాహిత్యపరిషత్తునకు ధనమును నేను సంపాదించితినని వ్రాసినారు. ఇది యంతయు నయథార్థము. ఆంధ్రసాహిత్యపరిషత్తునకు ధన మిచ్చినవారు వారికిఁ గల (ఎవరికి గల ?) మాతృభాషాభిమానముచే [illegible]రి గాని నాకు వారిమీఁదఁ దిరుగులేని పలుకుబడి యుండియుండలేదు దానిమూలమున వారిచ్చియు నుండలేదు. మీరు వ్రాసిన వ్రాఁత ద్రవ్యదాతల మాతృభాషాభిమానమునకును, ఔదార్యమునకును గళంకము గలిగింపఁ దగినదిగా నుండుటచేత నేనిట్లు వ్రాయవలసి వచ్చినది.

నేను రచియించిన శతకము ముక్తీశ్వరశతకము గాని [illegible]శ్వరశతకము గాదు.

మీ వ్యాసములో నయథార్థములైన విషయములు [illegible]కొన్ని గలవు. కాని వానిని ఖండించుట ప్రస్తుత[illegible]వశ్యకము గావున మానితిని.

దీని మీపత్రికయందుఁ బ్రకటింప వేఁడెదను.

చిత్తగింపవలెను
జ. రామయ్య

(రామయ్యపంతులుగారు, ఈవుత్తరం, కేవలమూ "జవాబిచ్చి తీరా" లన్న పట్టుదలతో రాసినట్టు కనబడుతుంది. దీని అవశ్యకం యొంతమాత్రమూ లేదు. అయినా వారు కోరకంకల్ల ఈజాబు ప్రకటిస్తున్నాను..........ఆంధ్రసాహిత్యపరిషత్తుకు భూరివిరాళాలిచ్చిన వారికి మాతృభాషాభిమానం లేదని కాని, వుండినా అది పరిమితం అని కాని నేను చెప్పబూనుకోలేదు. పైగా అది అపారమే కాక అద్వితీయ మని కూడా నేను గుర్తించి వున్నాను. వారియెడల భాషావాఙ్మయసేవకులు చూపవలసిన కృతజ్ఞత కూడా నాలో తక్కువగా లేదు; కాని వున్నదల్లా యేమిటంటే—రామయ్యపంతులుగారికి వున్న పాండిత్యం వంటి పాండిత్యం అనేకమంది కుంది. ఆంధ్రసాహిత్యపరిషన్నిర్మాణం కాకపోయినా అలాంటి సంకల్పాలుండి, తత్సాఫల్యంకోసం పని చేస్తూ వున్నవారనేకు లున్నారు; కాని వారు వెళ్లి అడిగితే అభూరివిరాళదాతలు రామయ్యపంతులుగారి చేతిలో పెట్టినంతటి విరాళా లిస్తారా? రామయ్యపంతులుగారిలో వారి కొక శక్తి కనపడింది. దాంతో విశ్వాసం కలిగింది. పంతులుగారు అడిగితే లేదనలేని మొగమాటం కూడా ఏర్పడింది. వీటికి తమ మాతృభాషాభిమానం తోడ్పడింది. ఇన్ని కలిశా యిక్కడ. నేను చూపించదలచిన దిదీ. ఎవరిని న్యూనపరచా లని నావుద్దేశం కాదు. ఆంధ్రభాషావికాసానికి భూరివిరాళా లిచ్చేవారూ, భాషాసేవ చేసేవారూ మనలో చాలా తక్కువమందే వున్నారు. వారికి కళంకం కలిగించి నేను చెయ్యగల భాషాసేవ యేమీ లేదు. కాని సాహిత్యపరిషత్తు చిత్రితలలు వేసివుంది. రామయ్యపంతులుగారిలో నిర్మాణశక్తే గాని నిర్వహణసామర్థ్యం నాకేమీ కనపడ్డం లేదు. తెనుగుభాషకు ఆంధ్రసాహిత్యపరిషత్తు ద్వారా కలగవలసిన వికాసం చాలా నిలిచిపోయివుంది. ఇది నాకు ఆవేదన కలిగించింది. నాకు ఆవ్యాసం రాయడానికి గల వుద్దేశమూ, కారణమూ యివీ. మరో దురుద్దేశంగాని, దురభిప్రాయంగాని లేవు..........రామయ్యపంతులుగారు రాసింది శ్రీముక్తీశ్వరశతకం అని విన్నాను. అది కాదనీ, ముక్తీశ్వరశతక మని వారు చెబుతున్నారు. ఈవాక్యం నేను దిద్దుకుంటున్నాను.............ఈ స్వల్పవిషయాలు ఎత్తిచూపిన రామయ్యపంతులుగారు నావ్యాసంలో అయథార్థా లయిన విషయాలు మరికొన్ని వుంటే వాటి నెందుకు చూపించారు గారో తోచడం లేదు. మరొకప్పు డయినా సరే నావ్యాసంలో తప్పు లున్నాయని చూపిస్తే నేను దిద్దుకుంటాను. ఏమీ తొందర లేదు. సుబ్రహ్మణ్యశాస్త్రి)

౨

ప్రబుద్ధాంధ్ర పత్రికాధిపతులకు—

అయ్యా,

"జయపురాధీశుని ఆవేదన" అన్న శీర్షిక క్రింద ప్రబుద్ధాంధ్ర జూలై సంచికలో మీరు వ్రాసిన వ్యాఖ్యానము

న్నవారు కనక మహారాజాలుంగారు ఆ అచ్చుబిల్లలను చెల్లించారంటే అది వేరే విషయం. కాని అచ్చుబిల్లలు చెల్లడంకోసం మాత్రమే ఆ గ్రంథకర్తలు కృతి యిచ్చారని దీనివల్ల స్పష్టమే. ఇది యెంతమాత్రమూ మంచిసన్నివేశం కాదు. విచక్షణగల గ్రంథకర్తలెవరూ యిలాంటి కృతిసమర్పణాలకు సిద్ధపడరు. కృతి యివ్వడం అనడంలోనే కృతికర్తకు జరిగే సత్కారం స్ఫురిస్తోంది; కాని అచ్చుబిల్లు చెల్లించడమా సత్కారం? అందులోనూ జయపురాధీశుని వంటి మహారాజు వల్లనా యింతమాత్రపు సత్కారం? లక్ష్మీనరసింహంగా రన్నట్టు మహారాజాలుంగారు ఎవరినీ "పిలిచి, జాంబూనదాంబరాభరణాదులతోడి కప్పురపువీడియ మిచ్చి, కృతి రచింపుమని కోరలే" దేమో కాని, కొన్ని కృతులు మహాసభలలో స్వీకరించారు. ఆ కృతుల కర్తలకు కూడా, మహారాజాలుంగారు ప్రత్యేకసత్కారా లేమీ చేసినట్టు చెప్పడం లేదు లక్ష్మీనరసింహంగారు. అనంతకోటి ప్రజలలో అచ్చుబిల్లలు మాత్రమే చెల్లించి కృతిపొందదగినవా రనేకులు లున్నారు; కాని మహారాజాలుంగారి పదవి అంతకంటే చాలా పైఅంతస్తులోది. జయపురసంస్థానం, తెనుగుదేశంలో వైశాల్యంలో పెద్దది. రాబడిలో పెద్దది. పదవిలో పెద్దది. ప్రభువు వయస్సునుబట్టి కూడా పెద్దది. ఆపైని పాండిత్యాన్ని బట్టికూడా చాలా గొప్పది. ఇలాంటి సంస్థానానికి అధిపతులైన మహారాజాలుంగారికి కృతి యిచ్చి అచ్చుబిల్లల చెల్లుబడా గ్రంథకర్తలు పొందవలసిన సత్కారం? మహారాజాలుంగారు, స్వంతంగా కోరి, గ్రంథాలు రాయించి అవి కృతిపొంది, తత్కర్తలకు భూరిసత్కారాలు చేసివుంటే యీ చిల్లరగ్రంథాల ప్రశంస లేకపోయివుండేది; కాని అలాంటి దేమీ జరగలేదు. ఇక ముందు జరుగుతుందేమో, సూచన లేమీ లేవు.........ఇక ఆశుకవిత్వం విషయం. ఇది గాలి కెగిరిపోయేదే. ఏమీ సందేహం లేదు. ఆశుకవిత్వంలో రసికులు ఆస్వాదించవలసిం దేమీ వుండదు. అది వొక్క తుక్కు. అది కవితాలతయొక్క వెర్రితల గాని, వికాసం కాదు. తిరపతికొండకి అనేకులు దొర్లుకుంటూ వెడుతూ వుంటారు, అదివొక పామరత్వం. అందులో భక్తి లేదు. ముక్తి అసలే లేదు. అలాంటిదే ఆశుకవిత్వమూనూ. చప్పిడి దని చెబుతూనే మన లాక్షణికులు ఆశుకవిత్వాన్ని అంగీకరించారంటే వారికాలంలోనే రసికతకు దిగతీత ప్రారంభం అయిం దని చెప్పాలి. అలాంటి, స్థితిలో మహారాజాలుంగారు, ఏగ్రంథానికీ, ఏగ్రంథకర్తకీ యివ్వని వెయ్యిన్నూటపదహార్లు ఆశుకవిత్వానికిచ్చారంటే అందులో ప్రశంసించతగ్గదేం వుందీ? పైగా లక్ష్మీనరసింహంగారు "సంగీతం అంటే గాలి కెగిరిపోయేదేనా? దాని కింతెంత ధనమిచ్చి, ఎన్నెన్ని పాటకచ్చేరీలు ఎందరెందరు పెడుతున్నారు కాదూ!" అని అడుగుతున్నారు. సంగీతానికీ, ఆశుకవిత్వానికీ యెంత వార వుందో, లక్ష్మీనరసింహంగారికి చెప్పవలసివస్తుం దని మేమెప్పుడూ అనుకోలేదు. అయినా చెబుదామంటే యిలాంటి ప్రశ్నకి జవా బేమిటి! ఈ విధంగా, లక్ష్మీనరసింహంగారు ఆశుకవిత్వానికి ఉన్నతపదవి సమర్పించా లనుకుంటున్నారేమో కాని అది సాధ్యపడకపోగా, సంగీతానికి మాత్రం న్యూనత సాపాదించబూనినవా రవుతున్నారు. ఇది కోరతగ్గ సన్నివేశం కాదు........"తాత్కాలికాహ్లాద మయినా విలువగలదే. ఆవిలువ యెంత అన్నది, ఆ ఆహ్లాదముం బట్టి ఉంటుంది" అంటున్నారు లక్ష్మీనరసింహంగారు. ఇదే నిజ మయితే మహారాజాలుంగారి ఆహ్లాదానికి యీ వాక్యం కొలగర్ర అన్నమాట. అయితే, మహారాజాలుంగారికి, ఆశుకవిత్వం, కంటే కృతిపొందిన పుస్తకాలేవీ ఎక్కువ ఆహ్లాదం కలిగించలేదన్నమాట. మహారాజాలుంగారు అలాంటి గ్రంథాలు కూడా కృతిపొందా రంటే విచక్షణ యెక్కడిదీ?........"అభిప్రాయభేదమున కేమి చేయగలము!" అంటున్నారు లక్ష్మీనరసింహంగారు. ఆశుకవిత్వానికీ, సంగీతానికీ పోలిక చెప్పి అభిప్రాయభేదం వచ్చిందని తప్పుకోవడం చాలా సాహసమైన పని........మహారాజాలుంగారు తరుచు గుప్తదానాలు చేస్తారంటే నిజమే కావచ్చు. కాని ప్రబుద్ధాంధ్రకు వారు పంపినది ప్రబుద్ధాంధ్రలో ప్రకటించబడేవుంది. మేము దర్శనం చేసినప్పుడు మహారాజాలుంగారు వ్యావహారికం యెడల అసమ్మతి చూపడమూ, మేము "ఇక వివాదం లాభం లేని" దని చెప్పడమూ అప్పుడు లక్ష్మీనరసింహంగారు మా వ్యావహారికంలో విలక్షణత వుందని చెప్పడమూ మేమింకా మరిచిపోలేదు. కాని అప్పట్లో మేము నిరాశ చేసుకోవడమూ, తరవాత మహారాజాలుంగారు పాతికరూపాయలు పంపడమూ నిజమే. అయితే ప్రబుద్ధాంధ్రకు సాయంచేస్తే మహారాజాలుంగారు వ్యావహారికభాష నంగీకరించినట్టూ కాదూ; మహారాజావారి సాయం కోరితే మేము గ్రాంథికా న్నంగీకరించినట్టూ కాదు. ఇక్కడ ఎవరి అభిప్రాయం వారిదే. ఇందులో యెవరికీ గెలుపు ఓటములు లేవు. కనక యింతవరకూ జరిగిన సందర్భాలను బట్టి ప్రబుద్ధాంధ్ర ఇక ముందు కూడా మహారాజాలుంగారి సాయం కోడానికి ఏమీ విప్రతిపత్తు లేర్పడలేదు. తరవాతి సంగతి........ ఆంధ్రవాచస్పత్యం విషయంతో మాకేమీ సంబంధం లేదు; కా[ని] లక్ష్మీనరసింహంగారి ప్రకటన మాత్రం చాలా సమయోచితంగా వుంది..........."పదేళ్ళు, ఇరవై ఏళ్ళు, అయినది శ్రీపిఠాపురము మహారాజావారు ఆంధ్రనిఘంటువుకోసము లక్షరూపాయ లిచ్చి! దానికి తగిన ఫలితము చూపలేని మనము, తెలుగువారము, మళ్ళీ ఏప్రభువు నైనా భాషావృద్ధికోసము ఏమొగముపెట్టుకొని ధనము అడుగగలము!" అంటున్నారు లక్ష్మీనరసింహంగా[రు]. సముఖప్రసంగంలో కూడా వారు మాతో యీమాట ప్రస్తావించారు. కాని సూర్యరాయాంధ్రనిఘంటువు యింకా గుంటపు[...] యెందుకు పూస్తోందో అందరికీ తెలిసిన విషయమే. లక్ష్మీనరసింహంగారూ, జయపురాధీశులూ కూడా అది యెరుగుదురు. పోయినా వొక సంస్థ చెయ్యలేని పని మరొక సంస్థ చెయ్య[...]!

పైగా పిఠాపురం మహారాజావారి విరాళం ప్రస్తావనలో లక్ష్మీనరసింహంగారు "మనము" అంటున్నారు. కాని యీ "మనము" అనేమాట అక్కడపెట్టలేదు. అక్కడమే ఆధ్వర్యం వహించివున్నది "మేము" కాని "మనము" కాదు. ఈలెక్కను లక్ష్మీనరసింహంగారు జాతిమొత్తంమీద అంటగట్టడంలో ఔచిత్యం లేదు. పోని, జయపురాధీశులు పిఠాపురం ఆంధ్రనిఘంటువు సిద్ధం చూసి ఆంధ్రవిశ్వకళాపరిషత్తునకు లక్షరూపాయల వార్షికం యేర్పరచడం మానేశారా? ఆవిషయంలో లేని భీతి యీవిషయంలో యెందుకూ?

అప్పుడూ యిప్పుడూ కూడా మేము వొక్కటే చెబుతున్నాం. తెనుగుసాహిత్యం విషయంలో జయపురాధీశ్వరులకు ఆవేదన వుంది. మెరమెచ్చులకోసం చేసే పని గుంటపువ్వులు పూస్తుంది; కాని ఆవేదనతో చేసేపని ఫలించితీరుతుంది. సందేహం లేదు. సరిఅయిన కమిటీ నేర్పరచి వొక్క సంవత్సరం వాతిక వేలిచ్చి చూడమనండి మహారాజావారిని. రెండో సంవత్సరం వారు సంతోషంతో యాభై వే లివ్వకపోతే మమ్మల్ని అడగండి. ఊరికే బులబులాగ్గా మాట్టాడేస్తే లాభం లేదు. సంపాదకుడు)

ఈ అఖిలభారతసాహిత్యపరిషత్తుకి మనం దూరంగా ఉండాలి

మల్లంపల్లి సోమశేఖరశర్మగారు

అఖిలభారతసాహిత్యపరిషన్నిర్మాణప్రయత్నాలు అనాటి కానాడు తీవ్రరూపం దాల్చి శీఘ్రగమనంతో నడుస్తున్నవి. అటువంటి పరిషత్తొకటి ఉండడం అవసరమా కాదా అనేవిషయాన్ని చర్చించడానికికూడా అప్పుడే రోజాలు గడచిపోయిన నన్నట్టున్నది వ్యవహారం. ఉండా లనేదే నిశ్చయమయిపోయి, ఎట్లుండాలి పరిషత్తు ఏవిధ



మయిన పదకంమీద నడపాలి దానిని అనే విషయమే ఇప్పుడు బహుళంగా చర్చకు వస్తున్నది. దేశంలో వాఙ్మయధనం అపారంగా పెంపుచేసు కొని, దేశభాషాసౌభాగ్యం ఎంతో వృద్ధి కావించుకొని వున్న బంగాళీలూ—బహుళా మహారాష్ట్రులుకూడా నేటూ అటువంటి పరిషత్తొకటి ఉండడం అవసరమని చాలాకాలంక్రితమే అభిప్రాయపడి తదనుగుణ్యంగా ఆంగ్లములలో వ్యాసాలు వ్రాసివున్నప్పటికీ, వారికంటె ముందడుగువేసి, ఆ అభిప్రాయానికి ఒకస్థాయి కల్పించడమే కాకుండా దాని ఆచరణలో పెట్టడానికికూడా మున్ముందు సిద్ధమయినవారు హిందీలు. ఈవిషయమై ఇతరరాష్ట్రవాఙ్మయకారులతో సంప్రదించి చర్చింపకపూర్వమే, వారి యభిప్రాయాలుకూడా—ఈవిషయంలో ఎట్లున్నవో—తెలుసుకోకపూర్వమే, వారిప్రేక్ష్యం ఏమాత్రమూ లేకుండానే అప్పుడే హిందీలు ఒకచోట సమావేశంకావడమూ, ఒక పెద్దసభ జరపడమూ—ఈతంతంతా జరిగిపోయింది. ఎంత తొందర! ఎంత హడావుడి!' ఇదంతా కీర్తికాముకతా? కార్యదీక్షా? లేక దీని కింకా విశేషార్థమేమైనా ఉన్నదా? కాని ఆసభవారు చేసినతీర్మానాలు హిందూపత్రికలో ప్రకటితమయినవి చూస్తేమాత్రం ఏదో దీనిలో కొంచెం నకిలీ ఉన్నట్టు తోచకమానదు. ఇది ఆంధ్రులేకాక హిందూదేశంలోని అన్నిరాష్ట్రాలవారూ కూడా గమనించవలసినవిషయం. అటువంటి నకిలీ ఏమీ లేదంటారూ—మంచిదే; కాని అప్పుడే అఖిలభారతసాహిత్యపరిషత్తు ఒకటి ఏర్పడడమే కాదు, దాని కొక కార్యనిర్వాహకసంఘం ఏర్పాటుకావడమూ, అప్పుడే ఒకకొక్కొత్త హిందీపత్రికను దానికొక సాధనగా (Official organ) నియమించుకోవడమూకూడా జరిగిపోయింది. ఈవరసంతా చూస్తూవుంటే వ్యవహారం అంతా మేఘరంజనంమీద నడచిపోతున్నట్టుంది. అనిమేషులమై కళ్లు తెరుచుకొనిఉంటే నేతప్ప, కళ్లు మూసుకొని తెరిచేటప్పటికి ఏమి జరిగిపోతుందో అనిపిస్తున్నది. పరిషత్తప్పుడే పుట్టి ఎంతకాలమో అయిపోయిన ట్టున్నది. గమనిస్తున్నారా ఆంధ్రు లిది? ఎంతో వెనుకబడిపోయినట్టుగా కనిపించడంలేదు ఆంధ్రులు?

అయితే ఆంధ్రదేశంలోనూ ఆంధ్రపత్రికలలోనూ అఖిలభారతసాహిత్యపరిషత్తుకి ఒకరూపం ఇంకా ఎర్పడనేలేదు. ఇప్పు డిప్పుడే ఈవిషయమై అలసగమనంతో చర్చ లారంభమయినవి. ఆంధ్రసారస్వత పత్రికలూ, ఆంధ్రభాషాభిమానులూ, భాషాసేవకులూ ఈవిషయమై యోచించినట్టుకాని, ఇంకా యోచిస్తూవున్నట్టుకాని నిదర్శనాలు తగినన్ని కానరావడంలేదు. ఒకవేళ వారు తమలో తామీవిషయమై వితర్కించుకుంటూ ఉంటే ఉండేరు కాని పైకిమాత్రం ఆవిషయంలో అడాపాడా కనబడటం లేదు. హిందీలు పెట్టిన ఇప్పటి ఈయఖిలభారతసాహిత్యపరిషత్తు ఉన్నా ఊడినా, భారతదేశాని కంతకూ అది అంగీకారం అయినా కాకపోయినా ఈవిషయాన్నిగురించి దేశంలో ముందముందంగానైనా మథనం ఆరంభ

మయిందిగనుక ఇంకొంతకాలానికైనా అటువంటి పరిషత్తు ఏర్పడక తప్పదు. ఇప్పటిపరిషత్తే సంస్కారం పొంది అటువంటిదిగా పరిష్కృతమయినా కావచ్చు అందువల్ల ఆపరిషత్తు ఏవిధంగా ఉండాలి, ఏమి చేయాలి, దానిని ఎట్లా తీర్చిదిద్ది నడపాలి అనేవిషయాలుమాత్రం ప్రతిఆంధ్రుడూ ఇప్పటినుంచీ తీవ్రంగా ఆలోచించవలసినవే. ఆలోచించి ప్రతిఆంధ్రుడూ తన అభిప్రాయాన్ని వెల్లడిస్తూ ఉండవలసిందే మూకీభావం వహించి ఊరుకోవడానికి రోజులు కావివి. ప్రజాస్వామిక యుగంలో ఇరవైయోశతాబ్దిలో వున్నాము మనం. ఏకార్యమయినా బహుజనాభిప్రాయైక్యకరణాన్నిబట్టే జరిగిపోతూ వుంటుంది. మనం మౌనం వహిస్తే దానికి కూడా విలువకట్టి అంగీకారంక్రిందే జమకట్టివేసుకొనే కాని రోజులివి.

అఖిలభారతసాహిత్యపరిషత్తంటూ ఏర్పడటమే వస్తే అది చిత్రాతివిచిత్రమైన భారతీయసంస్థలలో ఒక్కటవుతుంది. ఎందుచేతనంటే, మనదేశం భిన్నభిన్నజాతులతోనూ, భిన్నభిన్నభాషలతోనూ ఒక మహాఖండపరిపాకం పొందింది. అది మతాచారవ్యవహారాలచేతా, పరంపరానుగతసంప్రదాయాలచేతా, సభ్యతచేతా అఖండత్వసిద్ధి పొందినప్పటికీ భిన్నభిన్నజాతిభాషాబాహుళ్యంచేత ఖండితమే అది. ఉదాహరణంగా యూరోపుఖండాన్ని తీసికొన్నట్టయితే, దానిలోని వేరువేరు దేశాలకు వేరువేరు సాహిత్యపరిషత్తులున్నవి కాని ఆమహాఖండానికంతకూ ఒక్క సాహిత్యపరిషత్తు నేటికీ లేదు. అటువంటప్పుడు, నిర్మాణపద్ధతిలోనూ, నడిపే విధానంలోనూ చేయవలసిన కార్యక్రమంలోనూ భారతీయ అన్నిరాష్ట్రాలవారూ, అన్నిజాతులవారూ ఏకముఖంగా నడచి, ఏకాభిప్రాయానికే వచ్చి అఖిలభారతసాహిత్యపరిషత్తునే, పొత్తుకుదిరి, ప్రతిష్ఠించగలిగేటట్టయితే అది విస్మయజనకం కాదూ? అటువంటిదే ఏర్పాటయితే ఆధునికభారతీయసంస్థలలో మిన్నగా ఎన్నదగిందే అటువంటి అద్భుతసంస్థవల్ల ప్రపంచానికికూడా ఒకప్రయోజనమూ, ఒకసందేశమూ కూడా ఉంటుందనే నానమ్మకం.

అటువంటి పరిషత్తును సృష్టించాలనీ, దానిలో ఆంధ్రదేశానికి కూడా స్థానం [illegible] ఆశించే ఆంధ్రులు లేకపోలేరు: అట్లు ఆశించడము న్యాయ్యముకూడాను. కాని ఇటువంటి ప్రయత్నానికి పూర్వం మనవాఙ్మయం ప్రస్తుతపరిస్థితులెట్లున్నవో పరిశీలించుకోవడం ఆంధ్రుల ప్రథమకర్తవ్యం.

మనవాఙ్మయం ప్రస్తుతస్థితినిగురించి ఆలోచించుకొంటే చాలా విచారం కలుగుతుంది. పిల్లలకు పనికివచ్చే వాఙ్మయమూ లేదు; భౌతికశాస్త్రవాఙ్మయమూ లేదు. చెదరిపోయి దేశం నలుమూలలా పాడుబడి కొనవూపిరితో వుండే మధురకవితలకో గ్రంథాగారం లేదు ప్రాచీనయక్షగానవాఙ్మయమూ ఒకదిక్కూ దివాణమూ లేకుండా ఉంది. ప్రబంధాలు మొదలయిన మనప్రాచీనవాఙ్మయమూ అచ్చుకానిదే ఎంతో వుంది; అచ్చయినదే తక్కువ. శైలికి, భాషాసంపత్తికి పేరుపడ్డ ప్రాచీనప్రబంధాలు అముద్రితములు ఎన్నో వున్నవి. వాటినిగురించి తలపోసేవాడే లేడు, జనాదరం లేక ప్రాచీన అముద్రితతాళపత్రగ్రంథాలెన్నో నలుగురికంటా పడకపూర్వమే మంటిపాలయి పోతున్నవి. ఈ స్థితి వాంఛనీయమైనదా? ఉత్సాహజనకమయినదా!—నిజమే అనుకోండి—మనప్రాచీనప్రబంధవాఙ్మయం ఒక్కటే కరువుదీర పోసినదీ, ఒక్కటే అచ్చున వెలసినదీను. వర్ణనలు మొదలైనవి ఒకటే రీతి, ఒక్కటే పోకడ. కల్పనలు—నిజమే—సంస్కృతకథాకల్పనానుకరణాలు, ఇతివృత్తాలు సాధారణంగా పౌరాణికాలు. ఆంధ్రప్రబంధం సంస్కృతకావ్యంతో కుస్తీపట్లు పడుతూ పంతాలువేసుకొంటూ నడచిపోయినదే. అయితేమాత్రం దానికీ వుంది పరిణామం. మొదట అంతరిక్షగమనం కలిగిన ఆంధ్రప్రబంధం క్రమక్రమంగా భూమికి దిగి ఎట్లా వాస్తవికత (Realism) లోకి పరిణామం పొందిందో దానిని పరిశీలనగా పఠించినవారికి తెలుస్తుంది. దానిలోనూ ఉన్నవి ఎన్నో గ్రహించవలసిన గుణాలు. ప్రాచీనవాఙ్మయం అవరపాత్రమయినదే. ఈయిరవైయోశతాబ్దికంటితో దానిని విమర్శించడం కూడదు. మనప్రాచీనవాఙ్మయానికి సంస్కృతమే ఒరవడిదిద్దిన మాతృక అవడంచేత సంస్కృతికావ్యసంప్రదాయములూ, సంస్కృతాలంకారవిమర్శాపద్ధతులూ, విశేషించి అప్పటి మతసంప్రదాయాలూ, జీవనపద్ధతులూ, అప్పటి రాజకీయపరిస్థితులూ, అట్టికావ్యరచనకు అప్పటి కవులను ప్రేరేపించిన కారణాలూ—ఇవన్నీ మనం తెలుసుకొని అవగాహన చేసుకొంటేనేకాని, అట్టికావ్యాలనూ, వాటిలోని నిగ్గులనూ మనం సులభంగానూ, ప్రశస్తంగానూ అర్థంచేసుకోలేము. ఆధునికకావ్యాలర్థంకావాలంటే ప్రధానంగాఆధునికయుగాన్ని ముందర్థంచేసుకోవాలి. అట్లాగే అవీని. విదేశవాఙ్మయసంబంధంవల్ల కలిగిన మనవిజ్ఞానదృష్టికి అవి అగకపోతే పోయాని; అట్లని మనకున్న వాఙ్మయఖండాన్ని కాదనగలమా? దానిని గుర్తించకుండా ఉండగలమా? నేటి ఆధునికయుగం నూతనవాఙ్మయవిజ్ఞానప్రవాహాలవల్ల వెనుకటికంటె ఎక్కువ సారవంతమైనదైనప్పటికీ గతయుగపరిణామమే కాదూ? అనేకసంస్కారాలు పొంది కొత్తపురులు పోసుకొంటే పోసికొనుగాక, అసలు మూలతంతువు—అవిచ్ఛిన్నంగా వెనుకటినుంచీ వచ్చేదే కాదూ? మనప్రాచీనవాఙ్మయంలో ఏమి లేదన్నా దానిలో మనదీ అనుకోదగ్గ తెలుగుతనమూ తెలుగుతీపూ, తెనుగునుడికారమూ అంచులు నిండివుంది; తెలుగువాఙ్మయరంగాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దడానికి చేసే ప్రయత్నమూ మెచ్చదగ్గదే; కొత్తదారులు తొక్కవచ్చు కొత్తతీగెసవరించవచ్చు; కొత్తకల్పనలు మలచవచ్చు; కొత్తరచనలు వెలయించవచ్చు; ఇంతేనుకు తెలుగుబాసను కల్యాణవల్లిగా గైసేయవచ్చు కొత్తసృష్టి సంతరించి. కాని ప్రతిఆంధ్రుడూ కోరదగినదీ, కోరవలసినదీ ఏమంటే ప్రతిపలుకులోనూ, ప్రతిసృష్టిలోనూ—అంతటా తెలుగుతనం తొణికిసలాడుతూ ఉండాలనే. అనుడికారం జారిపోకూడదు; అతీపు కలుషితం కాకూడదు.

ఆమాటకు వస్తే ఒక్కొక్కరవున పోసినట్టున్నది మనవాఙ్మయం ఒక్కటే కాదు. భారతవర్షంలోని ఇతరవాఙ్మయాలస్థితీ ఇట్టిదే. దేశభాషల కన్నిటికీ దారిచూపినదీ, బిడ్డను తల్లివలె లాలించి పోషించినదీ సంస్కృతమే అయినప్పుడు ఇతర వాఙ్మయాలు మాత్రం అన్యథాగా ఉండడం ఎలా సంభవిస్తుంది? కన్నడ మేమిటి? మహారాష్ట్ర మేమిటి బంగాలీయేమిటి, అన్ని వాఙ్మయాల స్థితి ఇంతే. అయినప్పటికీ బంగాళీలు మొదలయినవాళ్లు తమప్రాచీనవాఙ్మయాలను ఆమోదించి, మెచ్చుకొని సరసతచూపించినారు కాని నిరసించి తిరస్కరించలేదు. తమవాఙ్మయమాధుర్యమూ, తమ విశాలప్రాశస్త్యమూ రాష్ట్రేతరులకూ, దేశీయేతరులకూ రుచిమాపాలనే కోరికతో కొన్నికొన్ని తమకావ్యభాగాలను ఇంగ్లీషుభాషలోకికూడా అనువదించారు; ఇంకా ఇప్పటికీ అనువదిస్తున్నారు. ఒక్క బంగాలీవాఙ్మయాన్ని గురించీ, భాషనుగురించీ వ్రాసిన గ్రంథాలు ఇంగ్లీషులోనే ఉన్నవి ఎన్నో; బంగాలీభాషలో ఇక చెప్పనే అక్కరలేదు. బంగాలీభాష ఉత్పత్తివికాసాలను గురించి సునీతికుమారఛటర్జీగారు రెండు గొప్పసంపుటాలు తయారుచేశారు. యస్. కె. డేగారు పందొమ్మిదోశతాబ్ది బంగాలీవాఙ్మయమని ఒక పెద్ద గ్రంథం వ్రాశారు. విజయచంద్రమజుందారు బంగాలీభాషాచరిత్ర అని ఒక గొప్పగ్రంథం తయారుచేశారు. బంగాలీ రామాయణాలను గురించీ, వాఙ్మయ, భాషాచరిత్రలను గురించీ, మధ్యయుగంనాటి వైష్ణవవాఙ్మయాన్ని గురించీ రాయ్‌బహద్దరు దినేశచంద్ర గారు ఎన్నో గొప్పగ్రంథాలు వెలువరించారు. ఇంతేనా!— సాహిత్యపరిచయమనే పేరు పెట్టి ఎంతో ప్రాచీనకాలంనుంచీ శతాబ్ది మధ్యభాగందాకా తెలిసినా, తెలియని బంగాలీ ల గ్రంథాలలోనుంచి కొన్నికొన్ని భాగాలు ఉద్ధరిస్తూ , బంగాలీభాషా ఏవిధంగా క్రమవికాసం పొందిందో రు. బంగాళాదేశంలో వ్యాపకమయి ఉండే పిట్టకథలూ, కథలూ, తాతలనాటికథలూ, జానపదులకథలూ సేకరించి వాటివల్ల బంగాలీల ప్రాచీనాచారసంప్రదాయాలూ, అంతర్గర్భితంగా ఉండే చారిత్రకవిషయాలూ వెల్లడించి . 'మైమన్‌సింగ్ బేలడ్స్' అనీ మరో 'బేలడ్స్' అని పాటలూ, ఊడ్పుపాటలూ, వీరకథాగీతములూ, జానపదులూ, గోపాలపదములూ—ఇటువంటి గేయగీతాదిము లను సేకరించి గ్రంథస్థం చేసి దేశీయవాఙ్మయరత్నభాండాగారం కాపాడినారు; కాపాడుతున్నారు. బంగాలీవాఙ్మయా చిన ఏశాఖను ప్రసక్తించిన పుస్తకమయినా సరే— దొరుకుతుంది; ఇక బంగాలీలో చెప్పనే అక్కరలేదు. ఒక్కొక్క కవినిగురించీ, అతని కావ్యాలనుగురించీ— ప్రాచీనుడైతేనేమి? నవీనుడైతేనేమి—వచ్చిన గ్రంథాలకు లేదు. బంగాలీ గద్యపద్యవికాసం, నవలా, నాటక వికాసం—ఇటువంటి వింకా అన్ని బంగాలీవాఙ్మయానికి సంబంధించినంతవరకు మథనంచేసి వదలిపెట్టినారు: ఇంకా చేస్తున్నారుకూడాను. ఇంతే కాదు మహారాష్ట్రము, ఓఢ్రము, హిందీ— ఇంగ్లీషు, ఫ్రెంచివాఙ్మయాలను గురించి చెప్పనే అక్కరలేదు— వాఙ్మయాలలోనుంచి బంగాలీ అనువాదరూపంగా చిలికితీసినవెన్న ఆరగించడానికి—ఓ.—కావలసినంత! ప్రాచీనమని తెగడనూ లేదు; నవీనమని నిరసించనూ లేదు. వివిధవాఙ్మయరత్నాకరాలలో మునిగి తెచ్చి ఏర్చికూర్చిన రత్నమాల కాదూ బంగాలీవాఙ్మయం!

ప్రాచీనమన్నదాన్నల్లా నిరసిస్తే భాషాభిమానం దేశాభిమానం కలగదు; నవీనమన్నదాన్నల్లా తెగడితే అదిఅభ్యుదయహేతువు కాదు. మనవాఙ్మయంలో ఏదైనా కొంతకొరతవుందిఅంటే ఆవేదనపడి అలోటుపాటులు తీర్చి దానిని జనముద్దుగా, భువనైకమోహనంగా సవదరించాలి. ఏవి బంగాలీలు తమభాషను సరిదిద్దుకొని దానికి పట్టంకట్టినట్లు మనభాషనుకూడా పట్టంకట్టడానికి—ఏదీ ఆంధ్రుడు చేసే ప్రయత్నం? ఏదీ ఆంధ్రుడికి తనభాష అంటే అభిమానం? ఆవేదన ఏదీ? ఆంధ్రవాఙ్మయశాఖలలో కొన్నికొన్నిట కృషికి ఆరంభాలు జరిగినా ఇంకా ఓనమాలదశ దాటలేదు. మరికొన్నిట ఇంకా కృషే ఆరంభం కాలేదు. ఇది చేయలేదు; అది జరగలేదు. ఇది లేదు; అది లేదు అనే లేకిపాట మళ్లీ ఎందుకిప్పుడు? ఆంధ్రదేశం చాలాకాలంనుంచి పాడుతున్న పాతపాటే కాదదీ? —అంతదాకా ఎందుకు — అఖిలకవ్యసాహిత్యవిషయంలోనైనా దేశంలో ఏకముఖమయిన గౌరవాభిప్రాయం—యుక్తమయినంతవరకే, అర్హతగడించుకొన్నదానికే, పోనీ —ఏదీ; ఆసాహిత్యపరిచయ, వికాసాలకోసమైనా, పోనీ — ఏవీ, ప్రయత్నాలు ఏమిజరిగినవి? —అంతే అన్ని ఆరంభాలకూ — అంతరించిన దైతేయేమి అంతరించని దైతేయేమి, అంకురింపనున్న దైతేయేమి — అన్ని ఉద్యమారంభాలకూ ఒక్కటే అశ్రుతర్పణం. ఒక్క కార్యమూ దీక్షతో కొనసాగింపలేడేమో ఆంధ్రుడు. శుష్కాడంబరమే కాని, తనశక్తి నంతనూ ఒక్క విషయమై కేంద్రీకరింపజేసి పాటుపడగల కార్యదీక్ష లేదూ నేటి ఆంధ్రుడికి? —లేకపోతే ఇది చాలా దుఃఖకరమైన విషయమే. వింధ్యమొదలు సింహళందాకా నిరర్గళధాటితో వీరవిహారం సలిపి, మహాసామ్రాజ్యాన్ని వెలయించి దక్షిణాపథాన్నంతనూ గుబులెత్తించిన ప్రాచీనాంధ్ర కావ్యవీరసింహముల సంతతివారము మనకా ఈ కార్యదీక్షాశూన్యతా, ఇట్టి పతనమూను! ధిక్! ధిక్. ఎంతవ్యర్థం సంగాఉంది కాలం! అందుకనే పడిపోయినవా డెప్పుడూ తనకంటె ఉచ్చస్థితిలో ఉన్నవాణ్ణి చూచుకొని ప్రబోధం పొందాలి. బంగాలీలే మనకు ఆదర్శం. ఎంత గొప్పది వాళ్ల దేశాభిమానం! ఎంత శ్లాఘ్యమైనది వాళ్ల భాషాభిమానం! మహత్తరమయిన ఆవేదనా, అంతకంటె మహత్తరమయిన అభిమానమూ, పూనికా కనపర్చి, దీక్షాకంకణం కట్టి బంగాలీలు తమవాఙ్మయాన్ని—చెదరిపోయి వున్నదాన్ని పోగుచేసుకొని, ఉన్నదానికి మెరుగులు దిద్ది

సాహిత్యమును ... లేనివాన్ని సృష్టించుకొని—ప్రోదిచేసుకొన్నారు. కాబట్టి నేను భారతీయ ... అంతటిలోనూ ఏరాష్ట్రవాఙ్మయమూ కూడా బంగాళీవాఙ్మయానికి సరితూగడంలేదు; లొచ్చే. వివిధ వాఙ్మయవాహినీశాఖలు బంగాళీభాషారూపంగా అసారస్వతరంగంలో ప్రవహించి దానిని ఫలవంతం కావించి మధురాతిమధురాలైన నూతనరసఫలాలకు కారణభూతాలైనవి. కనుకనే బంకించంద్రునివంటి నవలాకారులూ ద్విజేంద్రలాలురాయివంటి నాటకకర్తలూ, అవనీంద్రనాథునివంటి చిత్రకారులూ, ఉదయశంకరునివంటి కళానిష్ణాతులూ, రవీంద్రునివంటి కవివతంసులూ బంగాళీ భూమి నవతరించడానికి అవకాశం కలిగింది. నేడు విజ్ఞానశాఖలన్నిటిలోనూ బంగాళీల ప్రతిభాసంపద రాష్ట్రేతరులను ఆచ్చర్యచకితులను కావిస్తున్నది—ఎందుచేత? ఏమిటి కారణం? వారి వాఙ్మయవికాసమే. జాతియొక్క సత్తా, జాతిత్రాణా ఆజాతి వాఙ్మయంలో ప్రతిఫలిస్తవి. జాతి నిండుజీవంతో తొణికిసలాడుతూ ఉందా లేదా అంటే ఆజాతివాఙ్మయం పరిశీలిస్తే చాలు. జాతిఅభిరుచులెట్టివో, జాతియొక్క గుణసంపదలు ఎటువంటివో, జాతిఆశయాభిమానాలెటువంటివో తెలుసుకోవాలంటే జాతీయవాఙ్మయమే గతి. అందువల్లనే ఆంధ్రుడైనవాడు ఎంత దరిద్రుడయినా, ఎంత సంపన్నుడయినా తనవాఙ్మయాన్ని పోషించడం, తనవాఙ్మయం యెడల అభిమానం కలిగివుండడం అతనికవిసధర్మం. ఎందుచేతనంటే తనవాఙ్మయం దుస్థితిలో వుండి దరిద్రంగా ఉంటే తాను సంపన్నుడయినప్పటికీ, తాను మంచిస్థితిలో ఉన్నప్పటికీ లోకంలో అతనికి ప్రశక్తి లేదు. లోకం మనలను కొలిచేది, మనకు విలువకట్టేది మనవాఙ్మయ, కళాసంపదలనుబట్టే; అవే నిజమైన సంపదలు; ఆశించపదగిన, కడించపదగిన సంపదలు: ఇతరములు—ఐహికంగా అధికారగౌరవాది అనేకలాభాలు వ్యక్తికి చేకూర్చిపెట్టినా—అవి సంపదలలో గణింపదగినవి కావు—వ్యక్తిపరంగా వాటివల్ల గొప్పదనం కలిగితే కలుగవచ్చునుకాని జాతిపరంగా చూస్తే—విదేశీయుల దృష్టిలో—మనవాఙ్మయకళాసంపదలు సన్నగిల్లి, శూన్యమయిపోయి వుంటే—మనం దరిద్రులమే.

నేటి బంగాళీవాఙ్మయం దేశీయవాఙ్మయాలకే కాదు విదేశీయమయిన ఆంగ్లవాఙ్మయానికే దీటువస్తోంది—నీవా నేనా అని తెబ్బచరుస్తూ. అట్టిబంగాళీలు అఖిలభారతిపరిషత్తు కావాలని ఘోషించడంలో అర్థం వుంది. హిందీని దేశమంతటా వ్యాపింపచేసి సేతువు మొదలు హిమాచలంవరకూ పండిర్బ్య. కనుకనే హిందీభాషాభిమానులు అట్టిపరిషత్తును కోరడం అనుచితం కాదు. కాని ఆంధ్రులం, మనం, ఏ విధంగానూ, ఏమాత్ర మభిమానంతోనూ మనవాఙ్మయసంపద నింకా పెంపొందించుకోని మనం, ఆధునికాంధ్రవాఙ్మయంలో ఆంధ్రుల మేధాసంపదా, ఆంధ్రులప్రతిభావిశేషమూ ఇంకా పంటకు రానికాలంలో ఉన్నమనం అఖిలభారతిసాహిత్యపరిషత్తుకోసం ఉబ్బలాట లాడి, అసౌధ మెక్కడానికి అప్పుడే నిచ్చెనలకోసం వెదకడంలో ఔచితి లేదు; అర్థంలేదు. వస్తుంది అఖిలభారతసాహిత్యపరిషత్తు రూపుకట్టే రోజు: సన్నిహితంగానే ఉంటదది: అందుచేతనే మనం అన్నివిధాలా మనవాఙ్మయాన్ని పెంపొందించుకోవడానికి అతిశీఘ్రగమనంతో ప్రయత్నాలు—అనంతముఖాల ప్రయత్నాలు జరనాలి. మనవాఙ్మయరంగాన్ని నందనవనం చేయాలి: మనోహరవాసనావాసితములైన పూలరకాలను, మధురాతిమధురరసార్ద్రాలైన ఫలజాతులను పూయించాలి, కాయించాలి: రాజనాలు పండించాలి. "ఇదిగో నేనూ ఉన్నాను: నన్ను అవజ్ఞతతో, అలక్ష్యముతో చూడలేవు: నేను లేకపోతే నీపూజావేదికకడ ఒకపూజాప్రసూనము లోటే" అని అఖిలభారతసాహిత్యపరిషద్రంగంలో నిలబడి ఆంధ్రుడు ముక్తకంఠంతో చెప్పగలగాలి. అట్లా—ఏదీ, ఇప్పుడు చెప్పగలడా ఆంధ్రుడు? లేదు; చెప్పలేడు. అందువల్లనే తొందరపడి ఆంధ్రుడు తనయిల్లు తాను చక్కదిద్దుకోవాలి. అంతవరకూ నాకెందుకని ఉపేక్ష వహింపక ఆంధ్రుడు అఖిలభారతసాహిత్యపరిషత్తు నిర్మాణస్వరూపసౌభాగ్యాలను గురించి తీవ్రంగా ఆలోచించి చర్చిస్తూఉండ వలసినదే. ఈ లోగా కార్యం మించిపోతుందేమో అనుకోనక్కరలేదు; సత్తా మనదగ్గర ఉండాలి కాని, ఇంతలో మించిపోయే దేమీ లేదు. మనదగ్గర సత్తాయే వుంటే అఖిలభారతసాహిత్యపరిషత్తయేది, దాని తాతయేది—మనలను వదలితేగా? సత్తాకలిగిన, ఉండతీరవ ఒకజాతిప్రతినిధిత్వము తగ్గినా, అఖిలభారత సాహిత్యపరిషత్తుకు లోటే; అది కళంకమే.

ఆంధ్రవాఙ్మయసంపద పెంపొందించి, నిధులుకట్టి భాషావిషయకంగానూ, ఆంధ్రరాష్ట్రం సంపాదించి రాజకీయంగానూ ఆంధ్రులు తమవ్యక్తిత్వాన్ని నిలుపుకొంటేనేతప్ప అఖిలభారతసభ్యతలో ఆంధ్రులకు ఉచితస్థానం లేదు; అర్హస్థానం దొరకదు. విదేశీయ విషయాలు వచ్చినప్పుడు ముందు మనం భారతీయులమూ తరువాతి ఆంధ్రులమూ కాని దేశీయవిషయాలలోమాత్రం ముందు మనం ఆంధ్రులమూ, తరువాతనే భారతీయులమూను. అట్లా గుంటేనే ... మనకు ... కా దది. స్వస్వరూపజ్ఞానమూ, ఆత్మానుభవమూ కలిగేదాకా అయినా మనం కొంచెం స్వార్థపరులంగానే ఉండాలి. తనవునికీ, తనమునికీ తాను భద్రపరుచుకోలేనివానికీ, తనకు ... తోడ్పడలేనివానికీ లోకం సాయంచేయదు; ప్రపంచంలో ... లేదు.

(హిందూస్థానీలు, ఎవరితో సంప్రదించి అఖిలభారత సాహిత్యపరిషత్తు ప్రారంభించారూ? ఒక్క హిందీసాహిత్యసమ్మేళనతీర్మానంతో అది రూపొందవలసిందేనా? అది భారతీయుల అందరిమీదా అధికారం చెలాయించవలసిందేనా? దీల్లో యేమీ నకిలీ లేదా? హిందూస్థానీలకు ఈతొందరేం? ఈ వాయువేగ మనోవేగాలేం?" అని అడుగుతున్నారు సోమశేఖరశర్మగారు. హిందీముగ్ధులు ... కేనా గుండెలమీద చేతులు వేసుకుంటారా?

సంపాదకుడు)

వ్యాఖ్యానములు

ఇదీ భవిష్యత్తు

"ఈపాటికి మా రాందోళన కట్టిపెట్టం" అని వోక్కు ప్రకాశం గారికి మాత్రం తాఖీదు పంపినప్పుడే యిందులో యేదో కుంభకోణం జరుగుతుం దని స్ఫురించింది. వర్కింగుకమిటీలో "తీవ్రమైన" చర్చ జరిగినప్పుడు "నేను సావకాశంగా ఫైసలు చేస్తా"నని సాచి వేసినప్పుడే సందేహం ధ్రువపడిపోయింది. చివరికి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్సు కమిటీసభ్యులూ, తమిళనాడు కాంగ్రెస్సుకమిటీసభ్యులూ యీవిషయంలో చర్చజరిపి నివేదిక పంపవలసిం" దని తీర్మానం చేయించడం చూస్తే వర్కింగుకమిటీ అరవలవేపు మొగ్గిపోయిం దని స్పష్టమయిపోయింది.

రాజేంద్రప్రసాదుగారు ఇందులో మంచి లౌక్యం చూపించారు. ధర్మమే. ఎక్కడెలా మాట్లాడాలో, ఎవరితో యేం చెప్పాలో యేసందర్భంలో యేం చెయ్యాలో, చివరికి మొరుగు లెలా మానుకోవాలో అరవలకు తెలిసినట్టు మన ప్రముఖులకు తెలవదు.

"మద్రాసులో దెబ్బలు తిన్నది మేము. మద్రాసులో పని చేసింది మేము. అసెంబ్లీ ఎన్నికల్లో మద్రాసు పరువు నిల్పింది మేము" అంటారు మనవాళ్ళు.

కావచ్చు. కాని దీని కంతకీ ఫలితం పొందినవారు అరవలు. కాంగ్రెస్సులో యీనాడిమీద ఉన్నతపదవి పడినవా రరవలు.

'గుంపుకి ముందుభాగంలో నడవకూడదు. ఫలం వస్తే అందరికీ సమానమే. దెబ్బలు మాత్రం ముందున్నవాళ్లకి తగుల్తాయి" అని సిద్ధాంతం. ఇది మనకి పూర్తిగా సమన్వయించింది.

ఇక చెప్పడాని కేం వుందీ? మనవాళ్ళు యీకమిటీమాట కూడా మానుకుపోతారు. పైగా మరో సుడిగుండంలో పడిపోతారు.

అరవలు, దాని సమీపానికి కూడా రాకుండా, కొంత కాలం పోరాటం చేసి, బాగా కూడబలుక్కుని, కట్టుకోవలసినవారి నందర్నీ కట్టుకుని తయారవుతారు.

అసలే, పటుపటాంగం వచ్చినప్పుడు మనవాళ్లకి గుండెధైర్యం తక్కువ. అపైని "సంపూర్ణస్వరాజ్యాశయం యొకట యిది యెంత విషయమూ? దాని కిది యెంత ప్రతిబంధకమూ?" అని వులిక్కి పడతారు.

"అది వస్తే యివన్నీ చక్కబడిపోతాయి" అని దీన్ని యీసడిస్తారు.

ఇక చెప్పడం యెందుకూ? అరవలు వోక్కుమాటమీద వుండి బాగా రిపోర్టు రాస్తారు. దానికి ప్రతికూలంగా మనవాళ్ళు రాయరు. ఇందుకోసమే యెదురుచూస్తూవుండే మహానాయకులు "మద్రాసు అరవలది. ఆంధ్రులకు అక్కడ చోటు లే"దంటారు.

ఇదీ భవిష్యత్తు.

ఊరూరా ఫిలింకంపెనీలా?

ఆలస్యంగా నయినా తెనుగులో కూడా టాకీలు విరివిగానే వస్తున్నాయి; కాని పరిశీలించి చూస్తే యిందులో, సంతోషించ డాని కేమీ ఆస్కారం కనపడ్డం లేదు.

తెనుగుటాకీ లిప్పటికి డజనుకి పైగా ఖిలయతాండవం చేస్తున్నాయి; కాని అచ్చతెనుగు స్టూడియో వొక్కటి కూడా లేదు.

తెనుగుటాకీల పేరుచెప్పి కూడా తెనుగుడబ్బు విదేశాలకు పోతోంది.

నిన్నటిదాకా మనలో యేమీ చలనం లేదు: గాని తెల్లవారే టప్పటికి వూరూరా ఫిలింకంపెనీలు లేచిపోతున్నాయి.

సత్యనారాయణఫిలింకంపెనీ; సూర్యనారాయణటాకీస్; ఆంధ్ర క్లాసికల్‌టాకీస్; సరస్వతిటాకీస్; ఇంకా, యింకా అనేక పేర్లతో వెలుస్తున్నాయి.

వీరందరూ ఒక్కొక్క జట్టు నటీనటులను కూర్చుకుని, యే కలకత్తాకో, యేబొంబాయికో, యేకొల్హాపూరుకో పోయి, పదేసీ, యిరవయ్యేసీ వేల రూపాయలు అక్కడి ఆంగ్లేతరస్టూడియోలకు పాదపూజ లిచ్చి, ఆంగ్లేతరుల మధ్య తెనుగుటాకీలు తయారు చేసుకువస్తారు.

దీనివల్ల విదేశాలకు పోయే తెనుగుడబ్బు పరిమితిలో చిన్నదిగానే కనపడవచ్చు: కాని మనకి రెండు పెద్దదెబ్బలు తగులుతాయి. అవే మిటంటే? ఒకటి: ఈటాకీల కన్నింటికీ విదేశీయుల కిచ్చే మొత్తం వొక సొంత (అచ్చతెనుగు) స్టూడియో పెద్దదొకటి నిర్మించడానికి తగినంత వుంటుంది. రెండు: గూడవల్లి రామబ్రహ్మంచౌదరిగారూ, విశాఖపట్నం ప్రముఖులూ నెలకొల్పుతూ వున్న తెనుగుస్టూడియోలకు తీవ్రమైన పోటీ, ప్రాతిపదికలోనే తగులుతుంది.

ఈకంపెనీలవారికి ఆంధ్రాభిమానం లే దని, వీటి నటీనటులు సమర్థత లేనివా రనీ మేము చెప్పం. అస లిందులో యీఆలోచనే లేదు.

ఉన్న దల్లా యేమి టంటే? ఆంధ్రశక్తి యేకముఖం కావలసిన రోజు లివి ఆంధ్రులకు కూడా హోదా (సేటస్) వుందని, ఆంధ్రులు కూడా దక్షు లనీ రుజువు చెయ్యవలసిన సందర్భం యిది.

ఈప్రాధాన్యానికి యీచిన్నచిన్న కంపెనీలు భంగం కలిగిస్తాయి. సరైన కట్టుబాట్లు లేక అందరూ అపజయం పొందుతారు. చివరికి "ప్రారంభించింది యేది నిర్వహించగలిగారోయ్ తెనుగువాళ్లూ!" అని ముక్తాయింపు పడిపోతుంది.

వ్యక్త్యపేక్షలూ యిలాంటి ప్రత్యేకప్రయత్నా లన్ని దేశాల్లోనూ వుంటాయి; కాని మనం తప్ప మరవరూ జాలిని మరిచిపోరు. అయా దేశాల ప్రముఖు లెవరూ యిలాంటి సందర్భాల్లో గోష్ఠుగిల్లుకుంటూ

కూచోరు. ఒకవేళ ప్రత్యేకప్రయత్నాలు కొనసాగినా తదనంబకులు ప్రతికూలశక్తు లెదిరిస్తే జంకి పారిపోతారు.

ఇలాంటి వన్నీ మనకి లోటే; కాని పూడుకోడానికి వల్లకాదు. ఇన్ని కంపెనీలు బయలుదేరడానికీ, బయలుదేరినా కట్టుకోడానికి గుడ్డలు కూడా లేకుండా విదేశాలకు బయలుదేరడానికీ మేము వొప్పుకోలేము.

కొద్ది మాసాల్లో గుడివాడలో వొకటీ విశాఖపట్నంలో వొకటీ సొంత స్టూడియోలు పని ప్రారంభిస్తాయి. అప్పటి దాకా వోపిక పట్టగూడదూ! పోని. యీ చిన్న చిన్న కంపెనీలవా రందరూ విదేశీయులకు దాఖలు చేసే మొత్తంతో వొక వుమ్మడి స్టూడియో లేవనెత్తకూడదూ?

ఈకంపెనీలవారు, తమ హృదయాలలో ఈ ఆలోచనకి కొంచెం చోటిస్తారని నమ్ముతున్నాం.

ఆంధ్రయూనివర్సిటీ ౧

ఆంధ్రయూనివర్సిటీ, వాల్తేరు కొండలమీద నిర్వికల్పసమాధిలో రోజులు గడుపుకుంటోంది.

యూనివర్సిటీహాస్టల్లో యేమాత్రమో యెక్కువగా ౧౪౦ మంది విద్యార్థులున్నారు.

మూడు పెద్దభవనాల్లో వారు నివసిస్తున్నారు.

ఎదట అగాధమైన బంగాళాఖాతం. చుట్టూరా పెద్దపెద్ద చెట్లు సస్యక్షేత్రాలు. పల్లతోటలు. బంగాళాలు. గుట్టలు. వాగులు. కావలసినచోటల్లా మెరుపుదీపాలు స్నానపానాలకు పైపులు. అంతటా పరిశుద్ధమైన గాలి. ప్రకాశమానమైన వెలుతురు. ఎటు వెళ్ళాలన్నా చక్కని రోడ్లు. కావలసినంత నిస్సంగం. అన్నిటికీ వన్నెతెస్తూ మాన్యులైన శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యపంతులుగారి పర్యవేక్షణం.

కాని మాటాటప్పటికి రెండుపెద్దలోట్లు స్ఫుటంగా కనపడుతున్నాయి.

౧ కంటపెద్ద అమ్యాయమహాశయుడు. అక్కడ తెనుగుభోజనం దొరకదు. ౨ వ్యాయామసౌకర్యాలు—చిన్నవీ—ఉత్సాహజనకాలయినవీ కూడా చాలా తక్కువగా వున్నాయి

అక్కడ వున్న వల్లా ఆరు. ౧ వాలీబాల్. ౨ ఫుట్‌బాల్. 3 టెన్నిస్. (మూడు కోర్టులు మాత్రమే వున్నాయి. అభిరుచి కల వారికి సెలక్షన్ పరీక్షలంతటి గండాలు గడిస్తేగాని అవకాశం కలగడం లేదు) ౪ హాకీ (గ్రౌండు తయారులో వుంది. ప్రస్తుతం ఫుట్‌బాల్ గ్రౌండులో ఆడుతున్నారు) ౫ క్రికెట్టు (దీనిగ్రౌండు కూడా తయారులో వుంది) ౬ రింగ్ టెన్నిస్.

దేశీయాలైన చెడుగుడీ, వుప్పట్టీ, దండాలూ, బస్కీలూ మొదలయినవాటికి తగిన ప్రోత్సాహమూ, పరికరాలూ, అవకాశాలూ కూడా లేనేలేవు సరికదా, చాలా తక్కువ ఖర్చుతో సమకూడేవి—హైస్కూళ్లలో కూడా తప్పకుండా వుంటూవున్నవి వొక్క హారిజాంటల్ బారు లేదు. ఒక్క పేరలల్ బారు లేదు. ఒక్క గుర్రం లేదు. బాస్కెట్ బాల్, బేస్ బాల్, చెస్టుఎక్స్‌పాండరు, గాఫ్, రింగ్సు, డంబుల్సు—ఏమీ లేవు

అన్నిటినీ మించిన పెద్దవింత, భాండాగారంలో వ్యాయామానికి సంబంధించిన గ్రంథాలు గాని, పత్రికలు గాని లేవనే చెప్పవచ్చు. వ్యాయామోపాధ్యాయుడు నాలుగేళ్లకిప్పుడు నియమించబడ్డాడు వచ్చి పని ప్రారంభించడాని కెన్నాళ్ళు పడుతుందో చెప్పలేము.

దీనికి సాయం, విద్యార్థులు, ఉదయం, రమారమి యేడున్నర దాకా కాఫీ పుచ్చుకుంటూనే వుంటారు. ఎనిమిదిన్నరకు భోజనాలు మొదలవుతాయి. మధ్యాహ్నం ఫలహారాలూ కాఫీని. చీకటి పడుతోం దనగా రాత్రి మళ్ళీ భోజనాలకు ప్రారంభం.

మన అదృష్టంవల్ల వైస్‌ఛాన్సలరుగారు జగత్ప్రసిద్ధులు దొరికారు. వారు సంవత్సరాని కొకమాటయినా ఖండాంతరాలకు వెళ్ళివస్తూవుంటారు. ఖండాంతరులు చేసే ప్రశంసలలోనూ, ఇచ్చే డిగ్రీలలోనూ ఎంత విలవవుందో వారు బాగా యెరుగుదురు. అప్రయత్నంగా నేనా, వారు, ఖండాంతరవిద్యార్థుల దేహదార్ఢ్యమూ, అక్కడి యూనివర్సిటీలు, వారికి, వ్యాయామం విషయంలో కలిగించే సౌకర్యాలూ, ప్రోత్సాహమూ చూస్తూనే వుంటారు. అట్టివారి యాజమాన్యంలో, ఆంధ్రయూనివర్సిటీ, వ్యాయామం విషయంలో హైస్కూళ్లకంటే తక్కువ డిగ్రీలో వుండడం యేమీ బాగా లేదు.

ఇది బిరుదైన పని కాదు

“ఈసంవత్సరం బిరుదులు పొందిన ముప్ఫయిమందిలోనూ ఆంధ్రులు సగంమందా, నలుగురా, లేక, ఆరుగురా!”

ఇది కాస్త యోచించతగ్గ విషయం.

“అసలీ బిరుదులవల్ల కలిగే ప్రయోజనం యేమిటి?”

“ఇలాగ బిరుదు లివ్వడానికి, ఆంధ్రభారతీతీర్థవారికి గల అర్హత యేమిటి?”

“ఒక్క బిరుదు లివ్వడం కోసమే కొంత కూటం చేర్చుకొని, బుర్రా శేషగిరిరావుపంతులుగా రింత ఆడావడి చెయ్యడంలో యేమైనా ఔచిత్యం వుందా?”

మహాఘనతవహించిన హైదరాబాదు నైజాముగారికి కూడా బిరుదు లివ్వడానికి ప్రయత్నించా రీభారతీతీర్థవారు. రాయప్రోలు సుబ్బారావుగారి వంటి మహాకవిమీద సైతం తమ ముద్ర వేశారు వీరు.

నిజంగా, దేశంలో, ఈభారతీతీర్థవారి బిరుదులు పొందాక కూడా అనేకమంది మొగాలకు యేమీ కళ రాలేదు. కొంతమందికి వున్న కళకూడా తిరోహితం అయిపోయింది.

ఈ భారతీతీర్థ వారి బిరుదులు వాడుకోవడం ఆత్మశక్తి, ఆత్మవిశ్వాసమూ, ఆత్మగౌరవమూ ఎరిగిన—ఉన్న—వారు చెయ్యతగ్గ పని కాదు.

నిజంగా యీ వుద్యమం చేయూత యివ్వతగింది కాదు. ఇందులో స్వారస్యం యెంతమాత్రమూ లేనేలేదు.

ఎటువంటి బిరుదులూ కూడా మనిషికి ఉన్నతి కలిగించలేవు. విశేషించి యీ బిరుదులు చాపల్యానికి గుర్తులుగా వుంటాయి.

పూనుకుంటే, శేషగిరిరావుపంతులుగారు, చెయ్యతగిన—చెయ్యవలసిన—పని యెంతో వుంది. దేశం వారిమీద యెంతో ఆశపెట్టుకుని వుంది. అంతేకాని యిలాగ అర్థం లేని బిరుదులిస్తూ కూర్చోవడం వారికి కూడా బిరుదైన పని కాదు.

నేలవిడిచిన సాము

బెంగుళూరిలోని నేషనల్ టైప్ ఫౌండరీవారు, కొత్తపద్ధతిలో, ఆరు రకాల తెలుగుటైపు తయారుచేశారు. మరికొన్ని రకాలు తయారుచేస్తున్నారు, ఇతరులెవరూ నకళ్ళు తియ్యకుండా, వారు, వాటిని రిజస్టరీ కూడా చేయించుకున్నారు.

మొన్న మొన్ననే మన నాగేశ్వరరావుపంతులుగారు ఆ టైపులకు ప్రారంభోత్సవం జరపేర్చి, రెండుమూడు రకాలు కొనుక్కొచ్చి, తమ ఆంధ్రపత్రికాముద్రాక్షరశాలలో అలంకరించికూడా వున్నారు.

ఈ ప్రయత్నంలో, నేషనల్ టైప్ ఫౌండరీవారు వ్యయప్రయాసలకు లోనయివుంటారని చెప్పకతప్పదు.

అయితే; మద్రాసు, వావిళ్ల ప్రెస్సులో నిరాడంబరంగా భాషాసేవ చేస్తూ వున్న శ్రీ మంగోల శంకయ్యపంతులుగారు, బహుపరిశ్రమచేసి, యిదివరలో భారతి త్రిలింగపత్రికలలో ప్రకటించిన వ్యాసాలు ఈ నేషనల్ టైప్ ఫౌండరీవారి పరిశ్రమకు బలమైన పునాదులుగా వినియోగపడివున్నాయి.

వారి కొత్తతెలుగు టైపుకి తమ కన్నడటైపున్నూ మార్గదర్శకంగా వుంది.

కానికి, ఇప్పుడు, వాడుకలోవున్న తెలుగుటైపులో చాలా లోపాలున్నాయి. అసౌకర్యాలున్నూ హెచ్చుగానే వున్నాయి. తెలుగుటైపుకి కావలసినంతటి పెద్దకేసులు మరే హైందవభాషలకూ అక్కర్లేదు. కన్నడలిపికీ, తెలుగులిపికీ చాలా దగ్గర సంబంధం వుండినా దానికిన్నీ టైపుకేసు చాలా చిన్నది.

తెలుగుటైపుకేసు చాలా పెద్దది కావడంవల్లనే—ఎన్నో తిరకాసులుండడంవల్లనే టైపులు అనేకరకాలు తయారుచెయ్యడానికి వీలులేకుండా వుంది.

ఈ సంగతులు చాలామందికి తెలుసు. నాగేశ్వరరావుపంతులుగారికి అందరికంటె యెక్కువ తెలుసు.

పంతులుగారికి తెలుగుటైపు సంస్కరించాలని సంకల్పం వుంది. ప్రయత్నం కూడా లేకపోలేదు.

కాని, కన్నడులు తయారుచేసిన తెలుగుటైపుకి ప్రారంభోత్సవం చేసి, మొట్టమొదట తామే వాడడానికి పూనుకున్నారు పంతులుగారు.

"కన్నడుల యీ ప్రయత్నంవల్ల తెలుగుభాషకి పుష్టా, నష్టా? ఇది ఆంధ్రజాతికి గౌరవప్రదమా, లజ్జాకరమా? స్వదేశీప్రచారంలో యెక్కువగా పాల్గొంటూ వున్న తాము, యీ విషయంలో, జాతియొక్క క్షేమగౌరవాలాలోచించాలా అక్కరలేదా?" ఈ సమస్య లేమీ ఎదురయినట్టు లేదు పంతులుగారికి.

కన్నడులు పిలిచారు. పంతులుగారు వెళ్లారు. "ఆహా మన టైపులో కొంత సంస్కారం జరిగింది" అని సంతోషిస్తున్నారు కొందరు తెలుగువారు.

ప్రతివిషయంలోనూ తమలో తామే సర్దుకుంటూ వున్న కన్నడులు, ఈ విషయంలో పంతులుగారి ప్రాపు కోరడంలో చాలా గడుసుదనం వుంది. కొంచెం విదారించగలవారికి యిందులోవున్న కిటుకు సులభంగానే బోధపడుతుంది.

మేము చెప్పనే అక్కర్లేదు. అయినా—౧ ఈ టైపు మనకోసం గాని కన్నడుల కోసం కాదు. ౨ మన అందరిమీదా పంతులుగారికి మంచి పలుకుబడి వుంది. ౩ మన జాతి కంతటికీ ఏకైకదినపత్రిక అయిన ఆంధ్రపత్రిక పంతులుగారి చేతిలో వుంది. ౪ వారపత్రికలలో కూడా పంతులుగారి పత్రికే పెద్దది. ప్రచారబాహుళ్యం కలదీని. ౫ మాసపత్రిక లన్నిటిలోనూ ప్రథమస్థానం పొందే భారతి కూడా పంతులుగారిదే. ౬ వారిచేతిలో పెద్ద గ్రంథమాల కూడా వుంది. ౭ పంతులుగారు ఇవన్నీ ఈ కొత్తటైపులో ముద్రించతలుచుకున్నారంటే ఒక్కమాటుగా ఎన్నో వేల రూపాయల అవసరం పడుతుంది. ౮ ఈవిధంగా, దమ్మిడీ ఖర్చు లేకుండా, తెలుగుదేశం అంతటా తమ టైపుకి ప్రాముఖ్యం కలుగుతుంది. ౯ ఆంధ్రపత్రికా ముద్రాక్షరశాలను చూసి అనేకాంధ్ర ముద్రాక్షరశాలలవారు తమ టైపు కొంటారు. ౧౦ పంతులుగారి దృష్టిలో అఖిలభారతజాతీయతే గాని రాష్ట్రీయత లెక్కచెయ్యతగ్గది కాదు. ౧౧ పంతులుగారికి తమ తెలుగుజాతిమీద కంటే తక్కిన అన్ని హైందవజాతుల మీదా మోజు చాలా హెచ్చు. ౧౨ అన్యత్యులుగా రావలసిందని కోరితే పంతులుగారు రెంతమాత్రమూ తిరస్కరించరు.

మనకు తోచనివి, కన్నడుల దృష్టిలో మరికొన్ని కారణాలు కూడా వుండవచ్చు.

పోనీ. ఈ కొత్తటైపు అసౌకర్యాలూ, అసందర్భాలూ లేకుండా వుందా? అర్థాక్షరాల పద్ధతి పోవడం నిజమే. అక్షరాలు కూడా తగ్గిపోవడం నిజమే; కాని లిపి కన్నడమొత్తుగా వుంది గాని తెలుగుకత్తుగా లేదు. జకారం విజ్ఞోడుగా వుంది. శకారం కేవలం కన్నడరూపంలో లోనే వుంది. సకారం చాలా తేడాగా వుంది. ఐకారం ప్రతిచోటా అక్షరానికి కిందికి రావడం లేదు. యావత్తు వుందా లేదా అన్నట్టుగా వుంది. వారి ముచ్చుకాగితాలలో అర్ధ్యము అనేది, అర్ధాక్షరం లేక కకక, రకారం వొంపలి గిలకతో సంధం

చబడి. ఆఘూర్ణ్యము. అనడానికి బదులు అఘ్ఘూర్ణము అని చూపించ బడ్డది. ఇవి కాక మరికొన్ని తప్పులు కూడా లేకపోలేదు.

ఏది యేమయినా. యీ టైపులకు, పంతులుగారు, ప్రారంభోత్సవం నిర్వహించడంలో చాలా సాహస మైన పని చేశారని చెప్పక తప్పదు. ౨, ౬౩, ౪౮, ౩౦౦ జనాభా కల జాతి మనది. ౧, ౯౨, ౦౬, ౫౮౦ జనాభా కల జాతి కన్నడులది మనలో సగంకంటే చాలా తక్కువగా వున్నారు వారు. ఒక చిన్న జాతి మన లిపికి టైపు తయారుచేసిపెట్టవలసిం దేనా?

ఇది ప్రాంతీయభాషలకు సంబంధించిన విషయం. ఈ టైపులు మనకోసమే కాని, మరెవ్వరి కోసమూ కావు. కన్నడులు వీటిని తయారుచెయ్యడానికి గల కారణం వర్తక దృష్టి తప్ప మరేమీ కాదు. ఎవరు తయారుచేసినా భేదం లేని—ఫలానా వారు కట్టుకోడానికే అని నిర్ధారణ చెయ్యలేని బట్టలవిషయంలో కూడా స్వదేశీయాలా, విదేశీయాలా? పైగా మిల్లా, ఖద్దరా? అని సూక్ష్మవిచారణ చేసే పంతులుగారు ఈవిషయంలో స్వకీయతను గమనించక పోవడంలో అర్థం లేదు.

అసలే టైపులు లేక మనం బాధపడుతున్నామా? మనదేశంలో ప్రెస్సులు తక్కువగా వున్నాయా? అచ్చుపడని తెనుగువాఙ్మయం ఇప్పటి టైపులలో వున్న అసౌగ్యాలవల్లనే నిలిచిపోతోందా? తమకు మాత్రమే సంబంధించిన—తామే తయారుచేసుకోవలసిన—తామే కష్టసుఖా లనుభవించవలసిన టైపునే తయారుచేసుకోలేని ఆంధ్రులు స్వదేశీ ఉద్యమంలో పనిచేస్తున్నారంటే ఏమైనా నమ్మ తగ్గది వుందా? తాము ప్రబుద్ధు లయినందుకు జాతి నంతనూ కార్యకార్యం కలదానిగా తయారు చెయ్యడమే కాదూ పంతులుగారి వంటి నాయకుల పని? ఇప్పుడు మన మంతా యీకొత్తటైపులనే వాడసాగితే తెనుగా రవ రేనా యెప్పటికేనా యీవ్యాసంలో ప్రవేశిస్తారా?

బాగా లేదు. మన తెనుగువారు బలపరిచేది జాతీయత కాదు. ఇది ఔదార్యమూ కాదు.

తెనుగువ్యాసయం తప్పకుండా బందిసున్నారేమో

తమది "సాంతముగా తెనుగువ్యాదయమే" అంటున్నారు శ్రీచిదిరె మఠం వీరభద్రశర్మగారు. మేము కాదనలేము. కనకనే తెనుగువ్యాదయం—తప్పకుండా—పూర్తిగా—బందిసున్నా.

"క్రై. అం. నిలయము లోని నాయుపన్యాససభకు మహారాష్ట్ర కర్ణాటక దేశీయులును వచ్చియుండిరి. సభికు లందరు నాంధ్రులు కారు. ఒక సభికుడు మొదలె "ఉపన్యాసము హిందీభాషలో గావలయు" నని అధ్యక్షులకు ప్రార్థన పంపించెను" అంటున్నారు శర్మగారు. ఈరెండూ విశేషనియమాలే. ఇలాంటి సందర్భంలో సామాన్యనియమం దుర్బలం కావడం ధర్మమే; కాని యీకారణాలింతవరకూ బయటికి రాలేదు. శర్మగారు కూడా తమ జవాబులో వీటికి ప్రాధాన్యం యివ్వదలుచుకోలేదు.

గోల్కొండపత్రికయొక్క "అల్లరిపిల్లోళ్ళు" శర్మగారికి తెనుగులో మాట్లాడే శక్తి లేకపోవడంవల్లనే హిందీలో మాట్లాడినట్లు చెప్పారు; కాని యీకారణాలు తటస్థించినట్టు సూచన అయినా చెయ్యలేదు. పైగా, ఇదే నిజమయితే, శర్మగారు, ఉపన్యాసాదిలోనూ ఈజవాబులోనూ తమ "ఆంధ్రసంభాషణయొక్క యసమర్థత" నివేదించవలసిన అవసరం యేం వుందీ? ఇదే నిజ మయితే, మాన్యులు, శ్రీవాడపాటి హనుమంతరావుపంతులుగారు, అధ్యక్షుల వారిని తెనుగులో మట్లాడవలసిం దని యెలా కోరివుంటారూ?

ఇదిలా వుండగా: శర్మగారు తెనుగులో మాట్లాడలే రంటే కూడా నమ్మడానికి వీలులేదు. ఏమంటే? "ఆంధ్రమున కొన్నివందల గద్యపద్యవ్యాసముల వ్రాసినాడను. నా మొట్టమొదటి గ్రంథము నాంధ్రములోనే ప్రకటించితిని. ఆంధ్రఋగ్వేదము మున్నగు కొన్ని యాంధ్రగ్రంథములు అసమాప్త—అముద్రితస్థితిలో నున్నవి.....నాభవిష్యత్ కర్తవ్యము నాంధ్రవాగ్దేవికి సమ్ముఖముగ నున్నది. అట్టి యభిమాన ముండుటవలననే పమవాల్గు వత్సరములు పరదేశమున నుండియు మాతృభాషను తిరస్కరించలేదు" అంటున్నారు వారు.

ఇంకెందుకూ ముఖపిధానం చెయ్యడానికి ఈ ప్రయత్నం?

ఇలాంటి పరిస్థితుల్లో, "తెనుగువ్యాదయం బందిసున్నా" అంటే మా ప్రబుద్ధాంధ్రత్వానికి వచ్చిన లోటేమిటి?

హిందీవల్ల తెనుక్కి జరుగుతూ వున్న అపకారం

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు, తెనుగుదేశంలో జరుగుతూన్న హిందీప్రచారం విషయమై నడుపుతూన్న ఉద్యమం, వివరాలు చూడగా, సరి అయిన దారి తొక్కుతూం దని చెప్పవలసివుంది. కొంతమంది ప్రముఖులు చెప్పినట్లు మన ఆంధ్రులు ఉత్సాహం హెచ్చవడంచేత, నూతన మైన భావం కాని, ఉద్యమంగాని దేశంలో ఉదయించినట్లయితే ఆవేశం ఆపుకోలేరు. ఆకారణంచేత తిలపులో ఒకటి ఉన్నా, చేతుల్లో, అనుకుంటూన్న దాన్ని మించి దూరంగా గెంతుచెయ్యడంలో ఆశ్చర్యం లేదు. ఈగెంతడంలో మనవారి అడుగు భూమిమీద పడడం లేదు. ఇట్లాంటి ఆవేశంచేతనే మనం కోరిన ఆంధ్రరాష్ట్రనిర్మాణం తప్పిపోయింది.

హిందూదేశానికి హిందీ సామాన్యభాషగా ఉండా లంటే అది

పోవా లనిన్నీ, తెనుగువారు తమ లిపిని కూడా మానుకొని హిందీ లిపి అవలంబించా లనిన్నీ హిందీలోనే రాయా లనిన్నీ మనవా "ఆవేశపూరితులై చేస్తూ వున్న ప్రచారంవల్ల రెండున్నరకోట్ల ప్ర తల్లిభాష అయిన తెనుగుకి నష్టం రాదు కాని, మనవారి హాస్య కెల్లడి అవుతుంది.

దేశసేవయం దారితేరి, పేరుప్రతిష్ఠలు కన్న పెద్దలు కొంద తాము కోరికనియంత లైతే భాష లిపి హిందీలోకి కంటనే లాగ శాసిస్తా వని వ్రాసే వ్యాసాలు చూస్తే ఖేదం కలుగు వారికి ఆంధ్రభాషమీద అభిమానం తక్కువ అని చెనవలేను. అలాంటి రాతలకు ఆవేశం కారణ మని తలుస్తాను.

ఆంధ్రదేశంలోని హిందీప్రచారకులు ఈవిషయం కొంచెం తీ గా గమనించవలసివుం దని నాప్రార్థన. తెన్నేటి విశ్వనా

సరస్వతీగ్రంథమండలి

కంభంవారి సత్రమువీధి *** రాజమహేంద్రవరము

నవలలు—నవరసభరితములగు నవలలు—ముచ్చటగొల్పు బొమ్మలతో—ముద్దులొలుకు శైలితో బయిండుతో—రెండుమాసముల కొక్క చక్కని నవల. నడుమ నడుమ చిన్నచిన్న అనుబంధ గ్రంథములు వెలువడుచుండును. చందాదారులకు ప్రవేశరుసుము రు 0-4-0 చందాదారులు ఒకేసారి రు 7-8-0 లు ముందుగా పంపినచో వరుసగా ఆరుపుస్తకములు అన్ రిజిష్టర్డు పార్శిలుగా పంపుదుము.

ఇంతవరకు వెలువడిన గ్రంథములు

11	ప్రేమసుందరి	1	8	0
12	చోరశిఖామణి	1	8	0
13	లక్ష్మీప్రసాదము	1	8	0
14	హత్యారహస్యము	1	8	0
15	ఫాస్టు (1 భాగము)	1	8	0
16	ఫాస్టు (2 వ భాగము)	1	8	0
17	కుముద్వతి	1	8	0
18	చిన్నకోడలు	1	8	0
19	రహస్యభేదనము	1	8	0
20	సింహగడము	1	8	0
21	మణిహారము	1	8	0
22	మొగలాయిదర్బారు (1 వ భాగము)	1	8	0
23	ఘటనాచక్రము	1	8	0
24	రాజసుందరి	1	8	0
25	కుంకుమభరణి	1	8	0
26	జాగిలము	1	8	0
27	మొగలాయిదర్బారు (2 వ భాగము)	1	8	0
28	సరస్వతి	1	8	0
29	ఆనందాభాయి	1	8	0
30	హత్యాన్వేషణము	1	8	0
31	మొగలాయిదర్బారు (3 వ భాగము)	1	8	0
32	గంగ	1	8	0
33	మొగలాయిదర్బారు (4 వ భాగము)	1	8	0
34	కోహెనూరు	1	8	0
35	ఆటీన్ మణేలా	1	8	0
36	అపరిచిత	1	8	0
37	అంతఃపురము 1 భా॥	1	8	0
38	అంతఃపురము 2 భా॥	1	8	0
39	అగ్రహారము	1	8	0
40	ఛిన్నహస్తము 1 భా॥	1	8	0
41	ఛిన్నహస్తము 2 భా॥	1	8	0
42	కంకణరహస్యము	1	8	0
43	సంజీవి 1 భా॥	1	8	0
44	సంజీవి 2 భా॥	1	8	0
45	వ్రజరాణి	1	8	0
46	హత్యాభ్రమ	1	8	0
47	కాశీఖండము	1	8	0
48	సేవాశ్రమము 1 భా॥	1	8	0
49	సేవాశ్రమము 2 భా॥	1	8	0
50	దాసీకన్య	1	8	0

అనుబంధములు

1	మృత్యురంగిణి	0	12	0
2	అభాగిని	0	12	0
3	ధర్మవేషి	0	12	0
4	విదురుని యువదేశములు	1	0	0
5	కాంచనమాల	1	0	0
6	సీమంతిని	1	0	0
7	సుశీల	1	0	0
8	శశిరేఖ	1	0	0
9	యమునాబాయి	1	0	0
10	శ్యామల	1	0	0
11	కాంతంకథలు (చిన్నకథలు)	1	0	0
12	కాలసర్పి	1	0	0
13	భారతకథాసారం	1	0	0
14	కథాకల్పవల్లి (చిన్నకథలు)	1	0	0
15	అరక్షణీయ	1	0	0
16	మాధవి	1	0	0
17	లలిత	1	0	0
18	పెండ్లిదండ	1	0	0
19	కథావళి	1	0	0
20	నాలుగుకథలు	1	0	0
21	సీతిప్రబోధిక	1	0	0
22	ఆదర్శము 1 భా॥	0	12	0
23	ఉదంకుడు	0	12	0
24	శీతాశకథలు	0	12	0

నాటకములు

1	మార్కండేయ	0	12	0
2	అహల్యాశాపవిమోచనము	0	12	0
3	మీవారుపతనము	1	0	0
4	వరమాల	1	0	0
5	షాజహాను	1	0	0
6	నూర్జహాను	1	0	0
7	[illegible]	[illegible]	[illegible]	[illegible]
8	చంద్రగుప్త	1	0	0
9	దంపతులు	1	0	0
10	విజయవిజయం	1	0	0

సరస్వతీ పాకెట్ డిక్షనరీ యొక్క ఒక నమూనా పుట :—

Garment—*n.* మనుష్యులలో ని ఏదేనివస్త్రము, బట్ట

Garner—*n.* ధాన్యము నిలువ పోయు కొట్టు : *v. t.* నిలువ పోయు, కూడబెట్టు

Garnet—*n.* కెంపువంటిగాజు రాయి

Garnish—*v.t.* అలంకరించు; *n.* అలంకారము ; *also n.* Garnishment

Garret—*n.* మిద్దెగది

Garreteer—*n.* మిద్దెగదిలో వసించువాడు

Garrison—*n.* కోటలో నుండు రక్షణసేన ; *v. t.* రక్షణ సేనయుంచు

Garrote (-tte)—*n.* పీకపిసికి చంపుపద్ధతి, ఇట్టి పద్ధతితో కూడిన స్పెయినుదేశపుమరణ శిక్ష ; *v. t.* పీక పిసికి చంపు గొంతుక పిసికి దోచుకొను

Garrulous—*adj.* అధిక ప్రసంగియైన

Garter—*n.* మేజోడు దిగజారకుండ నుంచెడు నాడా ; *v. t.* ఇట్టి నాడాతో కట్టు

Gas—*n.* వాయువు; పట్టికబుగ్గ డాబుమాటలు, గప్పాలు ; *v. t.* వాయువునుసమకూర్చు; విషవాయువును వదలిచంపు ; *v. i.* పట్టికబుగ్గ లేక డాబు లు చెప్పు

Gaselier—*n.* పలు శాఖలుగలిగి వ్రేలాడునట్టి దీపము

Gaseous—*adj.* వాయురూపమున నున్న

Gash—*v. t.* లోతుగ కోయు; *n.* లోతుగ తెగిన పొడవైన గాయము

Gas-light—*n.* వాయు సహాయమున వెలిగెడు కాంతిగల దీపము

Gasp—*v. i. & v. t.* ఊపిరి తీయుటకు నోరు తెరచు : *n.* ఎగఊపిరి

Gasping—*adj.* ఎగశ్వాసగా నున్న ; *n.* ఎగఊపిరి

Gassy—*adj.* వాయు పూర్ణమైన ; వాయువువంటి

Gastric—*adj.* కడుపు సం. మైన ; Gastric juice జీర్ణద్రవము ; జఠరద్రవము

Gastrology—*n.* పాకశాస్త్రము, hence Gastrologist & Gastrologer *n.*

Gastronomy—*n.* రుచుల నెరింగించుశాస్త్రము ; తిండి పోతుతనము

Gate—*n.* బహిర్ద్వారము ;

నరస్వతీ ఇంగ్లీషు-తెనుగు పాకెట్టు డిక్షనరీ

Saraswathi English-Telugu
POCKET DICTIONARY.

నరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

గ్లేజు కాగితము—665 పేజీలు

సుమారు 17000

ఇంగ్లీషు పదములకు సులభమగు

తెలుగు అర్థములు—బాలబాలిక

లకు మిక్కిలి యుపయోగము.

చక్కని క్యాలికో బైండు.

వెల ప్రతి 1 కి రు 1-8-0



వస్తుగుణ ప్రకాశిక

అచ్చులోనున్నది!

నరస్వతీ పవర్ ప్రెస్‌వారి ప్రచురణము, రాజమండ్రి

మంచిగ్లేజుకాగితము! సొగసైన క్యాలికో బైండు!! పుస్తకములో వస్తుగుణప్రబోధముగల పేజీలు 1000 పైగా నుండును. వెల ప్రతి 1 కి 5-0-0

ఇది సమస్తద్రవ్యగుణములను అసందిగ్ధముగ తెలియజేయు అపూర్వగ్రంథ రాజము. ఆంధ్రవైద్యలోకమునకు, వైద్యతరులకును మిక్కిలి యుపయోగకర మగునటుల బ్రహ్మశ్రీ ఆయుర్వేదభూషణ భిషగ్వర పండిత పీటూరి వాసుదేవశాస్త్రి, ఏ. యం. ఏ. సి. గారిచే వ్రాయబడినది. ఇందు సంగ్రహద్రవ్యములన్నియు నిర్ధారణచేయబడి ప్రచురింపబడినవి. నూతనపరిశోధితద్రవ్యములు చేర్చబడినవి. వస్తువులందలి రసవీర్యవిపాకప్రభావములను గుణములను విడదీసి వస్తు

చిత్రమూలము :—చిత్రక - అగ్ని -- Plumbago zeylanica. ఎఱ్ఱని చిత్రమూలము— Plumbago Rosea.

స్వరూపము

ఇది రమారమి 2 గజముల యెత్తువరకును బెరుగును. ఇది క్షుపజాతిలోనిది. దీని కాండము సాపుగా నుండును. ఆకులు చిన్నతుమలపాకులను బోలి యుండును. వానికంటె కొంచెము గుండ్రముగా నుండును. ఆకులు విడివిడిగా నుండును. దీని కుత్తరేణువంటి వెన్నులు బయలుదేరును. నక్కిరికాయలవలె నవి బట్టలకు పట్టుకొనును. వేరు పొడవుగను చిదుగగొట్టిన పసుపురంగుగను యుండును దీనిలో ఎఱుపు, తెలుపు, పసుపుపచ్చరంగుల భేదముతో మూడు జాతులు కలవు. పూవుల రంగులబట్టియు, కాండముయొక్క స్వల్పమగు రంగును బట్టియు జాతిని నిర్ణయించుకొనవలయును. దీని యితరాంగములకంటె వేరునకే ప్రాశస్త్యము కలదు.

గుణములు

దీని వేరు మిక్కిలి కారపురుచి కలది. వేడిచేయు స్వభావము కలది. విపాకమునకూడ కారపురుచిగనే యుండును. వాతకఫములను పోగొట్టును. జలోదరమును, గ్రహణీరోగమును, మూలశంకలను నిర్మూలించును. పాండురోగమును, క్షయయును హరించును. క్రిములను, దురదలను బోగొట్టును. ఎఱ్ఱచిత్రమూలమునకును, నల్లచిత్రమూలమునకును యించుమించుగ నివియే గుణములుగాని కొన్ని విశేషగుణములుకూడ కలవు. ఈ రెండును కూడ రసమును బంధించును. లోహస్వర్ణీకరణమునందుకూడ వాడుదురు. నల్లచిత్రమూలమునకు వెండ్రుకలను నల్లపరుచు గుణముకలదు. పాలలో వేరు వేసిన పాలు నల్లబడునని కూడ చెప్పుదురు. ముత్తమున నీ రెండును అమూల్యద్రవ్యములు.

ప్రయోగములు

ఉబ్బులకు :— చిత్రమూలపు ఆకులు తరిగి కూరగా వండిపెట్టిన ఉబ్బులు తగ్గును. (వంగసేన, శోథ. చి.)

గ్రహణికి :—చిత్రమూలము పెద్దములకలయొక్క తారమును వారమురోజులు స్రవింపజేసి పిమ్మట వాని ఘృతపాకముగా కాచి సేవించిన జఠరదీప్తిని గలిగించి గ్రహణీరోగమును నివారించును.

మేదోరోగమునకు :—చిత్రమూలముయొక్క వేరు చూర్ణము తేనెతో సేవించుచు హితభోజనుడై యున్న మేదోరోగములు హరించును. (వంగసేన, మేదోధికారమున)

బోదకాలునకు :—చిత్రమూలపు వేరు ముద్దగాని, దేవదారుగాని లేక రెండును గాని పైన లేపనము జేసిన గుణకారిగా నుండును.

రసాయనార్థం :—నలువు రెుడుపురంగులు గల చిత్రమూలములలో దేనిని గాని వేరుతీసి నీడను యెండించి చూర్ణమును జేసి ఆచూర్ణమును నేతితోగాని లేక నెయ్యి తేనె కలిపిగాని లేక పాలతోగాని అడయును లేదా నీళ్లతోగాని యొక మాసమురోజులు సేవించి హితాన్నాశనుడగుచో రోగములు లేకుండ నిస్సంశయముగా నూరు సంవత్సరములు జీవించును. మంచినూనెతో తీసుకొనిన మస్తరమైన వాతములను కూడ హరించును. గోమూత్రముతో సేవించిన అసాధ్య కుష్ఠరోగములును, బొల్లియు నివారణమగును. మజ్జిగతో త్రాగిన మూలశంఖలు మొదలగు గుదరోగము లన్నియు హరించును. (వాగ్భటము 36. అ. ఉ స్థానము)

మూలశంఖలకు :—చిత్రమూలమును, శొంఠియు కలిపి సీధుమద్యముతో పానము జేసిన మూలశంఖలు హరించును. (చరకము)

కఫకాసలకు :—చిత్రమూలపువేరును, తెల్లబాడిద వేరును బెరడులను మాత్రమే గ్రహించి నీళ్లతో నూరి రసముతీసి పొంగించి దానిలో తేన కలిపి యిచ్చిన దారుణములైన కఫకాసలు శమించును. చిత్రమూలపువేరు వంటికి తాకిన నిప్పువలె పుండగును. చితుగని వ్రణములను గాని, గ్రంధులనుగాని పుండగుటకై చిత్రమూలమును పైన రాయుదురు. చిత్రమూలము గర్భిణీస్త్రీలకు వాడకూడదు. గర్భస్రావమును గలిగించును. పైన లేపనము చేయుటవలన పక్వముగాని వ్రణములు పక్వమగుటయు, పక్వవ్రణ

గంధర్వకళ

రక్తపుష్టి, వీర్యవృద్ధి, నరములకు బిగి కలిగించు తియ్యని లేహ్యము

అనేకులకు మఱల మగతనము కలిగించి మెప్పుపొందినది

గంధర్వకళ—యౌవనము సంఘటించును. శుక్లనష్టము కట్టును. పుంస్త్వము పెంపుచేయును. కామోద్రేకము కలిగించును. సంభోగశక్తి హెచ్చుచేయును. మనోల్లాసము కూర్చును. ఆనందము కలిగించును: ప్రమేహములను జయించును.

కీళ్ళనొప్పులు, దురదలు, తిమ్మిరలు, పోనామటలో గంధర్వకళ ప్రత్యేకశక్తికలది. సవామేహములమీద ఇది చేయు పని అసాధారణమైనది. దీనిని ఎప్పుడును సేవించుచుండినచో ముసలితనము కనబడదు. ఏ వ్యాధులును చేరవు. ఇది బాలెంతరాండ్రకును చాల మేలుచేయును. వారి శరీరములకు పూర్వపుబిగి కలిగించును.

పౌను రు ౩—౦—౦

మలయచందనము

సెగరోగమునకు పేరుపొందిన ఔషధము

పోటీలలో నెగ్గినది. నకళ్ళను చూచి మోసపోకుడు!

ఈ క్రూరవ్యాధివలన బాధపడువారికి మా మలయచందనము నాలుగువందల యేండ్లనుండి గురుపరంపరగా వాడబడుచున్నది. ఇది సంస్థానములయందును రాజకుటుంబములయందును వాడుటకు కనిపెట్టబడినది. కావున నే పథ్యము లేదు. పిచికారీతో పనిలేదు. సెగరోగము తగిలినట్లు, మందు పుచ్చుకొనుచున్నట్లు యెవరి తెలియకూడదంటే మా మలయచందన మొక్కటే అందుకు తగినది. నకళ్లు బయలుదేరుచున్నవి. పరిశీలించకుండ నే యౌషధమును పుచ్చుకోవద్దు. గంధర్వఫార్మసీవారి మలయచందనమే కావలెనని కోరుడు. అనేక వైద్యులు తమ మందులను విడిచి దీనిని వాడి విజయము, బహుమతులు పొందుచున్నారు. మూడుపూటలలో గుణమిచ్చును. మంట, తెలుపు, పచ్చసెగలకు ఇది రామబాణము. రస విష గంధకములు చేరని మూలికాయోగము. ఇక్కడ అక్కడకు వరుగెత్తక నేడే మాకు వ్రాయుడు.

డబ్బీ ౨—౮—౦ దీని అనుపానము చందనతైలము ఔన్సు ౩—౦—౦ రెండును ఖర్చులతో ౬—౦—౦

నాగరఖండము

అజీర్ణములకు శూలలకు, పరిణామశూలలకు చాల మంచిది. ఆకలిలేకపోవుట, కడుపుఉబ్బరము, నొప్పి, నోట నీరూరుట కడుపులో మంట, పొత్తికడుపులో పోటు, కండ్లమంట, ఓకిరింత, వాంతులు, పులిత్రేనుపులు, భస్మక, అరుచి—వీటిని త్వరగా తగ్గించును. విడువకుండ ఒక్కపౌను సేవించినచో ఎట్టి గురుపదార్థమైనను సులభముగా జీర్ణమగును, మరల ఆకలి కరకరలాడును. రక్తపుష్టి కలిగించును. పౌను రు ౩—౦—౦.

గంధర్వఫార్మసీ—ఇన్నిస్ పేట, రాజమండ్రి

Reg. N. M. 3048 PRABUDDHANDHRA

ఆధునికాంధ్ర వాఙ్మయము

మా వద్ద నవీనకవుల గ్రంథాలన్నీ దొరకును. రూపాయకు తక్కువ ఖరీదు పుస్తకాలు వి.పి.గా పంపము. పోస్టుఖర్చులు కొనువారే భరించాలి.

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారివి

వీరపూజ—చరిత్ర	౦	౧౨
రక్షాబంధనము—డిటెక్టివ్ నవల	౧	౦
శ్మశానవాటిక—డిటెక్టివ్ నవల	౦	౧౨
మిథునానురాగము—చారిత్రిక నవల	౧	౦
అనాథబాలిక—సాంసారిక నవల	౦	౬
వారకాంత—నాటకము	౦	౧౨
విజయనగరరాజుల కథలు	౦	౨
చిక్కూరురాజుల కథలు	౦	౩
ఢిల్లీచక్రవర్తుల కథలు	౦	౩
గోల్కొండనవాబుల కథలు	౦	౨
శృంఖల—విమర్శగ్రంథము	౦	౧౨

డా. చిలుకూరి నారాయణరావుగారివి

జర్మనీదేశపు విద్యావిధానము	౧	౦
అంబ—లేక మొండికొండి—నాటకము	౧	౪
సంస్కృతలోకోక్తులు	౧	౦
అశ్వత్థామ-అచ్చి-౨ నాటకాలు	౦	౧౨
అశోకుని ధర్మశాసనములు	౨	౦
ఉమర్ ఖయ్యామ్-రుబాయత్	౦	౮
ఉపనిషత్తులు	౦	౬

చింతా దీక్షితులుగారివి

శబరి-కొత్తనాటకము	౧	౦
ఏకాదశి—౧౧ చిన్నకథలు	౦	౧౨
పరిణామవాదము—తన్నిదర్శనములు	౦	౧౨

గుడిపాటి వేంకటాచలంగారివి

మా కర్మ మిట్లా కాలింది	౦	౧౨
బిడ్డలశిక్షణ	౦	౮

నోరి నరసింహశాస్త్రిగారివి

గీతమాలిక	౦	౧౨
సోమనాథ విజయము	౦	౧౨
భాగవతావతరణము	౦	౮

జనమంచి వేంకటరామయ్యగారివి

నవకుసుమాంజలి—ఖండకావ్యసంపుటి	౧	౪
మాలతీమాధవము—నాటకము	౦	౧౨
రాజశేఖరునివిద్ధసాలభంజిక నాటకము	౦	౪

శ్రీపాద కామేశ్వరరావుగారివి

చంద్రగుప్త	నాటకము	౧	౪
భారతరమణి	డిటో	౧	౦
రాణాప్రతాపసింహ	డిటో	౧	౪
శివాజీశీలము	డిటో	౧	౪
లీలావతీసులోచనలు	డిటో	౧	౦
బిల్వమంగళ	డిటో	౧	౦
శ్రీమాధవాచార్యవిద్యారణ్య		౧	౦
చిత్రవ్యస్త	డిటో	౧	౦
ఒకపెగ్గు	డిటో	౧	౦
పునర్వివాహము	డిటో	౧	౦
తగినశాస్తి	డిటో	౧	౦
సంభాజీనిర్యాణము	డిటో	౧	౦
కళాపహాడ్	డిటో	౧	౦
సాహిత్యమీమాంసవిమర్శగ్రంథము		౧	౮
నాటకవిమర్శ	డిటో	౨	౦
కొత్తల్లుడు	ప్రహసనము	౦	౪
పిసినిగొట్టు	డిటో	౦	౪
జగన్నాథమాహాత్మ్యము—ప్రబంధము		౦	౧౨

బరంపురం కళాప్రచారక సమితివారివి

రాయబారము—మొదటిసంపుటము	౧	౦

జయంతీపురం జమీందారుగారివి

భారతదేశపురత్నలు	౦	౧

మల్లంపల్లి సోమశేఖరశర్మగారివి

అమరావతీస్తూపము	౦	౧౨

విశ్వనాథ సత్యనారాయణగారివి

వేనరాజు	౧	౦
అనార్కలీ	౧	౦
కిన్నెరసానిపాటలు	౧	౦
ఆంధ్రప్రశస్తి	౧	౦
ఏకవీర	౧	౦

మందపాక పార్వతీశ్వరశాస్త్రిగారివి

పాలవెల్లి	౦	౮
తేనెపట్టు	౦	౮
ఉదంకుడు	౦	౧౨
విరిసెజ్జ	౦	౮

పూలతోట గ్రంథమాలవారివి

వేయిస్తంభాలగుడి శాసనము	౨	౦
మల్లికార్జునరావు, సాంఘికనవల	౦	౧౦

దిగవల్లి వేంకటశివరావుగారివి

ఇంగ్లీషు తెనుగు పారిభాషిక ఘంటువు	౨	౮
అధినివేశస్వరాజ్యం (సాదాప్రతి)	౦	౮
సహకారవస్తునిలయోద్యమము	౧	౦
భారతదేశస్థితిగతులు	౦	౨

బసవరాజు అప్పారావుగారివి

గీతములు	౦	౮

విజ్ఞానచంద్రికామండలివారివి

లక్ష్మణరాయవ్యాసావళి ౧ భాగము	౨	౦
కృషిశాస్త్రము	౨	౪
పాతాళభైరవి	౧	౪
రాయమమాయుద్ధం	౧	౪
కందుకూరి వీరేశలింగంపంతులుగారి స్వీయ చరిత్ర ౨ వ భాగము	౧	౧౦
అమెరికాసంయుక్తరాష్ట్రాలు	౧	౮
అల్లాహో అక్బరు	౧	౧౪
దక్షిణాఫ్రికా	౨	౦
హిందూమహాయుగము	౧	౪
హైందవచక్రవర్తుల జీవితములు	౦	౪
తురుష్క ప్రజాస్వామికము	౧	[illegible]

మారేపల్లి రామచంద్రశాస్త్రిగారివి

బిల్వణీయం	౦	౮
పారిజాతాపహరణం	౦	౮
కథారత్నాకరం	౦	౧

సీరము సుభద్రయాంబగారివి

కుచేలవిజయము	౦	౮

పురాణం సూరిశాస్త్రిగారివి

నాట్యోత్పలము	౧	[illegible]
నాట్యశ్లోకము	౧	[illegible]
విమర్శపారిజాతము	౧	[illegible]
ఆంధ్రనాటకసంస్కరణము	౦	[illegible]

వలయువారు : కళాభివర్ధనీ పరిషత్తు, కలబరగి వారి యింట్లో, ఇన్నీసుపేట రాజమండ్రి అని రాసికోవాలి.

రాజమహేంద్రవరం : శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామినాయుడుగారి సరస్వతీ పవర్ ప్రెస్ నందు ముద్రితమై శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే ప్రకటింపబడినది. ౮౪౬-౫—౧౯౩౫